అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
కరీంనగర్ జిల్లాలో : కరీంనగర్ కలెక్టరేట్, కరీంనగర్ క్రైం, కరీంనగర్ సిటీ, శాతవాహన యూనివర్సిటీ, కరీంనగర్ రూరల్, కొత్తపల్లి, గంగధర, చొప్పదండి, ఇల్లందకుంట, జమ్మికుంట టౌన్, జమ్మికుంట రూరల్, సైదాపూర్,
సిరిసిల్ల జిల్లాలో : సిరిసిల్ల, సిరిసిల్ల టౌన్, సిరిసిల్ల రూరల్, సిరిసిల్ల కలెక్టరేట్, సిరిసిల్ల క్రైం, తంగళ్ళపల్లి, గంభీర్‌రావుపేట, ఎల్లారెడ్డిపేట, వీర్నపల్లి, బోయిన్‌పల్లి,
పెద్దపల్లి జిల్లాలో : పెద్దపల్లి క్రైం, ఎలిగేడు, కమాన్‌పూర్, యైటిన్‌క్లయిన్‌కాలనీ, మంథని టౌన్, మంథని రూరల్, గోదావరిఖని, గోదావరిఖని టౌన్, గోదావరిఖని క్రైం, గోదావరిఖని రూరల్,
జగిత్యాల జిల్లాలో : జగిత్యాల రూరల్, జగిత్యాల క్రైం, ధర్మపురి రూరల్, బుగ్గారం, వెల్గటూర్, మెట్‌పల్లి టౌన్, మేడిపల్లి,
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
# అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
RNI TELTEL/2021/81079
తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు : 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:04 సంచిక :354 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ ఆదివారం- 17 -ఆగస్టు - 2025

## వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

గత పది రోజులుగా ఎగువన కురుస్తున్న భారీ వర్షాలు

పోలవరం ప్రాజెక్టుకు పోటెత్తిన గోదావరి వరద

వరద తాకిడికి దెబ్బతిన్న ఎగువ కాఫర్ డ్యాం



అమరావతి : ఆంధ్రప్రదేశ్ జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును వరదలు మరోసారి దెబ్బతీశాయి. గత పది రోజులుగా ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాల కారణంగా గోదావరికి వరద నీరు పోటెత్తడంతో ప్రాజెక్టులోని ఎగువ కాఫర్ డ్యాం పాక్షికంగా దెబ్బతిన్నట్టు తెలుస్తోంది. వరద ఉధృతికి కాఫర్ డ్యాంలో కొంత భాగం కోతకు గురైనట్లు సమాచారం. వివరాల్లోకి వెళితే, ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు గోదావరి నదికి భారీగా వరద ప్రవాహం వచ్చి చేరుతోంది. ఈ తీవ్రమైన ప్రవాహం కారణంగా ఎగువ కాఫర్ డ్యాంకు మిగతా..2లో

## తుంగ'భద్రత'కు పెనుముప్పు - పని చేయని మరో 7 గేట్లు

తుంగభద్ర జలాశయం గేట్లకు ముప్పు

ఆ నెంబర్ల గేట్లను తెరిస్తే మళ్లీ మూయడానికి వీలుపడదని నిపుణుల అంచనా



తుంగభద్ర జలాశయం గేట్లకు ప్రమాదం పొంచి ఉంది. జలాశయంలోని 33 గేట్లలో ఏడు గేట్లకు వరద ఉధృతికి దెబ్బతిన్నాయి. ఆ క్రస్ట్ గేట్లు ఎత్తి నీటిని బయటకు వదలాలన్నా, వరద తగ్గాక దించాలన్నా మొరాయిస్తున్నాయి. వీటిని ఆపరేట్ చేస్తే ప్రమాదం జరగొచ్చని డ్యాం ఇంజనీర్లు మూడు రాష్ట్రాల ప్రభుత్వాలకు నివేదించారు. తెలుగు రాష్ట్రాలకు జీవనాడి లాంటి తుంగభద్ర జలాశయం గేట్లకు ముప్పు ముంచుకొస్తోంది. గత ఏడాది కురిసిన భారీ వర్షాలకు ఆగస్టు 10న జలాశయం 19 నెంబర్ గేటు కొట్టుకపోయింది.

## ఆగు అన్నా నేనే టికెట్ ఛార్జీ చెల్లిస్తా - పవన్, లోకేశ్ మధ్య ఆసక్తికర చర్చ

- మహిళా ప్రయాణికులతో చంద్రబాబు మాటామంతీ
- చంద్రబాబు, పవన్, మాధవ్‌కు టికెట్ తీసుకున్న లోకేశ్?
- కూటమి నేతల మధ్య సరదా సంభాషణలు



అమరావతి : మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవం సందర్భంగా కూటమి నేతల మధ్య సరదా సంభాషణలు చోటుచేసుకున్నాయి. చంద్రబాబు, పవన్, మాధవ్‌కు మంత్రి లోకేశ్? టికెట్ తీసుకున్నారు. బస్సులోని మహిళా ప్రయాణికులతో చంద్రబాబు మాటామంతీ ఆసక్తికరంగా సాగింది. మహిళలకు ఆర్టీసీ ఉచిత బస్సు పథకం ప్రారంభోత్సవంలో భాగంగా ఉండవల్లి గుహల వద్ద కూటమి నేతలు బస్సు ఎక్కారు. సీఎం చంద్రబాబు బస్సు ఎక్కగానే కండెక్టర్‌కు

## సీఎం చంద్రబాబుకు
# థాంక్స్ చెప్పిన రజనీకాంత్

- నిన్నటితో రజనీకాంత్ సినీ పరిశ్రమలోకి వచ్చి 50 ఏళ్ల పూర్తి
- రజనీకి సీఎం చంద్రబాబు, ప్రధాని మోదీ విషెస్
- తనకు శుభాకాంక్షలు తెలిపిన సీఎం, పీఎంకు ధన్యవాదాలు తెలిపిన సూపర్ స్టార్
- చంద్రబాబు మాటలు తన మనసును తాకాయంటూ థాంక్స్ చెప్పిన తలైవా


మిగతాది 2లో

అమరావతి : నిన్నటితో సూపర్ స్టార్ రజనీకాంత్ 50 ఏళ్ల సినీ ప్రయాణం పూర్తయిన సందర్భంగా ఆయనకు సీఎం చంద్రబాబు 'ఎక్స్'లో ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. రజనీకాంత్ తన సినీ జీవితాన్ని అనేక వినూత్న పాత్రలతో, సామాజిక స్పృహ కలిగిన చిత్రాలను ప్రజలకు అత్యంత చేరువ చేయడాన్ని చంద్రబాబు ప్రశంసించారు. "సూపర్ స్టార్ రజనీకాంత్ గారికి 50 అద్భుత సినీ సంవత్సరాలు పూర్తి చేసిన సందర్భంగా హృదయపూర్వక

## 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్



- 79వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం ప్రారంభం
- సూపర్ సిక్స్ హామీల్లో ఒకటైన ఉచిత బస్సు పథకాన్ని అమలు చేసిన కూటమి ప్రభుత్వం
- ఇది మహిళల స్వేచ్ఛకు, గౌరవానికి ప్రతీక అన్న నారా లోకేశ్

అమరావతి : రాష్ట్రంలోని మహిళలకు కానుకగా కూటమి ప్రభుత్వం 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించింది. ఈ పథకం ద్వారా ఆర్టీసీ బస్సుల్లో మహిళలు ఉచితంగా ప్రయాణించే సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చింది. తాజాగా రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ ఎక్స్ వేదికగా స్పందిస్తూ... సూపర్ సిక్స్ హామీలలో ఒకటైన ఈ పథకాన్ని ప్రారంభించడం గర్వంగా ఉందని

## ట్రంప్-పుతిన్ భేటీపై
# భారత్ హర్షం

- అలస్కాలో జరిగిన ట్రంప్-పుతిన్ భేటీని స్వాగతించిన భారత్
- శాంతి కోసం ఇరు దేశాధినేతల చొరవ అభినందనీయం అని వెల్లడి
- ఉక్రెయిన్ వివాదానికి ముగింపు పలకాలని పిలుపు



ఢిల్లీ : ప్రపంచ శాంతి స్థాపన దిశగా అమెరికా, రష్యా అధ్యక్షులు తీసుకున్న చొరవను భారత్ మనస్ఫూర్తిగా స్వాగతించింది. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ మధ్య అలస్కాలో జరిగిన శిఖరాగ్ర సమావేశంపై భారత ప్రభుత్వం సానుకూలంగా స్పందించింది. ఇరు దేశాధినేతల నాయకత్వ పటిమను ప్రశంసిస్తూ, ఈ చర్చలు సానుకూల వాతావరణానికి దోహదపడతాయని ఆశాభావం వ్యక్తం చేసింది. ఈ మేరకు భారత విదేశాంగ శాఖ ఈరోజు ఒక ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్‌లో కొనసాగుతున్న వివాదానికి వీలైనంత త్వరగా ముగింపు పలకాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పింది. ఇందుకు చర్చలు, దౌత్యపరమైన మార్గాలే అత్యంత కీలకమని పునరుద్ఘాటించింది. అలస్కా సమావేశంలో ఇరు దేశాల మధ్య జరిగిన చర్చల్లో పురోగతిని భారత్ అభినందిస్తున్నట్లు పేర్కొంది. ప్రపంచంలోని రెండు అతిపెద్ద శక్తుల మధ్య సంప్రదింపులు జరగడం అంతర్జాతీయంగా శాంతియుత వాతావరణాన్ని బలోపేతం

## ఓట్ చోరీ ప్రచారం.. స్పూఫ్ వీడియో షేర్ చేసిన రాహుల్



బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌కు వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహల్ గాంధీ ప్రకటించారు.

ఈ ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఆయన కోరారు.

ఓట్ చోరీకి వ్యతిరేకంగా బీహార్ గడ్డపై నుంచే ఆగస్టు 17 నుంచి 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభిస్తున్నట్టు తెలిపారు.

న్యూఢిల్లీ: ఓట్ చోరీకి పాల్పడుతోందంటూ ఎన్నికల కమిషన్‌పై వరుస విమర్శలు గుప్పిస్తున్న కాంగ్రెస్ సీనియర్ నేత రాహుల్ గాంధీ మరోసారి ఓట్ల చౌర్యంపై వ్యంగ్యాస్త్రాలు సంధించారు. హాస్యం, వ్యంగ్యం మేళవించిన స్పూఫ్ వీడియోను శనివారంనాడు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో షేర్ చేశారు. బాలీవుడ్ చిత్రం 'లాపతా లేడీస్' స్ఫూర్తితో ఈ వీడియోను రూపొందించారు. మిగతా..2లో

## ఆ రోజు స్ఫూర్తిని
# అవమానించారు'

- ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆర్ఎస్ఎస్‌పై మోదీ ప్రశంసలు
- తీవ్రంగా వ్యతిరేకించిన ప్రతిపక్షాలు



ఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్‌ను ప్రశంసించడాన్ని ప్రతిపక్షాలు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ స్ఫూర్తిని ప్రధాని మోదీ అపహాస్యం చేశారని కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ ఆరోపించారు. గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆర్?ఎస్?ఎస్?కు స్వాతంత్ర్య ఉద్యమంలో ఘనత ఇచ్చేందుకు మోదీ ప్రయత్నించారని విమర్శించారు. ఆ సంస్థకు చెందిన వీడీ సావార్కర్?పైనా దర్యాప్తు జరిగిందని, అలాంటి వారికి క్రెడిట్ ఇవ్వడం చారిత్రక తప్పిదమన్నారు. "బ్రిటిష్? వారికి సేవ చేసినవారిని కీర్తించేందుకు స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఎంపిక చేసుకోవడం సమరయోధులను అవమానించడమే. ఇలాంటి చర్యల వల్ల మతతత్వ సంస్థ అయిన మిగతా..2లో

## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు... పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?



- మేడిగడ్డలో రెండు పిల్లర్లకు పగుళ్లు వస్తే కూలేశ్వరం అన్నారని కేటీఆర్ మండిపాటు
- పోలవరం కాఫర్ డ్యాం రెండో సారి కొట్టుకుపోయినా ఎన్డీఎస్ఏ మౌనంగా ఉందని విమర్శ
- ఇది కేసీఆర్ పై బీజేపీ, కాంగ్రెస్ చేస్తున్న కుట్ర అని ఆరోపణ

హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీలో రెండు పిల్లర్లు దెబ్బతింటే 'కూలేశ్వరం' అంటూ విమర్శలు గుప్పించిన

## తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు
# అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

- అల్పపీడనం ప్రభావంతో ఈనెల 19వరకు విస్తారంగా వర్షాలు
- ఉత్తర ఈశాన్య తెలంగాణలో ఇవాళ, రేపు భారీ వర్షాలు కురిసే అవకాశం
- భారీ వర్షాల నేపథ్యంలో ఉన్నతాధికారులతో మాట్లాడిన సీఎం రేవంత్? రెడ్డి


మిగతాది 2లో

హైదరాబాద్ : పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కొనసాగుతుందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. అల్పపీడనం ప్రభావంతో ఈ నెల 19వరకు రాష్ట్రంలో విస్తారంగా వర్షాలతో పాటు అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపింది. ఉత్తర ఈశాన్య తెలంగాణ జిల్లాల్లో ఇవాళ, రేపు అతి నుంచి అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఆ జిల్లాలకు ఆరెంజ్, రెడ్ అలర్ట్ జారీ చేసింది. ఇవాళ జయశంకర్ భూపాలపల్లి, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం, అదిలాబాద్, కొమరం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఈ జిల్లాలకు ఎరుపు రంగు హెచ్చరికలను జారీ

## రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష..



- భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు.
- 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు.

హైదరాబాద్: భారీ వర్షాల కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా జరిగిన రోడ్ల డ్యామేజీపై అధికారులతో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.. వరద ప్రవాహాలకు రాష్ట్ర వ్యాప్తంగా 454 చోట్ల ఆర్ అండ్ బీ రోడ్లు దెబ్బతిన్నాయని తెలిపారు. 629 కిలో మీటర్ల రోడ్డు దెబ్బతిన్నట్లు అధికారులు నివేదిక ఇచ్చినట్లు చెప్పారు. రోడ్ల మరమ్మత్తులపై పనులు ప్రారంభించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వం వేసిన నాణ్యతా రహిత రోడ్ల వల్లే ఇలాంటి పరిస్థితులు

అక్షర విజేత
ఆదివారం- 17- ఆగస్టు - 2025

## కాళేశ్వరంను 'కూలేశ్వరం' అన్నారు...

# పోలవరంను 'కూలవరం' అనే దమ్ముందా?

కాంగ్రెస్, బీజేపీ నేతలకు, ఇప్పుడు రెండోసారి కాఫర్ డ్యామ్ కొట్టుకుపోయిన పోలవరం ప్రాజెక్టును 'కూలవరం' అని నిందించే ధైర్యం ఉందా? అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సూటిగా ప్రశ్నించారు. ప్రాజెక్టుల విషయంలో కేంద్ర ప్రభుత్వం, జాతీయ డ్యామ్ భద్రతా అథారిటీ (ఎన్డీఎస్ఏ) పక్షపాత ధోరణితో వ్యవహరిస్తున్నాయని ఆయన తీవ్రస్థాయిలో మండిపడ్డారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో మేడిగడ్డ వద్ద చిన్న సమస్య తలెత్తగానే, 24 గంటల్లోపే ఎన్డీఎస్ఏను రంగంలోకి దించి బీఆర్ఎస్‌పై బురదజల్లే ప్రయత్నం చేశారని కేటీఆర్ ఆరోపించారు. కానీ, సాక్షాత్తూ ఎన్డీఏ ప్రభుత్వం నిర్మిస్తున్న జాతీయ ప్రాజెక్టయిన పోలవరం కాఫర్ డ్యామ్ రెండోసారి దెబ్బతిన్నా కేంద్ర సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని ఆయన నిలదీశారు. ఆంధ్రప్రదేశ్‌లో 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతు మేర కాఫర్ డ్యామ్ కొట్టుకుపోతే, యుద్ధప్రాతిపదికన గుట్టుచప్పుడు కాకుండా మరమ్మతులు చేస్తున్నారని అన్నారు. అదే సమయంలో, తెలంగాణలో 20 నెలలు గడుస్తున్నా మేడిగడ్డ వద్ద కనీస మరమ్మతు పనులు కూడా చేపట్టకపోవడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి మూర?త్వమే కారణమని విమర్శించారు. కాళేశ్వరంకు ఒక నీతి... పోలవరంకు మరో నీతా? అని మండిపడ్డారు. గతంలో 2020లో పోలవరం డయాఫ్రం వాల్ కొట్టుకుపోయినా, తెలంగాణలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్ కూలి 8 మంది ప్రాణాలు కోల్పోయినా ఎన్డీఎస్ఏ స్పందించలేదని కేటీఆర్ గుర్తుచేశారు. ఇది కేవలం ప్రాజెక్టుల సమస్య కాదని, తెలంగాణ రైతాంగానికి జీవనాధారమైన కాళేశ్వరంపై, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై కాంగ్రెస్, బీజేపీలు కలిసి చేస్తున్న రాజకీయ కుట్ర అని ఆయన ఆరోపించారు. తెలంగాణ వ్యవసాయ రంగానికి వెన్నుదన్నుగా నిలిచిన కాళేశ్వరం ప్రాజెక్టును కంటికి రెప్పలా కాపాడుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు.

# ట్రంప్-పుతిన్ భేటీపై భారత్ హర్షం

చేస్తుందని విదేశాంగ శాఖ అభిప్రాయపడింది. ఎలాంటి సమస్యనైనా సామరస్యపూర్వక చర్చల ద్వారా పరిష్కరించుకోవచ్చనే విధానానికి భారత్ ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని ఈ సందర్భంగా మరోసారి స్పష్టం చేసింది.

# 'స్త్రీ శక్తి' పథకంపై నారా లోకేశ్ ఆసక్తికర ట్వీట్

తన పోస్టులో పేర్కొన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించడం కేవలం ఒక సౌకర్యం మాత్రమే కాదని, అది వారి స్వేచ్ఛకు, గౌరవానికి, ప్రభుత్వంపై వారికున్న నమ్మకానికి నిదర్శనమని ఆయన అభిప్రాయపడ్డారు. "ఈ ఉచిత బస్సు టికెట్ మహిళల సాధికారతకు ప్రతీక. ఇది కేవలం ప్రయాణం కాదు, సమాన అవకాశాల దిశగా వేస్తున్న ఒక ముందడుగు. స్త్రీ శక్తి పథకం ద్వారా మహిళా సాధికారతకు మా ప్రభుత్వం పట్టం కట్టింది" అని లోకేశ్ తెలిపారు. ఈ చారిత్రక సందర్భాన్ని ఒక వేడుకలా జరుపుకోవాలని ఆయన రాష్ట్రంలోని మహిళలకు పిలుపునిచ్చారు. ప్రయాణ సమయంలో తమ ఉచిత బస్సు టికెట్‌తో సెల్ఫీ దిగి, మహిళా సాధికారత అంటే ఏమిటో ప్రపంచానికి చాటిచెప్పాలని ఆయన కోరారు.

# సీఎం చంద్రబాబుకు థాంక్స్ చెప్పిన రజనీకాంత్

శుభాకాంక్షలు. ఆయనే కాదు, ఆయన సినిమాలు కూడా సమాజంపై ప్రభావం చూపించాయి. ఆయన్ని చూసి లక్షల మంది స్ఫూర్తి పొందారు" అంటూ చంద్రబాబు తన ట్వీట్‌లో రాసుకొచ్చారు. ఇక, తనకు విషెస్ చెబుతూ చంద్రబాబు చేసిన ట్వీట్‌పై రజనీ స్పందించారు. మీ మాటలు నా మనసును తాకాయి, మీ హృదయపూర్వక శుభాకాంక్షలకు ధన్యవాదాలు అంటూ సూపర్ స్టార్ రిప్లై ఇచ్చారు. "గౌరవనీయ చంద్రబాబు నాయుడు గారు, మీ మాటలు నా మనసును తాకాయి. నాకు ఎంతో ప్రేరణనిచ్చాయి. మీ ప్రేమ, మద్దతులతో నేను ఇంకా బాగా పని చేయాలన్న ఉత్సాహంతో ఉన్నాను. మీ సందేశానికి హృదయపూర్వక ధన్యవాదాలు " అని రజనీ ట్వీట్ చేశారు. అటు, ప్రధాని మోదీ కూడా సినిమా పరిశ్రమలో 50 ఏళ్లు పూర్తి చేసుకున్న రజనీకాంత్‌కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఈ మేరకు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా స్పెషల్ పోస్టు పెట్టారు. "రజనీకాంత్ గారి ప్రయాణం అత్యంత ప్రభావవంతమైంది. ఆయనే కాకుండా, ఆయన పోషించిన పాత్రలు కూడా కోట్లాది ప్రేక్షకుల గుండెల్లో నిలిచిపోయాయి. ఇటువంటి చరిత్రాత్మక సినీ జీవితం, ప్రేక్షకుల ఆదరాభిమానాలు పొందిన రజినీకాంత్ గారికి శుభాకాంక్షలు. రాబోయే రోజుల్లో మరిన్ని విజయాలు అందుకోవాలని కోరుతున్నాను" అని పేర్కొన్నారు. దీంతో తనకు విషెస్ చెప్పిన మోదీకి కూడా రజనీకాంత్ థాంక్స్ చెప్పారు.

## వరద పోటుకు మళ్లీ దెబ్బతిన్న

# పోలవరం ప్రాజెక్ట్ ఎగువ కాఫర్ డ్యాం

సుమారు 10 అడుగుల వెడల్పు, 8 అడుగుల లోతులో డ్యామేజ్ జరిగినట్టు తెలుస్తోంది. కాగా, పోలవరం ఎగువ కాఫర్ డ్యాం దెబ్బతినడం ఇది మొదటిసారి కాదు. గతంలో 2022 ఆగస్టు నెలలో వచ్చిన భారీ వరదలకు కూడా ఇదే తరహాలో డ్యాంకు నష్టం వాటిల్లిన విషయం తెలిసిందే. ఇప్పుడు మళ్లీ అదే సమస్య పునరావృతం కావడంతో ఆందోళన వ్యక్తమవుతోంది. వరద ప్రవాహం కొనసాగుతుండటంతో అధికారులు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. దెబ్బతిన్న ప్రాంతంలో రిపేర్లు చేపట్టినట్టు అధికారులు తెలిపారు.

# రోడ్ల డ్యామేజీపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి సమీక్ష..

ఏర్పాడ్డాయని ఆరోపించారు. భారీ వర్షాల కారణంగా 22 చోట్ల రోడ్లు తెగిపోతే వెంటనే 4 చోట్ల తాత్కాలిక పునరుద్ధరణ చేసినట్లు మంత్రి వెంకట్ రెడ్డి చెప్పుకొచ్చారు. 171 చోట్లలో ఇంకా కాజ్ వే, కల్వర్టులు వద్ద వరద ప్రవాహం ఉన్నట్లు పేర్కొన్నారు. 108 రాకపోకలకు ఇబ్బంది ఉన్న ప్రాంతాలను గుర్తించినట్లు చెప్పారు. 71 చోట్ల క్లియర్ చేయగా.. మిగతా చోట్ల సహాయక చర్యలు కొనసాగిస్తున్నట్లు వివరించారు. వాగుల వెంట 58 కి.మీ రోడ్డు కోతకు గురైందని, అందులో 378 మీటర్ల రోడ్డును ప్రభుత్వం మూసివేసిందని తెలిపారు. మొత్తంగా 147 చోట్లలో కాజ్ వే, మైనర్ బ్రిడ్జిలు, కల్వర్టులు తాత్కాలికంగా, శాశ్వతంగా పునరుద్ధరించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు. భారీ వర్షాల దృష్ట్యా ప్రజలు అవసరమైతే తప్ప రావొద్దని మంత్రి సూచించారు.

# ఓట్ చోరీ ప్రచారం.. స్పూఫ్ వీడియో షేర్ చేసిన రాహుల్

'రహస్యంగా, దొంగతనంగా... ఇక వద్దు, ప్రజలు మేలుకొన్నారు' అని రాహుల్ ఆ వీడియోతో పాటు ఒక పోస్ట్ చేశారు. ఆ వీడియోలో ఒక మధ్యవయస్కుడు పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేసేందుకు వస్తాడు. ఏమి పోయిందని అధికారి అడుగుతాడు. ఆ వ్యక్తి కొద్దిసేపు ఆగి... 'నా ఓటు'.. అని చెబుతాడు. ఆశ్చర్యపోవడం ఆ పోలీసు అధికారి వంతవుతుంది. 'ఓటు ఎత్తుకెళ్లడం ఎవరికైనా ఎలా సాధ్యమవుతుంది?' అని ఆయన అడుగుతాడు. 'నకిలీ ఓట్ల ద్వారా లక్షలాది ఓట్లు చోరీ అవుతున్నాయి' అని ఆ మధ్యవయస్కుడు జవాబిస్తాడు. 'ఒకరి ఓటును దోచుకోవడం అంటే ఒకరి హక్కును దోచుకోవడమే' అనే సందేశంతో వీడియో ముగుస్తుంది.

### ప్రూఫ్ ఇవ్వండి..

ఓట్ల చోరీపై రాహుల్ గాంధీ చేస్తున్న విస్తృత ప్రచారాన్ని ఈసీ ఇటీవల ప్రశ్నించింది. 'ఓట్ చోరీ' అంటూ అభ్యంతరకర పదబంధాలను ఉపయోగించడానికి బదులు ఆధారాలు ఉంటే చూపెట్టాలని సూచించింది. ఎలాంటి ఆధారాలు లేకుండా దేశంలోని ఓటర్లంతా దొంగలేనన్నట్టుగా మాట్లాడటం సరికాదని, ఏ ఎన్నికల్లో అయినా ఒక వ్యక్తి రెండుసార్లు ఓటు వేసినట్టు ఆధారం ఉంటే లిఖితపూర్వత అఫిడవిట్‌తో ఈసీఐ దృష్టికి తీసుకురావాలని కోరింది.

### ఓటర్ ఆధికార్ యాత్ర

కాగా, బీహార్ ఓటర్ లిస్ట్ రివిజన్‌కు వ్యతిరేకంగా 'ఓటర్ అధికార్ యాత్ర'ను రాహుల్ గాంధీ ప్రకటించారు. ఈ ప్రచారంలో పాల్గొనాలని ప్రజలను ఆయన కోరారు. ఓట్ చోరీకి వ్యతిరేకంగా బీహార్ గడ్డపై నుంచే ఆగస్టు 17 నుంచి 'ఓటర్ అధికార్ యాత్ర'ను ప్రారంభిస్తున్నట్టు సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో రాహుల్ తెలిపారు. ఇది కేవలం ఎన్నికల అంశం కాదని, ప్రజాస్వామ్యాన్ని, ఒక వ్యక్తికి ఒకే ఓటు అనే సిద్ధాంతాన్ని పరిరక్షించేందుకు చేస్తున్న నిర్ణయాత్మకమైన యుద్ధమని అన్నారు. రైతులు, కార్మికులు, ప్రతి పౌరుడు ఈ అంశంపై గళం ఎత్తి ఈ ప్రజాఉద్యమంలో పాల్గొనాలని కోరారు. ఈసారి ఓటు దొంగల ఓటమి, ప్రజా విజయం, రాజ్యాంగ విజయం తథ్యమని అన్నారు.

# ఈ తీర్పు కోదండరాం రాజకీయ జీవితానికి ఎదురుదెబ్బ!

తెలంగాణ ఉద్యమ సమయంలో కేసీఆర్‌తో సమానంగా వినిపించిన పేరు కోదండరాం. ఆ సమయంలో ఈయన ఏ పిలుపునిచ్చినా తెలంగాణ వాదులు తండోపతండాలుగా తరలి వచ్చి ఆయనకు మద్దతుగా నిలిచేవారు. రాజనీతి ప్రొఫెసర్‌గా ఆయన ఎంతో మంది విద్యార్థులకు, నిరుద్యోగులకు ఆద ర్శంగా నిలిచిన వ్యక్తి. ఉద్యమ ఫలితంగా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడింది. అయితే రాష్ట్రం ఏర్పడినా కోదండరాం తన ఉద్యమ పంథా వీడకుండా బీఆర్ఎస్ ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ వచ్చారు. దీంతో కేసీఆర్ కోదండరామ్‌ను పక్కన పెట్టేశారు. ఆ తర్వాత కోదండరాం 2018 లో తెలంగాణ జనసమితి పేరుతో ఓ రాజకీయ పార్టీని ఏర్పాటు చేశారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ స్పందిస్తూ 'కొంతమంది తమకు తాము ఎక్కువగా ఊహించుకుంటారు' అని కామెంట్ చేశారు. దీనిపై చాలా మంది కేసీఆర్‌పై విరుచుకుపడినా.. ఆయన పార్టీ పెట్టిన తర్వాతా తెలంగాణ జన సమితి బలం ఏమిటో తేలిపోయింది.

### కేసీఆర్‌ను విభేదించి..

కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో ఇలా అనేక అంశాల్లో కేసీఆర్ ప్రభుత్వంతో విభేదించి కాంగ్రెస్‌కు కోదండరాం దగ్గరయ్యారు. కేసీఆర్‌ను ఎలాగైనా ఓడించాలని 2023 ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మద్దతు ప్రకటించారు. ఈ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ గెలవడంతో, అధికారంలోకి రాగానే.. కోదండరాంకు గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ పదవిని ఇచ్చింది. అయితే ఈ ఎమ్మెల్సీ స్థానం కేసీఆర్ ప్రభుత్వం గవర్నర్ కోటాలో దాసోజు శ్రవణ్, సత్యనారాయణలను ప్రతిపాదిస్తూ కేబినెట్ చేసిన తీర్మానాన్ని అప్పటి గవర్నర్ తమిళ సై తిరస్కరించిన ఉంచిన స్థానం. దీనిపై రాజకీయ కొర్రీలు పెట్టి వారి నియామకాలను అడ్డుకున్నారని బీఆర్ఎస్ గవర్నర్‌నే తీవ్రంగా విమర్శించింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా కోదండరాం, అమీర్ అలీఖాన్‌ల పేర్లను సిఫార్సు చేసింది. దానిని గవర్నర్ ఆమోదించడంతో వారు ఎమ్మెల్సీలుగా ఎన్నికయ్యారు. అయితే వీళ్ల నియామకంపై నియామకాన్ని సవాల్ చేస్తూ బీఆర్ఎస్ నేతలు

# ఆగు అన్నా నేనే టికెట్ ఛార్జీ చెల్లిస్తా - పవన్, లోకేశ్ మధ్య ఆసక్తికర చర్చ

మొదటి పేజి తరువాయి

డబ్బులిచ్చి టికెట్ తీసుకున్నారు. ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కూడా కండెక్టర్‌కు టికెట్ డబ్బులు ఇవ్వగా మంత్రి నారా లోకేశ్? ఆ డబ్బు తాను చెల్లిస్తానని వారించారు.తన నియోజకవర్గానికి వచ్చినందున నలుగురికీ తానే టికెట్ తీస్తానని చెప్పారు.

### ఆగు అన్నా నేనే టికెట్? ఛార్జీ చెల్లిస్తా - మా నియోజకవర్గ అభివృద్ధికి ఎక్కువ నిధులు తీసుకుంటాను: లోకేశ్?

మంగళగిరిలో బస్సు టికెట్ డబ్బులు తాను ఇచ్చినందున ప్రభుత్వం నుంచి నియోజకవర్గ అభివృద్ధికి నిధులు తీసుకుంటా అంటూ లోకేష్ సరదా వ్యాఖ్యలు చేశారు. అనంతరం విజయవాడ వరకూ మెట్రో ఎక్స్ ప్రెస్‌లో వీరి ప్రయాణం ఆహ్లాదరక వాతావరణంలో సాగింది. ముఖ్య నేతలంతా తమ పక్క సీట్లలో కూర్చున్న మహిళల యోగక్షేమాలు ఆరా తీశారు. రోజువారీ మహిళా ప్రయాణికులతో మాట్లాడిన సీఎం ఎంత ఆదా అవుతుందో స్వయంగా లెక్కలు వేశారు. గవర్నర్ పేట డిపోకు చెందిన 301 మెట్రో ఎక్స్ ప్రెస్



బస్సులో మహిళలతో కలిసి వీరి ప్రయాణం ఆహ్లాదకర వాతావరణంలో సాగింది. ప్రముఖులతో కలిసి ప్రయాణిస్తునందుకు డ్రైవర్ అబ్దుల్ మునీర్, కండక్టర్.కె.దుర్గాభావానీ ఎంతో ఆనందం పొందారు. వీరు వెళ్తోన్న బస్సు తాడేపల్లిలోని రైల్వే వంతెన దాటగానే రైల్వే ట్రాక్ మీద నుంచి వందేభారత్ దూసుకెళ్లిన సన్నివేశం అబ్బురపరిచింది. జగన్ నివాసం సమీపానికి బస్సు రాగానే తాడేపల్లి ప్యాలేస్ దద్దరిలేంతగా కార్యకర్తలు సంబరాలతో హెూరెత్తించారు. ఉండవల్లి గుహల నుంచి బస్సు ఉండవల్లి సెంటర్, తాడేపల్లి ప్యాలేస్, తాడేపల్లి సెంటర్, కనకదుర్గ వారధి, విజయవాడ వినాయక గుడి, ఆంధ్ర కేసరి సర్కిల్, కంట్రోల్ రూం సర్కిల్ మీదుగా విజయవాడ సిటీ టెర్మినల్ బస్టాండ్?కు చేరింది. బస్సు విజయవాడ సిటీ టెర్మినల్ చేరుకున్నాక ముఖ్యమంత్రి చంద్రబాబు ముందుగా బస్సు దిగి వేదిక వద్దకు వెళ్లారు. వారిని కాసేపు ఆగాలని సూచించిన చంద్రబాబు పవన్ కల్యాణ్‌ను పిలిపించారు. అప్పుడు ఇద్దరికీ కలిపి మహిళలు హారతులిచ్చారు. సూపర్ సిక్స్ పథకాలు సూపర్ హిట్ అయ్యాయని సీఎం చంద్రబాబు అన్నారు. 'సూపర్ సిక్స్' హామీల్లో భాగంగా శుక్రవారం మరో పథకం అమలు అయ్యింది. మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే 'స్త్రీ శక్తి' పథకాన్ని ప్రారంభించారు. విజయవాడ సిటీ టెర్మినల్ బస్టాండ్ వద్ద పథకం ప్రారంభోత్సవ సభలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 'స్త్రీ శక్తి' పథకం గురించి సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్?, మంత్రి నారా లోకేశ్ మాట్లాడారు. ఉచిత ప్రయాణం వల్ల 2.62 కోట్ల మంది మహిళలకు లబ్ధి కలుగుతుందని చంద్రబాబు అన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజు స్త్రీ శక్తి పథకానికి శ్రీకారం చుట్టామన్న సీఎం, మహిళలకు మేలు చేస్తున్నామన్న తృప్తి వచ్చిందని తెలిపారు. ఈ సందర్భంగా బస్సుల్లో పైసా కూడా చెల్లించవద్దని, ఇది అన్నగా తానిచ్చే వరమన్నారు. రాష్ట్రంలో ఎక్కడినుంచి ఎక్కడికైనా ప్రయాణించే అవకాశం ఉందని పేర్కొన్నారు.

# తుంగ'భద్రత'కు పెనుముప్పు - పని చేయుని మరో 7 గేట్లు

మొదటి పేజి తరువాయి

ఏపీ ప్రభుత్వ చొరవతో అతి కష్టంమీద ప్రవాహం ఉండగానే స్టాప్? లాగ్? గేటును అమర్చి రికార్డు సృష్టించారు. ఈ స్టాప్ లాగ్ గేటుకు రెండు వైపుల ఉన్న 18, 20 నెంబర్ గేట్లను ఎట్టి పరిస్థితిలో తెరవకూడదని అప్పట్లోనే డ్యాం నిపుణులు కన్నయ్యనాయుడు అధికారులకు చెప్పారు. గత ఏడాది తరహాలోనే ప్రస్తుతం టీబీ డ్యాంకు వరద వస్తోంది. మళ్లీ కర్ణాటకలో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ అంచనా వేసింది. ప్రస్తుతం టీబీ డ్యాంకు 23వేల క్యూసెక్కుల వరద కొనసాగుతుండగా, దిగువనున్న నదికి రెండు గేట్ల ద్వారా పదివేల క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జలాశయానికి మొత్తం 33 గేట్లు ఉండగా వీటిలో ఇప్పటికే 19 గేటు స్టాప్? లాగ్? కాగా, 18,20 నెంబర్ల గేట్లను తెరవద్దని నిపుణులు చెప్పారు. వీటితో పాటు మరో ఐదు 4, 17, 24, 27, 28 నెంబర్ల గేట్లను కూడా తెరిస్తే మళ్లీ మూయడానికి వీలుపడదని తెలుస్తోంది. డ్యాంపై ఉన్న ఎనిమిది గేట్లు నీటి తటాకాన్ని తట్టుకునే సామర్థ్యాన్ని కోల్పోయాయని నీటి విడుదలకు ఆస్కారం లేదని టీబీ బోర్డు అధికారులు తేల్చారు. ఈ సీజన్?లో వచ్చే కొద్ది పాటి ప్రవాహాలకు ఈ ఏడు గేట్లు ఎట్టి పరస్థితుల్లో తెరవరాదని డ్యాం భద్రత పర్యవేక్షణ అధికారులు చెప్పారు.

### తుంగభద్ర గేట్లన్నీ మార్చాల్సిందే - ప్రాజెక్టులను స్కాన్?? చేయించాలి: కన్నయ్యనాయుడు

ఒకవేళ ఈ సీజన్?లో భారీ ప్రవాహం వస్తే మాత్రం అన్ని గేట్లు తెరవాల్సి వస్తుందని, ఆ రోజు ప్రవాహ వేగం, వచ్చే నీటి పరిమాణాన్ని బట్టి నిర్ణయం తీసుకోవాలని బోర్డు అధికారుల సమావేశంలో నిర్ణయం తీసుకున్నారు. గత ఏడాది ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు కొత్త గేట్ల ఏర్పాటుకు నిర్ణయం తీసుకొని అధికారుల ద్వారా కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వానికి సమాచారం ఇచ్చినా ఆ ప్రభుత్వం స్పందించలేదు. దీంతో ఏపీ ప్రభుత్వమే చొరవతీసుకొని కొత్త గేట్ల ఏర్పాటుకు ముందుకు వచ్చింది. ప్రస్తుతం డ్యాంకు అమర్చనున్న కొత్త గేట్లు కర్ణాటకలోని గదగలో తయారవుతున్నాయి. వచ్చే సీజన్?కు ఏపీ ప్రభుత్వం డబ్బు వెచ్చించి గేట్లు మార్పించనుంది. అయితే ఈ సీజన్?లో భారీ ప్రవాహం



వస్తే పరిస్థితి ఏమిటనేదానిపై టీబీ డ్యాం అధికారులు రోజూవారీ నీటి ఇన్? ఫ్లో సమీక్ష నిర్వహిస్తున్నారు. ఇప్పటికే ఏపీ ప్రభుత్వం నిధులు వెచ్చించి గేట్లు తయారీ ప్రారంభించినందున కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాలు కూడా సహకరించి గేట్లు మార్పించకపోతే వచ్చే ఏడాది డ్యాం భద్రతకే ముప్పు వాటిల్లే ప్రమాదం ఉందని ఇంజనీర్లు హెచ్చరిస్తున్నారు.

## తెలంగాణలో మరో 3 రోజుల పాటు భారీ వర్షాలు

# - అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు

మొదటి పేజి తరువాయి

చేసింది. రేపు హన్మకొండ, వరంగల్, మహబూబ్ బాద్, ములుగు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున ఎరుపు రంగు హెచ్చరికలను జారీ చేసింది. జలాశయాలను పరిశీలిస్తూ ఉండండి : భారీ వర్షాల నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. అన్ని జిల్లాల్లో అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సీఎం ఆదేశించారు. వర్షాల ప్రభావం ఎక్కువగా ఉండే జిల్లాల్లో సహాయక బృందాలు సిద్ధంగా ఉంచాలని, ఎన్‌డీఆర్ఎఫ్, ఎస్‌డీఆర్ఎఫ్ బృందాలను ముందుగానే మోహరించాలని సూచించారు. వాగులు పొంగే ప్రమాదమున్న జిల్లాల అధికారులు అప్రమత్తంగా ఉండాలన్న ఆయన లోతట్టు ప్రాంతాల్లోని కుటుంబాలను సహాయక శిబిరాలకు తరలించాలని ఆదేశించారు. రాకపోకలను నిషేధించండి : రాష్ట్రంలోని జలాశయాలను అధికారులు ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ఉండాలని, ప్రాణ, ఆస్తి, పశు నష్టం లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలనేలా వ్యవహరించాలన్నారు. వివిధ ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నీటి విడుదలపై కలెక్టర్లు క్షేత్రస్థాయి సిబ్బందికి ముందస్తు సమాచారం ఇవ్వాలని,



పూర్తిగా నిండిన చెరువులు, రిజర్వాయర్ల వద్ద ఇసుక బస్తాలను సిద్ధంగా ఉంచాలని సీఎం రేవంత్? రెడ్డి అధికారులకు సూచించారు. నీరు నిలిచిన వంతెనలు, లోలెవల్ బ్రిడ్జిలు, కాజ్‌వేలపై నుంచి రాకపోకలు పూర్తిగా నిషేధించాలని, నగర, పురపాలక, గ్రామ సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య పనులు చేపట్టాలని అన్నారు. వెంటనే పరిష్కరించాలి : వైద్యారోగ్యశాఖ అధికారులు తగినన్ని మందులు సిద్ధంగా ఉంచుకోవాలని, అవసరమైన చోట్ల వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని రేవంత్? రెడ్డి అన్నారు. రెవెన్యూ, విద్యుత్, పంచాయతీరాజ్, ఆర్ అండ్ బీ, వైద్యారోగ్య, పురపాలక, పోలీస్, అగ్నిమాపక శాఖలు, ఎస్డీఆర్ఎఫ్ సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని సూచించారు. హైదరాబాద్?లో ప్రజల నుంచి వచ్చే వినతులకు జీహెచ్ఎంసీ, హైడ్రా, ఎస్డీఆర్ఎఫ్, అగ్నిమాపక శాఖ సిబ్బంది తక్షణమే స్పందించాలని చెప్పారు. అనంతరం బేగంపేట ఎయిర్ పోర్టు నుంచి సీఎం రాంచీ బయలుదేరారు. కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తివేత : నిర్మల్? జిల్లాలోని కడెం ప్రాజెక్టు గేట్లు ఎత్తడంతో పెద్దపల్లి జిల్లాలోని ఎల్లంపల్లి ప్రాజెక్టుకు భారీగా వరద వస్తోంది. దీంతో అధికారులు ఎల్లంపల్లి ప్రాజెక్టు గేట్లు ఎత్తి నీటిని వదిలే అవకాశం ఉంది. నదీ పరివాహక ప్రాంతంలోని గ్రామాలకు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరికలు జారీ చేశారు. గొర్రెల కాపరులు, రైతులు మరింత జాగ్రత్త వహించాలని సూచించారు.

# ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు'

మొదటి పేజి తరువాయి

ఆర్?ఎస్?ఎస్?కు క్లీన్?చిట్? ఇవ్వలేవు. ముఖ్యంగా ఆర్?ఎస్?ఎస్?ను కొనియాడేందుకు స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగాన్ని ఎంపికచేసుకుని ఆ రోజు స్ఫూర్తిని అవమానించారు." అని విజయన్? అన్నారు. మరోవైపు ప్రధాని మోదీ ఎర్రకోట ప్రసంగంలో ఆరెస్సెస్‌ను ప్రశంసించడం ద్వారా దేశ స్వాతంత్ర్యం కోసం ప్రాణాలర్పించిన అమర వీరుల్ని అవమానించారని సీపీఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ఎం.ఎ.బేబీ తెలిపారు. మహాత్మ గాంధీ హత్య తర్వాత నిషేధానికి గురైన ఆరెస్సెస్ మతపరమైన అల్లర్లు సృష్టించే సంస్థగా చరిత్రలో నిలిచిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు.

### మోదీపై కాంగ్రెస్? ఫైర్

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్రమోదీ స్వాతంత్ర్య దినోత్సవ ప్రసంగంలో ఆరెస్సెస్)ను ప్రశంసించడం ఆందోళనకరమని శుక్రవారం కాంగ్రెస్ అభిప్రాయపడింది. ఇది దేశ రాజ్యాంగ, లౌకిక



గణతంత్ర స్ఫూరికి విరుద్ధమని దుయ్యబట్టింది. బీజేపీ నిర్దేశించుకున్న పదవీ విరమణ వయోపరిమితి 75 ఏళ్లకు సమీపిస్తున్న మోదీ, ఆరెస్సెస్‌ను సంతృప్తి పరిచే ప్రయత్నం చేశారని ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ తన సోషల్ మీడియా పోస్టు రాసుకొచ్చారు. ప్రధాని ఈ రోజు బాగా అలసిపోయారని, త్వరలోనే ఆయన విశ్రమిస్తారని తెలిపారు. ఇదే అంశంపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్? సైతం ప్రధాని మోదీపై విరుచుకపడ్డారు. ఆర్?ఎస్?ఎస్?కు ఎలాంటి చరిత్ర లేదని, చాలా కాలం పాటు కనీసం భారత జెండాను సైతం ఎగరవేయలేదని ఆరోపించారు. "స్వాతంత్ర్య ఉద్యమంలో ఆర్?ఎస్?ఎస్?కు ఎలాంటి చరిత్ర లేదు. కానీ కాంగ్రెస్?కు ఘన చరిత్ర ఉంది. మనందరికి తెలుసు సుధీర్ఘ కాలం పాటు ఆర్?ఎస్?ఎస్? భారత జాతీయ జెండాను కూడా ఎగరవేయలేదు. చాలా ఏళ్ల తర్వాత వాజ్?పేయీ ఈ అంశంపై ముందడుగు వేశారు. ఇది ఆ పార్టీ ఎజెండా దీనిపై నేను ఎలాంటి వ్యాఖ్యలు చేయను. కాంగ్రెస్? ఎల్లప్పుడూ దేశాన్ని రాజ్యాంగాన్ని కాపాడుతూనే ఉంటుంది." అని శివకుమార్? అన్నారు.

### ప్రధాని మోదీ ఏం అన్నారంటే?

79వ స్వాతంత్ర్య దినోత్సం సందర్భంగా ఎర్రకోటపై ప్రసంగించిన ప్రధాని మోదీ, ఆర్?ఎస్?ఎస్?పై ప్రశంసించారు. రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్?కు 100 పూర్తయ్యాయని అభినందించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రభుత్వేతర సంస్థ అయిన ఆర్?ఎస్?ఎస్?, దేశ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిందని కొనియాడారు.

# కాల్పుల విరమణ కాదు- యుద్ధాన్ని ముగించడానికి అదే ఉత్తమ మార్గం

### రష్యా, ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేసిన ట్రంప్

ఉక్రెయిన్? యుద్ధాన్ని ముగించే ప్రయత్నాల్లో భాగంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, రష్యా అధినేత వ్లాదిమిర్ పుతిన్ అలస్కా వేదికగా భేటీ అయ్యారు. ఈ సమావేశంలో ఎలాంటి ఒప్పందం కుదరనప్పటికీ, సానుకూలంగా చర్చలు జరిగినట్లు ఇరునేతలు తెలిపారు. ఈ నేపథ్యంలో ఉక్రెయిన్?తో యుద్ధాన్ని ముగించడానికి కాల్పుల విరమణకు వెళ్లడం ఉక్రెయిన్, రష్యా నేరుగా శాంతి ఒప్పందాన్ని కుదుర్చుకోవడమే ఉత్తమ మార్గంగా ట్రంప్ పేర్కొన్నారు. ఈ మేరకు ట్రంప్ తన సొంత సోషల్ మీడియా ట్రూత్?లో పోస్ట్ చేశాడు. 'అలాస్కాలో రష్యా అధ్యక్షుడు పుతిన్?తో సమావేశం చాలా బాగా జరిగింది. ఇదొక గొప్ప, విజయవంతమైన రోజు. ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్స్కీ, నాటో సెక్రటరీ జనరల్, ఇతర ఐరోపా నేతలతో ఫోన్‌లో వేర్వేరుగా మాట్లాడా. యుద్ధాన్ని ముగించడానికి నేరుగా శాంతి ఒప్పందానికి వెళ్లడమే ఉత్తమ మార్గంగా ఓ నిర్ణయానికి వచ్చాం. కాల్పుల విరమణ తరచూ ఉల్లంఘనలకు గురయ్యే అవకాశం ఉంది. జెలెన్స్కీ సోమవారం ఓవల్ కార్యాలయానికి రానున్నారు. అన్ని సవ్యంగా సాగితే, పుతిన్‌తో సమావేశాన్ని షెడ్యూల్ చేస్తాం. తద్వారా లక్షలాది మంది ప్రజల ప్రాణాలను కాపాడే అవకాశం లభిస్తుంది' అని ట్రంప్ పేర్కొన్నారు.

### ట్రంప్, పుతిన్ చర్చలు- స్వాగతించిన భారత్

మరోవైపు అమెరికా, రష్యా అధినేతలు ట్రంప్, పుతిన్ అలస్కాలో భేటీను భారత్ స్వాగతించింది. యుద్ధం ముగింపుపై అమెరికా, రష్యా



అధ్యక్షుల మధ్య చర్చల్ని స్వాగతిస్తున్నట్లు భారత విదేశాంగశాఖ పేర్కొంది. ఈ మేరకు ఓ ప్రకటనను విడుదల చేసింది. శాంతి సాధనలో ఇరువరి నాయకత్వం ఎంతో ప్రశంసనీయమని పేర్కొంది. అలస్కా సమావేశంలో సాధించిన పురోగతిని భారత్ అభినందిస్తుందని విదేశాంగశాఖ తెలిపింది. అయితే సమస్య పరిష్కారం కోసం ముందుకు సాగే మార్గం చర్చలు, దౌత్యం ద్వారా మాత్రమే ఉంటుందని వివరించింది. ఉక్రెయిన్ సంక్షోభానికి త్వరగా ముగింపు రావాలని ప్రపంచం కోరుకుంటోందని వెల్లడించింది. కాగా, ఈ భేటీ గురించి డొనాల్డ్ ట్రంప్ ప్రకటించినప్పుడు కూడా భారత్? స్వాగతించింది. ఉక్రెయిన్ సంక్షోభానికి ముగింపు పలికేందుకు ఇదొక అవకాశంగా భావిస్తున్నట్లు తెలిపింది. ఇది యుద్ధ కాలం కాదన్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సందేశాన్ని ఈ ప్రయత్నాలు దోహదం చేస్తాయని భారత్? విదేశాంగ శాఖ ప్రకటనను విడుదల చేసింది.

# సంపాదకీయం

## ఓటర్ జాబితాల విశ్వసనీయత ఎంత

బిహార్‌లో ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ సర్)ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణలో భాగంగా దేశ సర్వోన్నత న్యాయస్థానం గత వారాంతంలో భారత ఎన్నికల సంఘం (ఈసీఐ)కు రెండు ముఖ్యమైన ఆదేశాలు జారీ చేసింది. అవి: ఓటర్ల జాబితా నుంచి తొలగించిన పేర్ల జాబితాను, తీసివేతకు కారణాలతో సహా ప్రచురించాలిబీ ఆధార్ కార్డును ఒక ధ్రువీకరణ పత్రంగా అంగీకరించాలి. 'సర్'ను సవాల్ చేసిన పిటిషన్లపై విచారణ ఇంకా కొనసాగుతోంది. అయితే 'సర్'కు సంబంధించి, న్యాయసమీక్ష పరిధిలోకి రాని, అంశాలు కొన్ని ఉన్నాయి. అవి అసాధారణమైనవే కాదు, చాలా కలవరం కలిగిస్తున్నవి కూడా. ముందుగా పేర్కొనవలసినది సవరణ ప్రక్రియ పేరు. గతంలో ఓటర్ల జాబితా సవరణను ప్రత్యేక లేదా సంగ్రహ సవరణగా పేర్కొనేవారు. రెండోది సవరణను చేపట్టిన నిర్దిష్ట సమయం: ప్రత్యేక సమగ్ర సవరణ లాంటి కార్యక్రమాన్ని గతంలో ఎన్నడూ లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలకు నాలుగు నెలల ముందుగా నిర్వహించలేదు. మూడోది టైమ్ షెడ్యూల్: ఈ ప్రత్యేక సమగ్ర సవరణ తొలిదశను కేవలం 30 రోజులలో పూర్తి చేశారు. అభ్యంతరాలు, వాదనలను మరో 30 రోజుల్లో పరిష్కరిస్తారు. నాల్గోది 'సర్' పరిధి: ఇంతకు ముందు ఓటర్ల జాబితా సవరణకు అప్పటికి చివరిసారిగా జరిగిన సవరణను ప్రాతిపదికగా తీసుకునేవారు. అయితే బిహార్ 'సర్'కు 2024ఓటర్ల జాబితాలను ప్రాతిపదికగా తీసుకోలేదు. వాటిని పక్కన పెట్టేశారు. బిహార్‌కు పూర్తిగా సరికొత్త ఓటర్ల జాబితాను రూపొందించడమే ఈ 'సర్' లక్ష్యం, సందేహం లేదు. ఐదోది: ఓటర్ల జాబితా నుంచి పెద్ద ఎత్తున ఓటర్ల పేర్లను తొలగించేందుకు ఎనలేని ప్రాధాన్యమిస్తూ కొత్త ఓటర్ల పేర్లను చేర్చడంపై మౌనం వహించడం. ఎన్నికల సంఘం అనుసరిస్తున్న ఈ వైఖరి వింతగా ఉన్నది. ఈ ప్రత్యేక సవరణలో 64 లక్షల మంది ఓటర్ల పేర్లను జాబితాను తొలగించినట్టు ఈసీఐ వెల్లడించింది. వీరిలో 22 లక్షల మంది 'మరణించినట్టు', 7 లక్షల మంది పలు ప్రదేశాలలో ఓటర్లుగా నమోదు చేయించుకున్నారని, 36 లక్షల మంది బిహార్ నుంచి శాశ్వతంగా వలస పోయినవారు లేదా ఎటువంటి జాడ తెలియనివారు అని ఈసీఐ పేర్కొంది. జనన మరణాలు సహజం. చనిపోయిన వ్యక్తుల పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం సరైన విషయమే. అయితే 18 సంవత్సరాల వయసు వచ్చిన యువతీ యువకుల పేర్లను ఓటర్ల జాబితాలో విధిగా చేర్చడం సముచితం కాదూ? ఇది ఎన్నికల సంఘం విధ్యుక్తధర్మం కాదూ? బిహార్ ముడి జనన రేటు (క్రూడ్ బర్త్ రేట్ %-% ఒక నిర్దిష్ట సంవత్సరంలో ప్రతి 1000 మంది జనాభాకు సంభవించే ప్రత్యేక జననాల సంఖ్యను సూచిస్తుంది. ఇది సంతానోత్పత్తి స్థాయి, జనాభా పెరుగుదలకు ప్రాథమిక సూచన) దృష్ట్యా 2024లో లోక్‌సభ ఎన్నికలు ముగిసిన నాటి నుంచి 18 సంవత్సరాల వయస్సు వచ్చిన యువతీ యువకులు లక్షల సంఖ్యలో ఉంటారు. ఇది సందేహాతీతమైన వాస్తవం. మరి ఈ కొత్త వయోజనుల పేర్లను కొత్త జాబితాలో చేర్చారా? ఈసీఐ ప్రతిస్పందించలేదు. కారణమేమిటి? ఎవరికీ తెలియదు. 36 లక్షల మంది బిహారీలు 'శాశ్వతంగా వేరే ప్రదేశాలకు వెళ్లిపోయారని' లేదా 'జాడ తెలియనివారు' అన్న నిర్ణయానికి ఈసీఐ ఎలా వచ్చింది? ఇంటింటికి వెళ్లి సర్వే నిర్వహించారా? సంబంధిత వ్యక్తులు తాము శాశ్వతంగా బిహార్ నుంచి వెలుపలి ప్రదేశాలకు వలసపోయామని తమకు తామే అంగీకరించారా? సదరు 36 లక్షల మంది ఎక్కడ ఉన్నారో తెలుసుకోవడానికి ప్రయత్నించిందా? 'సాధారణంగా స్థానికుడు' అన్న భావన ప్రామాణికతకు న్యాయపరమైన వ్యాఖ్యానాన్ని త్రోసిపుచ్చి దానికి ప్రత్యామ్నాయంగా 'శాశ్వతంగా వలసపోయినవాడు' అన్న భావనను ఈసీఐ ఎప్పుడు, ఎందుకు ప్రవేశపెట్టింది? ఏ ఒక్కరికీ తెలియదు. 'సర్' కార్యక్రమానికి విశ్వసనీయత లేదు, పారదర్శకత లోపించింది, సమర్థించే సాక్ష్యాధారాలు, సహేతుకమైన నిర్ణయాలు కొరవడ్డాయి. అసలు ఈ ప్రత్యేక సమగ్ర సవరణను ముందస్తు భావనలతో చేపట్టినట్టు కనిపిస్తోంది. వాటిని నిరూపించేందుకే ఆ కార్యక్రమాన్ని అమలుపరుస్తున్నట్టుగా ఉన్నది. జాతి జనాభా ఏటా 0.89 శాతం చొప్పున పెరుగుతున్న దేశంలో ఓటర్ల జాబితా సవరణ ఏ విధంగా చేసినా ఓటర్ల సంఖ్య విధిగా పెరుగుతుంది. అయితే భారత ఎన్నికల సంఘం బిహార్‌లో చేపట్టిన 'సర్' కార్యక్రమం అందుకు పూర్తి విరుద్ధమైన ఫలితాలనే చూపిస్తోంది! 'సర్' అసలు ఉద్దేశం సంఖ్యానేక ప్రజల ఓటు హక్కును రద్దు చేయడమే. ఈ కారణంగానే తాము ఓటు హక్కు కోల్పోతామేమోనని బిహార్‌లో లక్షలాది ఓటర్లు భయపడుతున్నారు. ఈ ఏడాది చివరలో జరగనున్న శాసనసభ ఎన్నికలలో తాము ఓటు వేసేందుకు అనుమతి ఉండదేమోనని ఎంతో మంది బిహారీలు సహేతుకంగానే శంకిస్తున్నారు. 'సర్'ను ఇతర రాష్ట్రాలలో కూడా చేపడతారని తెలుస్తోంది. బిహార్‌లో ఆ ప్రక్రియ ఫలితాల ఆధారంగా చూస్తే కోట్లాది ప్రజల ఓటుహక్కు రద్దయ్యే అవకాశమున్నది. కర్ణాటకలో ఓటర్ల జాబితాకు సంబంధించి బహిర్గతమైన మరొక వాస్తవం ప్రజాస్వామ్యవాదులను అమితంగా జడిపిస్తోంది. ఆ రాష్ట్రంలోని 28 పార్లమెంటరీ నియోజకవర్గాలలో బెంగళూరు సెంట్రల్ ఒకటి. ఆ లోక్‌సభా నియోజకవర్గంలో ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలు ఉన్నాయి. 2024 సార్వత్రిక ఎన్నికలలో బెంగళూరు సెంట్రల్ ఫలితాలు చూద్దాం. అందులోని ఎనిమిది శాసనసభా నియోజకవర్గాలలో ఒకటైన మహదేవపుర విషయాన్ని కాసేపు పక్కన పెడదాం. కాంగ్రెస్ అభ్యర్థి నాలుగు అసెంబ్లీ, బీజేపీ అభ్యర్థి మూడు అసెంబ్లీ నియోజకవర్గాలలోను ఆధిక్యతలో ఉన్నారు. ఈ ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో నికర ఆధిక్యత 82,178 ఓట్లతో కాంగ్రెస్ అభ్యర్థికి అనుకూలంగా ఉన్నది.

# పారదర్శకతకు 'సుప్రీం' పట్టం



ప్రజాస్వామ్యంలో పారదర్శకతకు ప్రత్యామ్నాయం ఏమీ ఉండదని కేంద్ర ఎన్నికల సంఘం(ఈసీ)కి సుప్రీంకోర్టు తాజా ఆదేశాలతోనైనా అర్థమై ఉండాలి. బిహార్‌లో అసెంబ్లీ ఎన్నికలు దగ్గరపడుతున్న వేళ ఆ సంఘం ఆదరా బాదరాగా స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) పేరిట ఓటర్ల జాబితా సవరణ మొదలెట్టింది. ఎందరు ఎన్ని అభ్యంతరాలు చెబుతున్నా బేఖాతరు చేసింది. అసలు ఈ సవరణ తీరే వేరు. ఇంటింటికీ వెళ్లి కొత్త ఓటర్లను నమోదు చేసుకోవటం, జాబితాలో అప్పటికే ఉన్నవారిని సరిపోల్చుకోవటం, చిరునామాలో లేనివారిని తొలగించటం సాగిపోయేది. కానీ ఇప్పుడు ఆఖరుసారి ఓటర్ల జాబితా పూర్తి స్థాయి సవరణ జరిగిన 2003 జనవరి 1ని ప్రాతిపదికగా తీసుకుని, ఆ తర్వాత జాబితాల్లోకి ఎక్కినవారిని ఈసీ సంశయ ఓటర్లుగా పరిగణిస్తోంది. వారినుంచి రకరకాల ధ్రువపత్రాలు అడుగుతోంది. ఇవన్నీ 1955 నాటి జాతీయ పౌరసత్వ చిట్టా (ఎన్‌ఆర్‌సీ)లో నిర్దేశించిన పత్రాలు. సారాంశంలో ఈ ఓటర్లంతా ముందుగా దేశ పౌరులమని నిరూపించుకోవాలి. తమ పుట్టుకకు సంబంధించిన ధ్రువీకరణ పత్రా లతోపాటు తల్లిదండ్రుల జనన ధ్రువీకరణ పత్రాలు అందజేయాలి. ఆధార్, గతంలో ఈసీయే జారీచేసిన ఓటరు గుర్తింపు కార్డు కూడా పనికిరాదట. పనికొచ్చే పత్రాల్లో పాస్‌పోర్టు ఉంది. కానీ ఆ పాస్‌పోర్టు సాధించటానికి పౌరులు ఆధార్ కార్డే చూపుతారని ఈసీ మరిచింది. ఒకపక్కఆందోళనలు సాగుతుండగానే సాగిన ఈ 'సర్' ప్రక్రియ తర్వాత ప్రకటించిన ఓటర్ల జాబితా ముసాయిదాలో ఏకంగా 65 లక్షలమంది పేర్లు గల్లంతయ్యాయి. 22 లక్షలమంది మరణించారని తేలిందని, రెండు చోట్ల ఓటుహక్కున్నవారు 7 లక్షల మంది కాగా, వలసపోవటం వల్లనో, ఇతర కారణాల వల్లనో 35 లక్షలమంది జాడలేదని అంటున్నది. అలాంటివారి పేర్లు తొలగించామని చెబుతోంది. నోటీసులిచ్చి, వాదనలు విని తొలగించామంటోంది. నిరుడు జూలై నుంచి డిసెంబర్ వరకూ ఓటర్ల జాబితాలను సరిచూసి, అవసరమైన సవరణలు చేసి ఈ ఏడాది జనవరిలో ఈసీ తుది జాబితా ప్రకటించింది. అందులో 7.90 కోట్లమంది ఓటర్లుండగా, తాజా ముసా యిదాలో 7.24 కోట్లమంది పేర్లున్నాయి. ఈ ఆర్నెల్లలో 22 లక్షల మరణాలు, మరో 35 లక్షల మంది వలసలు లేదా ఆచూకీ లేకపోవటం మాయాజాలం అనిపించటం లేదా? పైగా ఈసారి కేవలం నెల్లాళ్ల వ్యవధిలో... అంటే జూన్ 24న మొదలై జూలై 25 వరకే ఈ ప్రక్రియ సాగింది. ఇంత తక్కువ వ్యవధిలో ఇన్ని కోట్లమంది అర్హతల్ని తేల్చిపారేయటం ఎలా సాధ్యమైందన్న సంశయాలు చాలామందికొచ్చాయి. ఈ విషయంలో నిందలు పడుతున్నా ఈసీ గంభీర వదనంతో 'మీ దగ్గర ఆధారాలున్నాయా?' అని ఎదురు ప్రశ్నించటం మరిన్ని సంశయాలకు దారి తీసింది. ఇది ఈసీకీ, ఆరోపణలు చేస్తున్న నేతలకూ మధ్య పంచాయతీ కాదు. ఆ ఆరోపణలు అవాస్తమని రుజువు చేస్తే ఈసీ విశ్వసనీయతే పెరుగుతుంది. లేనట్టయితే విపక్షాలు చేసే 'ఓట్ చోరీ' ఆరోపణను జనం నమ్ముతారు. సుప్రీంకోర్టు గురువారం చెప్పింది కూడా ఇదే! తొలగించినవారి పేర్ల ఎదురుగా కారణమేమిటో పేర్కొంటూ జాబితా విడుదల చేయాలనీ, పేరు లేదా ఓటర్ క్రమ సంఖ్య టైప్ చేయగానే వివరాలు కనబడేలా ఆ జాబితా ఉండాలనీ ధర్మాసనం ఆదే శించింది. నిజానికి 'ఓట్ చోరీ' ఆరోపణ రాకముందు అలాంటి సదుపాయం ఉంది. అటు తర్వాత మాయమైందంటే ఏమనుకోవాలి? ఈ వివరాలతో పార్టీలకు జాబితా అందించామన్న ఈసీ వాదనలో పస లేదు. ఓటుహక్కు కోల్పోయినవారు కారణం తెలుసుకోవటానికి పార్టీల చుట్టూ తిరగాలా? జాబితా వెల్లడైతే ఓటర్ల గోప్యత హక్కుకు విఘాతం కలుగుతుందన్న సాకు అర్థరహితం. చనిపోయినవారి, ఆచూకీ లేనివారి హక్కులకై ఈసీకి ఎందుకంత తాపత్రయం? 'సర్' వల్ల ఎలాంటి పర్యవసానాలుంటాయో ఆ సంస్థకు అర్థమైనట్టు లేదు. బిహార్‌లోని 40 లోక్‌సభ స్థానాల్లో ఒక మీడియా సంస్థ తాజా ముసాయిదా ఆధారంగా విశ్లేషించగా దిగ్భ్రాంతి కరమైన అంశాలు వెల్లడయ్యాయి. 2024 లోక్‌సభ ఎన్నికల్లో 24 చోట్ల నెగ్గినవారి మెజారిటీ కన్నా ఇప్పుడు తొలగించిన ఓటర్ల సంఖ్య అధికం! ఉదాహరణకు బెగుసరాయ్‌లో విజేత మెజారిటీ 81,480. కానీ అక్కడ తొలగించిన ఓటర్లు 1,23,178 మంది. షోహర్ స్థానంలో తొలగించిన వారు 1,09,723 అయితే, ఆ ఎన్నికల్లో విజేత మెజారిటీ 29,143! ఏ ఎన్నికల్లోనైనా అధిక ధరలు, నిరుద్యోగం వంటివి చర్చకొస్తాయి. ఈసీ నిర్వాకంతో రాగల బిహార్ ఎన్నికల్లో ఓటర్ల జాబితా తిరకాసే ప్రధాన అంశం కాబోతోంది. ఇది ఎన్డీయే కూటమికి మంచి పరిణామమైతే కాదు.ఓటర్ల జాబితాలో పేరు తొలగించటమంటే పోటీ చేయటానికిగల హక్కును నిరాకరించటం కూడా. ఇది బిహార్‌తో ఆగదు. ఎన్నికలు జరగనున్న కేరళ, పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళ నాడులకు కూడా విస్తరిస్తుంది. ఇంత అస్తవ్యస్తంగా, ఇంత గోప్యంగా ఉండే ప్రక్రియ ద్వారా ఇంతకూ ఈసీ సాధించదల్చుకున్నదేమిటి?

# కాంగ్రెస్‌కు ఇక కాలం చెల్లినట్టే

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పేరుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ప్రజలను నయవంచనకు గురిచేస్తున్నది. ఈ దేశాన్ని, రాష్ట్రాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఏ రోజూ బీసీలకు పెద్దపీట వేయకపోవడమే అందుకు నిదర్శనం. 42 శాతం రిజర్వేషన్ కోర్టులో నిలవదని తెలిసీ ఆర్డినెన్స్ ద్వారా రిజర్వేషన్ అమలుచేస్తామని ప్రకటించటం విడ్డూరం. జస్టిస్ ఈశ్వరయ్య చెప్పినట్టు తమిళనాడు తరహాలో రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ ద్వారా రక్షణ కల్పించినప్పుడే 42 శాతం రిజర్వేషన్ అమలుకు ఆస్కారం ఉంటుంది. బీహార్, మహారాష్ట్రలలో రిజర్వేషన్ల పెంపును ఎన్నికలు జరిగిన తర్వాత, చట్టబద్ధత పూర్తయిన తర్వాత కూడా నిలిపివేయాల్సి వచ్చింది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పుడు ఆ తరహాలో పావులు కదుపుతున్నట్టుగా అర్థమవుతున్నది. బీసీలపై ఎన్ని కుట్రలు చేసినా వాటిని ఛేదించేందుకు బీసీ ప్రజలు సిద్ధంగా ఉన్నారనే విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తుంచుకోవాలి. ఇచ్చిన మాట ప్రకారం బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయకుండా వేరే పార్టీలపై నిందలు వేసేందుకు ప్రయత్నం చేస్తే బీసీల చేతిలో కాంగ్రెస్ పార్టీకి కాలం చెల్లే రోజులు దగ్గరలోనే ఉంటాయి. ఈ విషయాన్ని పార్టీ నాయకులు గుర్తెరిగితే మంచిది.

**బాస్ హనుమంతు నాయుడు,(జోగులాంబ గద్వాల నియోజకవర్గ బీఆర్‌ఎస్ పార్టీ ఇంచార్జి**

**నా తెలంగాణ.. ఆలోచించు!**

తెలంగాణకు రావాల్సిన గోదావరి, కృష్ణా నీళ్లను దోచుకెళ్లేందుకు ఢిల్లీలో ఉన్న బీజేపీ అండతో ఏపీ ప్రభుత్వం బనకచర్ల పేరుతో కుట్రలు చేస్తున్నది. రాష్ట్రంలోని కాంగ్రెస్ ఎం పీలు ఆ కుట్రలను అడ్డుకునేందుకు ఒక్క ప్రయత్నమైనా చేశారా? అంటే లేనే లేదు. అస లు ఏపీ బనకచర్ల కట్టడం లేదంటూ అబద్ధాలు చెబుతూ తెలంగాణకు అన్యాయం తలపెడుతున్నారు. మన హక్కులను కాపాడాల్సిన వారు దోపిడీకి వంతపాడుతుండటం శోచనీయం. గతంలో బీఆర్‌ఎస్ ఎంపీలు తెలంగాణే శ్వాసగా కొట్లాడారు. మన హక్కుల కోసం, మనకు రావాల్సిన నిధుల కోసం పార్లమెంట్ సాక్షిగా రాజీలేని పోరాటం చేశారు. కానీ, నేడు కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు ఎవరి ప్రయోజనం కోసం పదవులను వాడుకుంటున్నారో అంతుచిక్కడం లేదు. ఈ రెండు జాతీయ పార్టీలు.. నువ్వు నాకు రక్ష.. నేను నీకు రక్ష అన్నట్టుగా చెట్టపట్టాలేసుకుని ఒకరినొకరు కాపాడుకుంటూ కాలం గడుపుతున్నాయి తప్ప, ఓట్లేసి ఢిల్లీకి పంపిన మన గురించి, మన కష్టాలు తీర్చే మార్గాల గురించి మాత్రం ఆలోచించడం లేదు. తెలంగాణ హక్కులను పదేండ్లు కాపాడింది, హక్కుల సాధన కోసం పోరాడిందెవరు? ఇప్పుడు మన హక్కులను పరాయి రాష్ట్రాల పాదాల దగ్గర తాకట్టు పెడుతున్నదెవరు? మన హక్కులు మనకు దక్కాలంటే మన గొంతును ఢిల్లీలో బలంగా వినిపించేదెవరో ఇకనైనా తెలుసుకోవాలి.



**నాయిని అనురాగ్‌రెడ్డి**

**తెలంగాణ రక్షణ అందరి బాధ్యత**

తెలంగాణ అంటేనే ఉద్యమానికి కేరాఫ్ అడ్రస్. అరువై ఏండ్ల అవమానాలను భరించిన ఈ గడ్డ ఉద్యమ రథసారథి కేసీఆర్ నాయకత్వంలో స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను సాధించుకున్నది. కానీ, ప్రస్తుతం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఢిల్లీ పాదాల చెంత తాకట్టు పెడుతున్నాడు. ఇంతటి దుస్థితి ఎదుర్కోవాల్సి వస్తుందని ఏ తెలంగాణ పౌరుడూ ఊహించలేదు. సాధించుకున్న తెలంగాణ అభివృద్ధి దిశగా పయనించాలని ప్రజలు కోరుకున్నారు. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా గద్దెనెక్కిందో లేదో తెలంగాణ అభివృద్ధి కుంటుపడింది. అందుకే, యావత్ తెలంగాణ ప్రజా మరో ఉద్యమం చేసేందుకు నడుం బిగుస్తున్నది. కృష్ణార్జునులైన కేటీఆర్, హరీశ్‌లు ఇప్పటికే తెలంగాణకు కమాండర్లుగా నిలుస్తున్నారు. ప్రభుత్వ కుట్రలను, కుయుక్తులను ఎప్పటికప్పుడు విచ్ఛిన్నం చేస్తూనే, ప్రభుత్వం చేసే తప్పులను ఎత్తిచూపుతూ ప్రజలకు చేదోడు వాదోడుగా నిలుస్తున్నారు. ఈ ఇద్దరు నాయకులకు యావత్ తెలంగాణ సమాజం అండగా నిలబడాల్సిన అవసరం ఎంతైనా ఉన్నది. తెలంగాణను రక్షించే బాధ్యత మనందరిది.

**నరేశ్ మైనాల, (కేటీఆర్ సేన, వరంగల్ జిల్లా అధ్యక్షుడు)**

**బహుజన బతుకమ్మ సమాలోచనకు ఆహ్వానం**

తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమ పతాకగా 2010 బాటలో బతుకమ్మగా ప్రారంభమైన 'బహుజన బతుకమ్మ' నవ తెలంగాణ నిర్మాణం లక్ష్యంగా సాగి 2025, ఆగస్టు 17 నాటికి 15 ఏండ్లు పూర్తిచేసుకున్నది. 'ప్రకృతి రక్షణే ప్రజల రక్షణ-ప్రకృతి విధ్వంసమే ప్రజలపై యుద్ధం' అనే అంశంపై బహుజన బతుకమ్మ కార్యక్రమాలు నిర్వహిస్తున్నది. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య ప్రధాన భాగస్వామ్యంతో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రతినిధులు, ప్రజాస్వామిక వాదులు, శ్రేయోభిలాషులందరు హాజరుకానున్నారు. బాగ్‌లింగంపల్లి అరుణోదయ కార్యాలయం ముందుగల హాలులో ఆగస్టు 17, ఆదివారం రోజున ఉదయం 10 గంటల నుంచి జరిగే ఈ సమాలోచనల సమావేశానికి సకాలంలో వచ్చి నిర్మాణాత్మక సూచనలు, సలహాలు ఇవ్వవలసిందిగా అందరినీ ఆహ్వానిస్తున్నాం.

# భారతదేశ సుపరిపాలన ప్రదాత వాజపేయ

భారతదేశ రాజకీయాలలో నూతన అధ్యాయాన్ని ప్రారంభించిన వ్యక్తిగా పార్టీలకు అతీతంగా ప్రశంసించే, అతి తక్కువ వ్యక్తులలో మాజీ ప్రధాని వాజ్‌పేయి ముందు వరుసలో ఉంటారు. దేశ ప్రధానుల్లో ఈయనకు ప్రత్యేక గుర్తింపు ఉంది. అత్యుత్తమ ప్రధానుల్లో ఒకరిగా ఆయన గుర్తింపు పొందారు. భారతదేశానికి సుపరిపాలన, పరిపాలనలో ఖచ్చితత్వం, జవాబుదారితనాన్ని, ఈ గవర్నెన్స్ విధానాన్ని, ప్రజలకు పరిచయం చేసిన నిస్వార్థ రాజకీయ నాయకుడు.

**సినిమాల్లో వివిధ జానర్లు..**

విద్యార్థి దశ నుంచే హిందుత్వం, భారతీయ సాంప్రదాయాల పట్ల అపార గౌరవం ఉన్న ఆయన 12 ఏళ్ల వయసులోనే ఆర్ఎస్ఎస్ భావాలకు ఆకర్షితుడయ్యి బీజేపీకి పూర్వం ఉన్న భారతీయ జనసంఘ్‌లో గణనీయమైన, బహుముఖ పాత్ర పోషించారు. తన వాక్చాతుర్యంతో పార్టీ విధానాలను ప్రజలలోకి తీసుకెళ్లడంలో సఫలీకృతుడయ్యాడు. అంతేకాక, సమగ్ర మానవతావాదం, సాంస్కృతిక జాతీయవాదంతో సహా, జనసంఘ్ విధానాలు, భావజాలాన్ని వాగ్ధాటితో సమర్థించారు.

ఈ తీర్పు కోదండరాం రాజకీయ జీవితానికి ఎదురుదెబ్బ!

జనతా ప్రభుత్వం ఏర్పాటులో కీలక పాత్ర

భారత దేశంలో ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రకటించిన ఎమర్జెన్సీ సమయంలో ఈయన ప్రభుత్వాన్ని బహిరంగంగా విమర్శించకపోయినా, ఆయన సామర్థ్యం తెలిసిన ప్రభుత్వం ఆయనను జైలులో నిర్బంధించింది. ఆయన మితవాదైనప్పటికీ బలమైన ప్రత్యర్థిగా చూశారు. ఎమర్జెన్సీని రద్దు చేసిన తర్వాత, ప్రతిపక్ష పార్టీలన్నింటినీ ఏకం చేసి మురార్జీ దేశాయ్ గారి నేతృత్వంలో కాంగ్రెసేతర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడంలో కీలక పాత్ర పోషించారు. అలాగే అన్ని పార్టీలను కలిపి జనతా పార్టీని ఏర్పాటు చేయడంలో ఆయన ముఖ్యమైన పాత్ర పోషించారు. సానుకూల జాతీయవాద భావజాలం ప్రభావంతో భారతీయ జనతాపార్టీ 1995లో బలమైన పార్టీగా అవతరించింది. 1996 సార్వత్రిక ఎన్నికలలో లోక్‌సభలో అత్యధిక స్థానాలు గెలుచుకుంది. వాజపేయి భారత 10వ ప్రధానమంత్రి అయ్యారు. వాజపేయి 1996 నుండి 2004 ల మధ్య మూడు పర్యాయాలు ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించారు.



చేప పిల్లల పంపిణీ జరిగేనా?

ప్రధానమంత్రిగా వ్యూహాత్మక చర్యలతో..

ఈయన ప్రధానమంత్రిగా బాధ్యతలు నిర్వహించిన కాలంలో రవాణా సౌకర్యాల ప్రాధాన్యతను గుర్తించి ప్రధాన నగరాలను అనుసంధానించే గోల్డెన్ క్వాడ్రిలేటరల్ హైవే ప్రాజెక్టును, గ్రామీణ రోడ్లను మెరుగుపరిచే ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజనను ప్రారంభించారు. అలాగే, సమాచార వ్యవస్థలో విప్లవాత్మకమైన మార్పు తీసుకొచ్చారు. ఎందుకంటే, ప్రభుత్వ రంగంలోనే ఉన్న టెలికామ్ రంగాన్ని ప్రైవేట్ కంపెనీలకు చెందిన వ్యక్తులకు కూడా అనుమతి ఇవ్వడం ద్వారా నేడు కాల్ రేట్లు తగ్గాయి. ఇవాళ ప్రపంచంలో అత్యధికంగా డిజిటల్ మీడియాని వాడే వ్యక్తులు భారతదేశంలో ఉన్నారంటే అది ఆయన వేసిన బీజమే.. ముఖ్యంగా ఈయన విదేశాంగ విధానం ముఖ్యమైనది. ఎందుకంటే, అది ఆచరణాత్మకతను ధైర్యమైన వ్యూహాత్మక చర్యలతో భారతదేశాన్ని ప్రపంచ వేదికపై మరింత ప్రముఖంగా నిలిపింది. 1974లో తొలిసారిగా 'ప్రోఖ్రాన్-%×%' అణుపరీక్ష జరిపిన భారతదేశం, మళ్లీ 24 సంవత్సరాల తరువాత, 1998 మే నెలలో భారతదేశం రాజస్థాన్‌లోని ఎడారిలో ఐదు భూగర్భ అణు పరీక్షలను నిర్వహించింది. ఈ పరీక్షను 'ప్రోఖ్రాన్-గా వ్యవహరిస్తారు. వాజపేయి ప్రభుత్వం యేర్పడిన నెలరోజులలోనే ఈ పరీక్షలు జరిగినవి. ఇది భారతదేశ వ్యూహాత్మక స్వాతంత్ర్యాన్ని బలోపేతం చేసింది.

భారత్.. డీ గ్లోబలైజేషన్‌కు పోవాల్సిందేనా?

ఆర్థిక దౌత్యం వలన..

అమెరికా, ఇతర దేశాల నుండి ప్రారంభ ఆంక్షలు ఉన్నప్పటికీ, వాజ్‌పేయి దౌత్యపరంగా సంబంధాలను తిరిగి ప్రారంభించి త్వరగా సాధారణీకరించగలిగారు. పాకిస్తాన్‌తో భద్రత, శాంతి ప్రయత్నాలను సమతుల్యం చేయాలని భావించి, శాంతి కోసం పూర్తిస్థాయి దౌత్యచర్యలు ప్రారంభించారు. దీని ఫలితంగా ఢిల్లీ-లాహోర్ బస్సును 1999 ఫిబ్రవరిలో ప్రారంభించారు. అటల్ బిహారీ వాజ్‌పేయి గారి ఆర్థిక దౌత్యం వల్ల భారతదేశం పెరుగుతున్న ఆర్థిక సంస్కరణలను విదేశాంగ విధానంతో అనుసంధానించింది, విదేశీ పెట్టుబడులను ఆకర్షించింది. ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో భారతదేశాన్ని మరింతగా అనుసంధానించింది. విదేశాలలో భారతదేశం యొక్క ఇమేజ్‌లో భాగంగా సాఫ్ట్‌వేర్ ఎగుమతులను ప్రోత్సహించింది. వాజ్‌పేయి తరచుగా తన రాజకీయ ప్రసంగాలను కవితలతో జోడించేవారు. ఇందులో అతి ప్రధానమైనది, ఈరోజు భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఉపయోగించే 'సబ్ కా సాథ్-సబ్ కా వికాస్' అనే నినాదాన్ని విస్తృతంగా ప్రచారం చేసినటువంటి మొట్టమొదటి వ్యక్తి వాజ్‌పేయి. భారతదేశ స్థితి స్థాపకత ప్రకటన, తన ప్రసంగాల ద్వారా భారతీయులలో దేశభక్తిని, దేశం పట్ల ప్రేమను పెంపొందించడంలో ప్రముఖ పాత్ర పోషించారు. భారత రాజకీయాల్లో ఒక నూతన అధ్యయనం ప్రారంభించినటువంటి మహనీయమైన వ్యక్తిగా పార్టీలకు అతీతంగా ఆయనను గౌరవించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## కుమ్మరి లోవ తపోవనంలో జన్మాష్టమి వేడుకలు...



అక్షర విజేత : కోటనందూరు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కుమ్మరిలోవ తపోవనంలో జన్మాష్టమి వేడుకలు నయనానందకరం చేసాయి.తపోవనం పీఠాధిపతి శ్రీ సచ్చిదానంద సరస్వతి స్వామీజీ ఆధ్వర్యంలో వేదపండితులు శాస్త్రోక్తంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు.ఇక్కడ జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్ యనమల దివ్య గోపీనాథ్ దంపతులు విచ్చేసారు.వేద ఘోష నడుమ స్వామీజీ పర్యవేక్షణలో పూజాకార్యక్రమాల్లో యనమల దివ్య గోపీనాథ్ దంపతులతో పాటు సీనియర్ నేత యనమల రాజేష్, మున్సిపల్ చైర్ పర్సన్ నార్ల భువన సుందరి, టౌన్ టీడీపీ అధ్యక్షురాలు కుసుమంచి శోభారాణి, కౌన్సిలర్ కర్రి శ్రీదేవి,పూడి సత్యవేణి పాల్గొన్నారు.అనంతరం గోపీనాథ్ దివ్య దంపతులు శాస్త్రోక్తంగా గోపూజ చేసారు.అనంతరం జరిగిన ఉట్టి మహోత్సవం,చిన్నారుల కోలాట ప్రదర్శనలు అలరించాయి.

## కాకాని పూజిత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ నేతలు..

### 3వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కలరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం.



అక్షర విజేత : నెల్లూరు బ్యూరో : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కాకాణి పూజిత రెడ్డిని మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా ఆమె యొక్క స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేయడం మరియు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మూడవ డివిజన్ వైయస్ఆర్సీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాకాని పూజితమ్మ తండ్రిబాటలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే గొప్ప ఆశయ సాధకురాలని అదేవిధంగా ఆమెకు మున్ముందు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆమెకు తమ యొక్క సహాయ, సహకారాలు అన్నివేళలా ఉంటాయని తండ్రికి తగ్గ తనయురాలికి పార్టీ అధినేత ఇచ్చిన సముచిత స్థానాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ స్వాగతిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బొమ్మ వరం ఎంపీటీసీ కొండారెడ్డి, వైసీపీ నాయకులు దశరధరామిరెడ్డి,హరి, రామచంద్రారెడ్డి మరియు పలువురు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## కుటమి ప్రభుత్వంపై కృతజ్ఞతాభావం చూపుతూ అన్నదాతలు సంబరాలు...



అక్షర విజేత : కోటనందూరు: కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం వ్యవసాయాన్ని లాభసాటి చేయడంతో పాటు రైతన్నకు ఆర్థిక దన్ను కల్పించే లక్ష్యంతో కూటమి ప్రభుత్వం పని చేస్తుందని ప్రభుత్వ విప్ యనమల దివ్య అన్నారు.అన్నదాత సుఖీ భవ పీఎం కిసాన్ తొలివిడత నిధులు రైతాంగం ఖాతా లో జమ అయిన వేళ రైతు సంబరపడ్డాడు.అందుచేతనే కూటమి ప్రభుత్వంపై కృతజ్ఞతాభావం చూపుతూ అన్నదాతలు సంబరాలు జరిపి ప్రభుత్వాధినేలకు ధన్యవాదాలు తెలుపుతున్నారు.ఇందులో భాగంగా ఇవాళ తుని నియోజకవర్గ రైతు బిడ్డలు విజయోత్సవాలను తలపించే రీతిలోసంబరాలు జరుపుకున్నారు.మండలటీడీపీ అధ్యక్షుడు చింతంనీడి అబ్బాయి అధ్యక్షతన ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు.సీనియర్ నేత యనమల రాజేష్ తో కలిసి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే యనమల దివ్య ట్రాక్టర్ ర్యాలీకి పచ్చ జెండా ఊపి ప్రారంభించారు.జాతీయ రహదారి వెంబడి గుండా కొనసాగింది.ఈసందర్భంగా ఎమ్మెల్యే యనమల దివ్య మాట్లాడుతూ వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహిస్తామని ఇదే సమయంలో రైతులు పంటల సాగులో యాంత్రీకరణను అలవర్చుకోవాలని కోరారు.ఈకార్యక్రమంలో సీనియర్ నేతలు సుర్ల లోవరాజు, మోతుకూరి వెంకటేష్ అంకంరెడ్డి రమేష్,గొర్లి అచ్చియ్యనాయుడు, దంతులూరి చిరంజీవి రాజు, కోడా వెంకటరమణ,కొయ్యా కేశవ్, పోలిశెట్టి రామలింగేశ్వర రావు,కొయ్యా సూరిబాబు,సుర్ల బోదయ్య మంతిన గంగాధర్ పోతల రాంబాబు,జక్కాన రాము నాయుడు, అంకంరెడ్డి బుల్లి బాబు తదితరులు పాల్గొన్నారు.

## మాతృవియోగంతో బాధపడుతున్న కోటనందూరు సర్పంచ్ భర్తను పరామర్శించిన పలువురు నాయకులు



అక్షర విజేత : కోటనందూరు. కాకినాడ జిల్లా తుని నియోజకవర్గం కోటనందూరు మండలం మాతృ వియోగం తో బాధపడుతున్న కోటనందూరు సర్పంచ్ భర్త గరిసింగు దొరబాబును తుని నియోజకవర్గంలో ఉన్న వైసీపీ నాయకులు పరామర్శించారు. దొరబాబు తల్లి మరిణమ్మ ఇటీవల మరణించడంతో శనివారం నాడు తుని నియోజకవర్గ వైసిపి ఎస్సీ సెల్ అధ్యక్షుడు లంక కృపానందం, ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తంచేసి మరిణమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో తొండంగి, కోటనందూరు,తుని, తుని రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షులు దడాల సూరిబాబు, దడాల గంగాధర్, బండి నానిబాబు, కర్రి సత్య జగదీష్, రాయి దాసు, సర్పంచ్ లు జగటాల వీరబాబు, రాయి మేరీ అవినాష్, ఎంపిటిసి కొత్తపల్లి మాణిక్యాలరావు, కో ఆప్షన్ సభ్యులు జగటాల కోట సత్తిబాబు, కురందాసు రాము తదితరులు పాల్గొన్నారు. దొరబాబును కోటనందూరు సిబిఎం చర్చ్ ప్రెసిడెంట్ నందిక సురేష్ కుమార్ బాబు, సెక్రటరీ అల్లు అప్పలకొండ, ట్రెజరర్ కొరుప్రోలు లోవరాజు, ఫీల్డ్ కౌన్సిల్ సెక్రెటరీ ఎన్ జాన్ విక్టర్, గంటేడ ఏసురత్నం, నందిక రాము, నందిక చిన్న సత్యనారాయణ మరియు సంఘ పెద్దలు తదితరులు పరామర్శించారు.

## పేట శ్రీకృష్ణ వీధిలో శ్రీ కృష్ణాలయంలో టిడిపి నేతల ప్రత్యేక పూజలు




అక్షర విజేత : నక్కపల్లి, పాయకరావుపేట : శ్రీకృష్ణ జన్మదిన వేడుకల (శ్రీ కృష్ణాష్టమి) సందర్భంగా పట్టణ టిడిపి నాయకులు పలువురు పట్టణంలోని కృష్ణ వీధిలో గల శ్రీకృష్ణాలయంలో కొలువైన గోపాలుడు, హృషీకేశుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా పట్టణ టిడిపి నాయకులు టీడీపీ సీనియర్ నాయకులు,తుని అసెంబ్లీ నియోజకవర్గం పెద్దిరెడ్డి చిట్టిబాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆలయంలో కొలువైన దేవదేవుడు గోవిందుడు,శ్రీకృష్ణ జనార్ధనుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న టిడిపి సీనియర్ నాయకులు చింతకాయల రాంబాబు,పల్లా విలియం కేరి,పెద్దిరెడ్డి శ్రీను, జూరెడ్డి ప్రసాద్,దువ్వ శ్రీనివాస్, సహా ఆ పార్టీ నాయకులు నమ్మి శ్రీను,ములుకుర్తి నాగేశ్వరావు,రాజు, నమ్మి గోపి,యాదవ్ యూత్ సభ్యులు పలువురు ఆ దేవదేవుడు ఆబాల గోపాలుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.

# బ్యాలెట్ పేపర్ వర్సెస్ ఈవీఎంలు

(సి.హెచ్.ప్రతాప్)

అక్షర విజేత : భారతదేశంలో 2004 నుండి పార్లమెంట్, అసెంబ్లీ ఎన్నికలు పూర్తిగా ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎంల) ద్వారా జరుగుతున్నాయి. ఈ మార్పు వెనుక ఉద్దేశ్యం %-% వేగవంతమైన లెక్కింపు, మానవ తప్పిదాల తగ్గింపు, విస్తారమైన ఎన్నికలను తక్కువ సిబ్బందితో సులభంగా నిర్వహించేసౌలభ్యం. ఎన్నికల సంఘం ఈవీఎంలను పూర్తిగా సురక్షితమని, హ్యాకింగ్ లేదా బయటి జోక్యం అసాధ్యమని స్పష్టం చేస్తోంది. ఇవింటర్నెట్‌కుఅనుసంధానమవ్వవని, ప్రతి యంత్రం పార్టీల ప్రతినిధుల సమక్షంలో ముందస్తుగా పరీక్షించబడుతుందని చెబుతోంది. పేపర్ బ్యాలెట్ పద్ధతికి తిరిగి వెళ్లడం సమయం, ఖర్చు, శ్రమ పెంచుతుందని, ఇది ప్రజాస్వామ్య ప్రగతికి వెనుకడుగు అవుతుందని ఎన్నికల సంఘం భావిస్తోంది.అయితే, విపక్షాల వాదన వేరే దిశలో ఉంది. కాంగ్రెస్, బి ఆర్ ఎస్, బి ఎస్ పి వంటి అనేక పార్టీలు ప్రజల్లో ఈవీఎంలపై అపనమ్మకం పెరుగుతోందని, ఎన్నికల ప్రక్రియపై విశ్వాసం దెబ్బతింటోందని వాదిస్తున్నాయి. మధ్యప్రదేశ్, హర్యాణా ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్లలో కాంగ్రెస్ ఆధిక్యం సాధించగా, ఈవీఎంల లెక్కింపులో బిజెపి గెలవడం వంటి ఉదాహరణలు ఈ అనుమానాలకు బలాన్నిస్తున్నాయి. బి ఆర్ ఎస్ బహిరంగంగా పేపర్ బ్యాలెట్ పద్ధతిని తిరిగి అమలు చేయాలని కోరగా, %దీస్గా% అధినేత్రి మయావతి వివిపాట్ చీట్ల లెక్కింపును గణనీయంగా పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల ఢిల్లీలో రాహుల్ గాంధీ సహా అనేక విపక్ష నేతలు ఎన్నికల సంఘంపై నిరసన వ్యక్తం చేసి, ఓటరు జాబితాల లోపాలు, ఈవీఎంల విశ్వసనీయతపై ఆందోళనలు వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ నేరుగా ఎన్నికల సంఘంపై ప్రశ్నలు లేవనెత్తి, ఈవీఎంల పారదర్శకతపై బహిరంగంగా వాదన సాగించారు. మాజీ హర్యాణా ముఖ్యమంత్రి భూపేంద్ర సింగ్ హూఢా కూడా ఈవీఎంల ప్రక్రియపై భాజపా ప్రభావం ఉందని తీవ్ర




విమర్శలు చేశారు.ఇక ఇటీవల మహారాష్ట్ర ఎన్నికల్లో కొన్ని నియోజకవర్గాల్లో ఈవీఎంల బ్యాటరీ సమస్యలపై ఆరోపణలు వచ్చాయి. అయితే, ఎన్నికల సంఘం వాటిని సరిగా పరిష్కరించలేదన్న అభిప్రాయం విపక్షాల్లో గట్టిగా వినిపిస్తోంది. ఈవీఎంల హ్యాకింగ్ అంశంపై అనేకసార్లు ప్రశ్నలు లేవనెత్తినా, ఎన్నికల సంఘం ఇచ్చిన సమాధానాలు ఇప్పటివరకు పూర్తి స్థాయిలో అనుమానాలను తొలగించలేకపోయాయి.ఈవీఎంలకు మద్దతు ఇచ్చేవారు, ఇవి ఎన్నికల నిర్వహణలో సమూలమైన మార్పును తీసుకువచ్చాయని వాదిస్తారు. ఓటింగ్ ముగిసిన కొన్ని గంటల్లోనే ఫలితాలు ప్రకటించే వీలును కల్పించాయి. లెక్కింపులో ముద్రల పొరపాట్లు, చీట్ల మార్పులు వంటి మానవ తప్పిదాలు తగ్గాయి. భారీ సంఖ్యలో ఓట్లను తక్కువ సిబ్బందితో లెక్కించవచ్చు. పేపర్ ముద్రణ, రవాణా, భద్రత వంటి అదనపు ఖర్చులు తగ్గుతాయి. అలాగే, వివిపాట్ పద్ధతి ద్వారా ఓటరు వేసిన ఓటుకు భౌతిక సాక్ష్యం లభించడం ఓటరుకు మరింత భరోసానిస్తుంది.కానీ విపక్షాల దృష్టిలో, ఈవీఎంలకు కొన్ని మౌలిక లోపాలు ఉన్నాయని భావిస్తున్నారు. సాంకేతిక లోపాల భయం, హ్యాకింగ్ అవకాశంపై అనుమానాలు, సాంకేతిక అవగాహన తక్కువగా ఉన్న ప్రాంతాల్లో ప్రజల్లో కలిగే అపనమ్మకం ఇవన్నీ ఎన్నికల పారదర్శకతను ప్రభావితం చేస్తాయని అంటున్నారు. కొంతమంది నాయకులు పోస్టల్ బ్యాలెట్, ఈవీఎంల ఫలితాల్లో వ్యత్యాసాలు కనబడటం కూడా అనుమానం పెంచుతోందని చెబుతున్నారు.పేపర్ బ్యాలెట్ పద్ధతికి మద్దతు ఇచ్చేవారు, ప్రతి ఓటు కాగితంపై భౌతిక రూపంలో ఉండటం వల్ల ఓటరు నమ్మకం పెరుగుతుందని అంటున్నారు. సాంకేతిక లోపాల సమస్య ఉండదు. అవసరమైతే పునఃలెక్కింపులు సులభంగా చేయవచ్చు. అయితే ఈ పద్ధతికి కూడా లోపాలున్నాయి. లెక్కింపు నెమ్మదిగా సాగుతుంది, భారీ సిబ్బంది అవసరం అవుతుంది. చీట్లు మాయం కావడం, బూత్ క్యాప్చరింగ్, లెక్కింపులో దోపిడీలు జరగడం వంటి మానవ జోక్యం ప్రమాదం ఎక్కువ. ఎన్నికల వ్యయం కూడా గణనీయంగా పెరుగుతుంది.ప్రపంచంలోని అనేక దేశాలు పేపర్ బ్యాలెట్, ఎలక్ట్రానిక్ పద్ధతులను కలిపి వినియోగిస్తున్నాయి. భారతదేశంలో కూడా ప్రజాభిప్రాయం, రాజకీయపక్షాల సమన్వయంతో సమతుల్య మార్గాన్ని అనుసరించవచ్చు. ఉదాహరణకు, అన్ని నియోజకవర్గాల్లో అధిక శాతం వివిపాట్ చీట్ల లెక్కింపును తప్పనిసరి చేయడం, అనుమానం ఉన్న ప్రాంతాల్లో పేపర్ బ్యాలెట్ వినియోగించడం, పోలింగ్ స్టేషన్‌లలో సిసిటివి పర్యవేక్షణను బలోపేతం చేయడం వంటి చర్యలు ఈవీఎంలపై నమ్మకాన్ని పెంచగలవు.ప్రజాస్వామ్యంలో మూల స్తంభం ఓటరులో విశ్వాసం. ఈ విశ్వాసం దెబ్బతింటే సాంకేతిక వేగం, సౌలభ్యం అన్నీ వృథా అవుతాయి. కాబట్టి, ఎన్నికల సంఘం, రాజకీయ పక్షాలు పరస్పర నిందారోపణలు మానుకుని, పారదర్శకత పెంచే విధానాలను అనుసరించాలి. అవసరమైతే మిశ్రమ పద్ధతిని అవలంబించి, ప్రజాస్వామ్యానికి బలం చేకూర్చే మార్గాన్ని ఎంచుకోవాలి. ఈ ప్రక్రియలో ప్రధాన లక్ష్యం ఒక్కటే %-% ప్రతి ఓటరుకూ తన ఓటు విలువ గౌరవింపబడుతోందనే నమ్మకం కలగడం. అదే ప్రజాస్వామ్యపు ప్రాణం, శక్తి.

## వంకవారిగూడెం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు



అక్షర విజేత : జీలుగుమిల్లి : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం వంకవారిగూడెం వేదుల జనార్ధన రావు ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి సం ధర్భంగా. వాల్మీకి విజ్ఞాన కేంద్రం లో శ్రీ కృష్ణ జయంతి వేడుకలో శ్రీ కృష్ణుడు పూజ, బాల కృష్ణుడు, గోపికల వేషాలతో..., శ్రీ కృష్ణుడు పాటలతో గ్రామంలో ఊరేగింపు జరిగింది... అనంతరం.. విద్యా ర్థులకు ఉట్టి కొట్టే సంబరాలు జరిగినాయి. ఉట్టి కొట్టినవాలకు బహుమతులు ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.వంకవారిగూడెం లో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

## పల్నాడు జిల్లా పోలీస్

### డాక్టర్ సర్దార్ గౌతు లచ్చన్న జయంతి సందర్భంగా పోలీసు కార్యాలయం నందు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించిన పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఐపీఎస్



అక్షర విజేత : పల్నాడు జిల్లా ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.... డాక్టర శ్రీ గౌతు లచ్చన్న ది.16.08.1909 వ తేదీన శ్రీకాకుళం జిల్లా, సోంపేట మండలం, బారువా గ్రామంలో జన్మించారు. ఆయన వారి తల్లిదండ్రులకు ఎనిమిదవ సంతానం. వారి తల్లి తండ్రులు ఆశయంతో ఆయనకు విద్యను అందించారు. భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న . లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్,జయంతి ధర్మతేజ, మొదలగు అనేక మంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్లారు. ప్రకాశం పంతులు, బెజవాడ గోపాలరెడ్డి మంత్రివర్గంలో మంత్రి పదవి నిర్వహించిన లచ్చన్న, మద్యపాన నిషేధం విషయంలో ప్రకాశం పంతులు గారితో విభేదించి, అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టి, ప్రకాశం ప్రభుత్వ పతనానికి కారణ భూతుడయ్యారు. తెలుగు వారి రాజకీయ జీవనము లో స్వాతంత్ర్యానికి ముందు,తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న .కేవలం స్కూల్ విద్య కే పరిమితమైనా, ఆచార్య గోగినేని రంగా ప్రథమ అనుచరుడు గా,తెలుగులో మంచి ఉపన్యాసకుడు గా, రాజాజీ ఉపన్యాసాల అనువాదకుడి గా, చరిత్ర ముద్ర వేయించుకున్న బడుగు వర్గ పోరాట జీవి లచ్చన్న గారు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ (పరిపాలన) , ఎ ఆర్ డి ఎస్ పి మహాత్మా గాంధీ రెడ్డి , ఎం టి. ఆర్ ఐ. ఎస్.కృష్ణ ఎ యన్ ఎస్ ఆర్ ఐ యువరాజ్ ,పోలీస్ అధికారులు మరియు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## కాకాని పూజిత రెడ్డికి శుభాకాంక్షలు తెలియజేసిన వైసీపీ నేతలు..

### 3వ డివిజన్ వైసిపి ఇన్చార్జ్ అక్కలరెడ్డి నారాయణరెడ్డి ఆధ్వర్యంలో ఘన సన్మానం.



అక్షర విజేత : నెల్లూరు ఆగస్టు 16 నంది పత్రిక : మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో వైఎస్ఆర్సిపి రాష్ట్ర మహిళా విభాగం వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమితులైన కాకాణి పూజిత రెడ్డిని మూడవ డివిజన్ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మర్యాదపూర్వకంగా ఆమె యొక్క స్వగృహంలో కలిసి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలియజేయడం మరియు ఘనంగా సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మూడవ డివిజన్ వైయస్ఆర్సీపీ ఇంచార్జ్ అక్కల రెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కాకాని పూజితమ్మ తండ్రిబాటలో పార్టీ కోసం కష్టపడి పనిచేసే గొప్ప ఆశయ సాధకురాలని అదేవిధంగా ఆమెకు మున్ముందు ఉన్నత పదవులు అధిరోహించాలని ఆమెకు తమ యొక్క సహాయ, సహకారాలు అన్నివేళలా ఉంటాయని తండ్రికి తగ్గ తనయురాలికి పార్టీ అధినేత ఇచ్చిన సముచిత స్థానాన్ని ప్రతి ఒక్కరూ గౌరవిస్తూ స్వాగతిస్తున్నారని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట బొమ్మ వరం ఎంపీటీసీ కొండారెడ్డి, దశయ్య .హరి. రామచంద్రారెడ్డి పాల్గొన్నారు.

## ఉత్తమ తహసిల్దారుగా సునీల్ కుమార్



అక్షర విజేత పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: విధి నిర్వహణ లో విశిష్ట సేవలు అందించడంతోపాటు రెడ్ క్రాస్ సంస్థకు అమూల్యమైన సేవలు అందించినందుకు తాడేపల్లిగూడెం తహసిల్దార్ సునీల్ కుమార్ ను జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి అభినందించారు. 79 వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలలో భాగంగా భీమవరంలోని కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టర్ నాగరాణి, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి సమక్షంలో రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు తహసిల్దార్ సునీల్ కుమార్ కు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా తాసిల్దార్ కు డిప్యూటీ తాసిల్దార్ కాళీ కృష్ణ, అన్నపూర్ణ కార్యాలయ సిబ్బంది వీఆర్వోలు అభినందనలు తెలియజేశారు.

## పెంటకోట శ్రీకృష్ణాలయాన్ని దర్శించిన టిడిపి నేతలు

### శ్రీకృష్ణాలయంలో శ్రీకృష్ణుని దర్శించిన శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు



అక్షర విజేత : నక్కపల్లి,పాయకరావుపేట : శ్రీ కృష్ణాష్టమి (శ్రీకృష్ణుని జన్మదినం) సందర్భంగా టిడిపి నాయకులు పలువురు మండలంలోని పెంటకోట శ్రీకృష్ణాలయంలో కొలువైన గోవిందుడు, గోపాలుడు, హృషీకేశుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.శ్రీ కృష్ణాష్టమి వేడుకల్లో భాగంగా టిడిపి సీనియర్ నాయకులు, శ్రీరాంపురం పిఎసిఎస్ చైర్మన్ చిక్కాల శ్రీనివాసరావు ఆ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆలయంలో కొలువైన దేవదేవుడు గోవిందుడు,శ్రీకృష్ణ జనార్ధనుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న టిడిపి శ్రేణులు సహా యాదవ్ యూత్ సభ్యులు పలువురు ఆ దేవదేవుడు ఆబాల గోపాలుడు,దేవదేవుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.

## వేంపాడులో ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

### పలు సాంస్కృతి కార్యక్రమాలతో దేవ దేవుడు,గోవిందుడు శ్రీకృష్ణుని ప్రతిమ ఊరేగింపు



అక్షర విజేత : నక్కపల్లి : ఆబాల గోపాలుడు, జగత్ తత్త్వోపదేశకులు, భగవద్గీతా ప్రబోధకులు, చారిత్రిక రాజనీతిజ్ఞులు, దేవదేవుడు శ్రీ కృష్ణుని జన్మదినోత్సవం సందర్భంగా మండలంలోని వేంపాడులో గల యాదవ సామాజిక సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముందుగా భక్త జనాలు ఆ గ్రామంలో గల శ్రీ కృష్ణాలయంలో కొలువైన దేవదేవుడు (గోవిందుడు మాధవుడు,హృషీ కేసుడు) శ్రీకృష్ణుని దర్శించి తరించారు. ఈ కార్యక్రమంలో ఆ గ్రామంలో గల యాదవ సోదరులతో పాటు అన్ని మతాల భక్త జనాలు సహా విద్యార్థులు పలువురు మాధవునిగా కూడా పిలువబడే శ్రీ కృష్ణుడుని పూజించి తరించారు. ఆ తర్వాత శ్రీకృష్ణ జనార్దనుడికి వెన్న,మీగడలు నైవేద్యంగా సమర్పించిన మీదట అశేష భక్త జనాల నడుమ ఆనందోత్సాహాలతో ఉట్టి సంబరాల ప్రక్రియ చేపట్టారు. ఆ గ్రామ యాదవ సామాజిక సంక్షేమ సంఘం సభ్యుల ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తప్పెటగుళ్ళు,తోడపెద్ది ఊరేగింపు, కోలాటం సహా పలు సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కృష్ణ శతక పద్యాలు పఠించి కృష్ణుడి జననంతో పాటు ఆయన లీలలను నృత్య గానాలతో ఆహుతులను అలకరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ కుంచే మధు, అన్ని రాజకీయ పక్షాల ప్రజా ప్రతినిధులు, ఆ గ్రామ యాదవ సామాజిక సంక్షేమ సంఘం సభ్యులు,గ్రామ పెద్దలు సహ విద్యార్థులు పలువురు పాల్గొన్నారు.

## అత్యుత్తమ ప్రధాని వాజ్ పాయ్

### బిజెపి నాయకుల నివాళి



అక్షర విజేత : పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో: మాజీ ప్రధాని దివంగత నేత అటల్ బిహారీ వాజ్పాయ్ పరిపాలనలో దేశం ఎంతో అభివృద్ధి సాధించిందని భారతీయ జనతా పార్టీ పశ్చిమ గోదావరి జిల్లా మీడియా కన్వీనర్ నరిసే సోమేశ్వరరావు అన్నారు. వాజ్ పాయ్ ఏడవ అధ్యాయం సందర్భంగా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో శనివారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. స్వర్ణ పేరుతో జాతీయ రహదారుల నిర్మాణం చేయడం, అను పరీక్షలు నిర్వహించడం ద్వారా దేశభద్ధతలకు చర్యలు తీసుకోవడం, అంత్యోదయ అన్నపూర్ణ పదము ద్వారా 35 కేజీల బియ్యం పంపిణీ చేయడం వంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. దేశానికి వాజ్పాయ్ అందించిన సేవలకు గుర్తింపుగా ప్రధాని నరేంద్ర మోడీ ఆయనకు భారతరత్న ఇచ్చి సత్కరించారు అన్నారు. కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు దువ్వ శ్రీను, గట్టెం మాణిక్యాలరావు, గట్టెం సింధు, కంచుమర్తి నాగేశ్వరరావు, రామగాని సత్యనారాయణ, చిట్యాల రాంబాబు, మారిశెట్టి నరసింహమూర్తి, భీమవరపు వెంకటేశ్వరరావు, ఎన్నింటి వెంకటలక్ష్మి, గోక మహాలక్ష్మి, చెరుకూరి గంగాధర్ రావు, దొంతకుర్తి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## సిఐటియు మండల నూతన కన్వీనర్ గా చిట్టి బొమ్మ కొండలరావు



అక్షర విజేత : జీలుగుమిల్లి: ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల సి ఐ టి యు నూతన కన్వీనర్ గా తిరిగి మూడోసారి ఏకగ్రీవంగా ఆ ఎన్నికయ్యారు అని సిఐటియు ఏలూరు జిల్లా కార్యదర్శి మడిమి దుర్గారావు అన్నారు.శనివారం నాడు ప్రజాసంఘాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెల్లం దుర్గారావు గిరిజన సంఘ ఉపాధ్యక్షుడు , సిఐటియు జిల్లా నాయకురాలు మొడియం నాగమణి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కార్మికులకు తీవ్రమైన ద్రోహం చేస్తుందని కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ తీసుకువచ్చి కార్మికులకు తీవ్రమైన ఇబ్బందులు గురిచేస్తుంది సిఐటియు ఆరవ మండల మహాసభ శనివారం నాడు ఉత్సాహవంతంగా మండల కేంద్రంలో జరిగినది అని ఈ మహాసభలో గత మూడు సంవత్సరములుగా చేసిన పోరాటాలు సమీక్షించి భవిష్యత్ కార్యాచరణ నిర్మించటం జరిగినది రానున్న కాలంలో కార్మికుల సమస్యలపై పోరాటాలు ఎలా చేయాలి? కార్మిక వ్యతిరేక విధానాలను ఎలా తిప్పి కొట్టాలి అనే దానిమీద ప్రధాన చర్చ జరిగినది ఈ మహాసభలో 13 మంది నూతన కమిటీని ఎన్నుకొన్నారు కన్వీనర్ గా మూడోసారి చిట్టి బొమ్మ కొండలరావుని వచ్చిన ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు కో కన్వీనర్లుగా ఉర్ల నాగమణి జక్కుల రాజశేఖర్ షేక్ మస్తాన్ యం మంగ పి రమణ ఎన్నుకున్నారు ఎనిమిది మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు

## పేట శ్రీకృష్ణాలయాన్ని దర్శించిన టిడిపి నేతలు

### శ్రీకృష్ణాలయంలో దేవదేవుడు శ్రీకృష్ణునికి ప్రత్యేక పూజలు చేసిన మండల టిడిపి చీఫ్ చింతలప ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు



అక్షర విజేత : నక్కపల్లి, పాయకరావుపేట : ఆబాల గోపాలుడు, మధుసూదనుడు, హృషీకేశుడు,దేవదేవుడు శ్రీ కృష్ణాష్టమి సందర్భంగా మండల టిడిపి నాయకులు పలువురు పట్టణంలోని కృష్ణ వీధిలో గల శ్రీకృష్ణాలయంలో కొలువైన శ్రీకృష్ణుని దర్శించి తరించారు. శ్రీ కృష్ణ జన్మదినోత్సవ వేడుకల్లో భాగంగా మండల టిడిపి అధ్యక్షులు చింతలప ప్రదీప్, పట్టణ శాఖ అధ్యక్షులు యాళ్ల వరహాలు బాబు ఆ పార్టీ శ్రేణులతో కలిసి శనివారం ఆలయంలో కొలువైన దేవదేవుడు గోవిందుడు,శ్రీకృష్ణ జనార్ధనుడిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట ఉన్న టిడిపి సీనియర్ నాయకులు పెంకె గోవింద, ఆ పార్టీ నాయకులు సహా యాదవ్ యూత్ సభ్యులు పలువురు ఆ దేవదేవుడు ఆబాల గోపాలుడు శ్రీకృష్ణుని దర్శించి తరించారు.

# మంత్రి నారా లోకేష్ తో టిడిపి యువ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి బేటీ

లక్ష్మిరెడ్డికీ యువగలం పాదయాత్ర పుస్తకం అందజేత

పులివెందులలో జడ్పిటిసి ఉప ఎన్నికలు టిడిపి ఘనవిజయం

యువత భవిష్యత్తు మార్గదర్శకం పై లోకేష్ తో చర్చించిన పుత్తా లక్ష్మి రెడ్డి..



కమలాపురం : ఉండవల్లిలోని తన నివాసంలో ఐటీ విద్య శాఖ మంత్రి నారా లోకేష్‌ను మర్యాద పూర్వకంగా కమలాపురం యువ టీడీపీ నాయకులు పుత్తా లక్ష్మిరెడ్డి కలిశారు. అనంతరం యువగళం పాదయాత్ర పై ఒక ప్రత్యేక పుస్తకాన్ని కమలాపురం టిడిపి యువ నాయకునికి ఐటీ విద్యాశాఖ మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా యువత ఎదుగుదలపై, పార్టీ వ్యూహాలపై మరియు జిల్లాలో పార్టీ బలాన్ని మరింతగా పెంచే దిశగా పలు తదితర అంశాలపై చర్చించారు. అలాగే కడప జిల్లాలో ఇటీవల జరిగిన పులివెందుల జడ్పిటిసి ఉప ఎన్నికలలో టీడీపీ అభ్యర్థి ఘన విజయాన్ని సాధించడంపై ఇద్దరూ విశ్లేషణ జరిపారు.ఈ ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి డిపాజిట్ కూడా కోల్పోవడం, ప్రజల్లో మారుతున్న వాతావరణానికి నిదర్శనంగా పేర్కొనబడింది.యువ నాయకులు పుత్తా వ్యాఖ్యానిస్తూ, ఇది కడప జిల్లాలో పార్టీకి లభిస్తున్న విశేష ఆదరణకు నిదర్శనం అన్నారు. యువతలో ఐటి విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ పాదయాత్ర ద్వారా స్ఫూర్తి నింపబడింది ఆయన అన్నారు.

# గండికి భారీ సంఖ్యలో వెళ్లిన భక్తులు

-నడక భక్తుల కోసం దారి పోడవున అన్నదాన శిబిరాలు

వేంపల్లె **ఆగస్టు 16:** శ్రావణ మాస ఉత్సవాల్లో భాగంగా నాల్గవ శనివారం నాడు గండి క్షేత్రానికి భారీ సంఖ్యలో భక్తులు తరలి వెల్లారు. దీంతో గండికి వెళ్లే భక్తుల కొరకు వేంపల్లెలోని రాయచోటి బైపాస్ వద్ద నుండి గండి క్షేత్రం వరకు దారి పోడవున అన్నదాన శిబిరాలను దాతలు పెట్టి గండికి వచ్చే పోయే వారందరికి పిలిచి, పిలిచి అన్నదానం చేశారు. రాయచోటి బైపాస్ లో ఆకు తోట రైతులైన బాబావలి, సయ్యద్ వలి, పఠాన్ టోపి, సిరిగి రెడ్డి ఆంజనేయులు, కమాల్, రామచంద్ర, వేంపల్లెకు చెందిన మహేష్, రామకృష్ణ, బాల



చంద్రారెడ్డి, కల్లూరి శివ, మల్లికార్జున, కారుపురెడ్డిపల్లెకు చెందిన వెంకట సుబ్బారెడ్డి, ప్రోద్దుటూరుకు చెందిన రామ పుల్లయ్య, దాసరి మహేష్, వేంపల్లెకు చెందిన మానవతా సేవా సంస్థ ఛైర్మన్ చక్రపాణిరెడ్డి, శారద పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థులు సలీం, గాలి హరిప్రసాద్ అనే దాతలు భక్తులకు అన్నదానం, అల్పాహారం కార్యక్రమాలు చేపట్టారు. అలాగే గండికి వెళ్లే వారికి తాగునీరు, మజ్జిగ, అరటి పండ్లును పంపిణీ చేశారు. ఉదయం అల్పాహారాన్ని కూడ పెట్టారు. వేంపల్లె మీదుగా కాలినడకన వీరపునాయునిపల్లె, వేముల, పులివెందుల, పెండ్లిమర్రి, మండలాల నుండి చాలా మంది భక్తులు కాలినడకన గండికి వెళ్లి శ్రీవీరాంజనీయ స్వామిని దర్శించుకున్నారు. నాల్గవ వారంలో గండికి ఎక్కువ సంఖ్యలో తరలి రావడంతో వేంపల్లె కూడ భక్తులతో కిటకిటాడింది. తెల్లవారుజామున నుండే ఎక్కువగా మహిళాలు కాలినడక గండికి తరలి వెల్లారు. అయా ప్రాంతాల్లో పోలీసులు బందోబస్తు నిర్వహించి కాలినడకన వెళ్లే వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టారు.

## శ్రీ పాలకొండ రాయ స్వామి సన్నిధిలో 4వ వారం శ్రావణమాస మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం

శ్రీ భద్రాద్రి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ చైర్మన్ వేటూరి రామచంద్రారెడ్డి



కడప**ఆగస్టు 16:** శ్రావణమాస మహోత్సవ సందర్భంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరుడు శేషశైలా వాసుడు ఆ శేషాచలం పర్వతావలిలో తొలి గడప కడప నగర పరిధిలో సాక్షాత్తుగా ఏడుకొండలవాడే శ్రీ పాలకొండరాయుని గా వెలసి పుణ్యక్షేత్రంలో భక్తాదులకు అన్నప్రసాదం ను శ్రీ భద్రాద్రి దేవాలయం చారిటబుల్ ట్రస్ట్ పౌండర్ చైర్మన్ ఏటూరు రామచంద్రారెడ్డి వితరణ చేశారు. ఈ అన్నప్రసాద కార్యక్రమానికి రిమ్స్ ఎఫ్ ఐ సుభాష్ చంద్రబోస్ పాల్గొన్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ శ్రీ పాలకొండరాయుని క్షేత్రంలో శ్రావణ మాస మహోత్సవం ఆఖరి శనివారం వైభవంగా జరిగిందన్నారు. ఈ శ్రావణమాసం నాలుగు శనివారాలలో అన్న ప్రసాద వితరణ పాల్గొన్న భక్తులందరూ శుభకరమైన శ్రావణమాసంలో శ్రీ పాలకొండ స్వామిని దర్శించుకుని అన్న ప్రసాదంలో భక్తాదులందరు పాల్గొన్నారు.



# ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు



కడప **ఆగస్టు 16:** కడప నగరంలోని శ్రీ కృష్ణుని ఆలయాలలో భక్తిశ్రద్ధలతో శ్రీ కృష్ణాష్టమి వేడుకలను ఆలయ శాశ్వత ధర్మకర్తలు డాక్టర్ నాగన్న, డాక్టర్ ఉపేంద్ర, డాక్టర్ జ్యోతి నీరజ, ఆలయ కార్యదర్శి జయ శంకరయ్య లా శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెల్లవారుజాము నుంచి భక్తులు స్వామిని విశేష అలంకారంలో దర్శించుకునేందుకు బారులు తీరారు. నిర్వాహకులు వారికి సులభంగా దర్శనం అయ్యేందుకు ఏర్పాట్లు చేశారు. కడప నగర శివార్లలోని ఊటుకూరువద్దగల శ్రీ వేణుగోపాలస్వామి ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు మూలమూర్తికి విశేష అభిషేకాలు, అనంతరం కనుల పండువగా అలంకారం చేశారు. పూజల్లో భాగంగా ఉదయం 6.30 గంటలకు విశేష పంచామృతాభిషేకం, 7.30 గంటలకు స్వామి వారికి నివేదన, మహా మంగళహారతి కార్యక్రమాన్ని చేపట్టారు. ఉదయం 10.30 గంటల నుంచి శ్రీ రుక్మిణి, సత్యభామ సమేత శ్రీ వేణుగోపాలస్వామి వార్ల కల్యాణోత్సవాన్ని అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. కల్యాణ



అనంతరం హాజరైన భక్తులకు పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. విశేష పూజోత్సవాలు కొనసాగాయి. ఆలయ నిర్వాహక కమిటీ, భక్తుల ఆధ్వర్యంలో సాయంత్రం 5.30 గంటల నుంచి భక్తజనుల సమక్షంలో గ్రామోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో నగరానికి చెందిన భక్తులతోపాటు పరిసర గ్రామాలకుచెందిన భక్తజనం పెద్ద ఎత్తున తరలివచ్చి పూజల్లో పాల్గొన్నారు.

## గండి శ్రీ ఆంజనేయస్వామి దర్శనానికి పాదయాత్ర



కమలాపురం **ఆగస్టు 16:** మండల పరిధిలోని పెద్ద చెప్పలి గ్రామానికి చెందిన జనసేన నాయకులు. నాలుగవ శ్రావణ శనివారం సందర్భంగా గండి శ్రీ వీరాంజనేయ స్వామి దర్శనానికి ఏఎంసి డైరెక్టర్ మొటిమేర రామ్ సిద్దు ఆధ్వర్యంలో శనివారం ఉదయం పాదయాత్రగా వెళ్లారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రావణ మాసాలలో శ్రీ గండి వీరాంజనేయ స్వామిని దర్శించుకోవడం ఎంతో పుణ్య కార్యక్రమం అన్నారు ఈ గండి క్షేత్రానికి కి ఎంతో చరిత్ర ఉందని శ్రీరామచంద్రుడు సీతమ్మ కోసం వెళ్లి తిరిగి వస్తున్న సందర్భంలో గండి క్షేత్రంలో రాత్రి బస చేశారని ఆ సందర్భంలో శ్రీరామచంద్రుడు తన వద్ద ఉన్న బాణముతో సీతమ్మ జాడ కనిపెట్టడంలో సహకరించిన ఆంజనేయ స్వామిని రూపాని తెల్లవారే లోపు మొలిచారని చరిత్ర చెబుతుందన్నారు అనంతరం వీరాంజనేయ స్వామిని దర్శించుకున్న ఓ శిల్పి ఆయన చిటికెన వేలు లేకున్నా ఉండడంతో చిటికెన వేలు ములిచేందుకు మొలతో కొట్టగా రక్తం కారిందన్న విషయాన్ని కూడా చరిత్ర చెబుతుందన్నారు అంతటి చరిత్ర కలిగిన ఈ గండి ఆలయంలో ఆంజనేయస్వామి దర్శనానికి వెళు తున్నామన్నారు ఈ శ్రావణ మాసాలు వీరాంజనేయ స్వామికి భక్తిశ్రద్ధలతో ఆ స్వామివారి దర్శనానికి పాదయాత్రగా వెళ్లడం మా అదృష్టంగా భావిస్తున్నామన్నారు అదేవిధంగా ఏపీ డిప్యూటీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పుట్టినరోజు సెప్టెంబర్ రెండో తేదీన నిర్వహిస్తున్నామని ఈ శ్రావణ మాసాల నుంచి డిప్యూటీ సీఎం మంచి ఆయురారోగ్యాలతో ఉండాలని భవిష్యత్తులో మరిన్ని పదవులు అవరోదించాలని ఆయన కుటుంబ సభ్యులు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని గండి వీరాంజనేయ స్వామిని ప్రార్థించుకుంటామన్నారు ఈ కార్యక్రమంలో . జన సైనికులు కుమార్ రెడ్డి. ప్రతాప్ రెడ్డి. సురేంద్ర. అసిఫ్ సిసింద్రీ. సుమన్. తేజ. తదితరులు పాల్గొన్నారు

ఫోటో..

గండి క్షేత్రానికి పాదయాత్రగా వెళుతున్న జనసైనికులు

# సంఘ్'.. సవర్కర్ కు రాజ్య మర్యాద.... మోడీ దేశద్రోహం

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి

పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజం



కడప **ఆగస్టు 16:** పంద్రాగస్టు రోజున స్వాతంత్ర్య దినోత్సవం లో ఎర్రకోటపై జాతీయ జెండాను ఆవిష్కరించి రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ను ప్రశంసించిన ప్రధాని నరేంద్ర మోడీ దేశద్రోహానికి పాల్పడ్డారని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ ధ్వజమెత్తారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతేకాకుండా నరేంద్ర మోడీ ప్రభుత్వం లోని పెట్రోలియం మంత్రిత్వ శాఖ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపే పోస్టర్ లో జాతిపిత మహాత్మా గాంధీ, స్వాతంత్ర సమర యోధులు సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ లతో పాటు ఆర్ఎస్ఎస్ కు చెందిన సవర్కర్ కు అత్యున్నత స్థానం కల్పిస్తూ ఫోటో ప్రచురించడాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. స్వాతంత్ర పోరాటంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ బ్రిటిష్ పాలకుల పక్షాన నిలబడి దేశద్రోహానికి పాల్పడినట్లు ఆరోపించారు. జాతీయ పతాకాన్ని, రాజ్యాంగాన్ని తీవ్రంగా వ్యతిరేకించిన సంస్థగా ఆర్ఎస్ఎస్ పై దేశద్రోహం ముద్ర ఉందన్నారు. అలాంటి ఆర్ఎస్ఎస్ ను ఎర్రకోట ప్రసంగంలో నరేంద్ర మోడీ ప్రశంసిస్తూ దేశం కోసం ఎన్నో త్యాగాలు చేసినట్లు అబద్ధాలు చెప్పడాన్ని తప్పు పట్టారు. సదరు మంత్రిత్వ శాఖ విడుదల చేసిన పోస్టర్లో మహాత్మా గాంధీ కంటే పై స్థాయిలో సవర్కర్ ఫోటోను ప్రచురించి స్వాతంత్ర్య దినోత్సవాన్ని అవహేళన చేశారని ఆరోపించారు. మహాత్మా గాంధీ నీ హత్య చేసిన గూడ్స్ ముఠాలో సవర్కర్ పాత్ర కూడా ఉన్నట్లు అప్పట్లో ఆరోపణలు ఉన్నాయన్నారు. కేవలం హిందూ మత అజెండాతో దేశాన్ని సర్వనాశనం చేస్తున్న కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానికి ఆర్ఎస్ఎస్ విధానకర్తగా అనే వాస్తవం బహిరంగ రహస్యమన్నారు. మోడీ ప్రసంగంలో ముస్లింలను రోహింగ్యాలంటూ మత విద్వేష ప్రసంగం చేశారని విమర్శించారు. గత పదకొండేళ్ల కాలంలో కేవలం మత విద్వేషంతోనే మోడీ పాలన సాగించాడని ఆరోపించారు. ప్రస్తుతం మూడు సార్లు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ఓట్ల దొంగ గా ప్రజల అవమానాలు ఎదుర్కొంటున్నాడన్నారు. ఎర్రకోట నుండి ప్రశంసంగిస్తూ జాతి వ్యతిరేక శక్తులైన ఆర్ఎస్ఎస్ ను ప్రశంసించడం సవర్కర్కు అధికారికంగా చోటు కల్పించడం వంటి దేశద్రోహం, మత విద్వేషానికి మోడీ పాల్పడ్డాడని విమర్శించారు. భరతజాతికి దేశ సర్వమాధికారానికి బద్ధ శత్రువైన ఆర్ఎస్ఎస్ కు అనుకూలంగా మాట్లాడటం సిగ్గుచేటన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆరంభించిన "ఓట్ల దొంగ" – "గద్దె దిగు" ఉద్యమం ద్వారా నరేంద్ర మోడీ ప్రభుత్వానికి నూకలు చెల్లినట్లు తెలిపారు. ఫలితంగా నరేంద్ర మోడీ, హెూం మంత్రి అమిత్ షా, భారతీయ జనతా పార్టీ, ఆర్ఎస్ఎస్ లకు ప్రజాకోర్టులో పరాభవం తప్పదని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ చైర్మన్ మయన రహమతుల్లా ఖాన్ మాట్లాడుతూ మాట్లాడుతూ గత 11 ఏళ్ల దుర్మార్గపు, మత విద్వేష, రాజ్యాంగ వ్యతిరేక, దుష్ట పరిపాలనలో చేసిన అరాచకాలు, ఘోరాలు, నేరాలు, దేశద్రోహం రాజ్యాంగ నేరాలకు నరేంద్ర మోడీ, మోడీ అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్ ,ఇతర నేతలకు జైలు జీవితం తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కడప నగర కాంగ్రెస్ కమిటీ 41 డివిజన్ ఇంచార్జ్ హమీద్ తదితరులు పాల్గొన్నారు

# అనంతపురంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం.. ఎమ్మెల్యే దగ్గుపాటి

కలెక్టరేట్ లో అధికారికంగా గౌతు

లచ్చన్న జయంతి వేడుకలు

ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే దగ్గుపాటి,

అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్

ఈడిగ కులస్థులకు మద్యం షాపులు, బార్లలో

10శాతం రిజర్వేషన్ ఇచ్చాం

నా గెలుపు కోసం కష్టపడ్డ ఈడిగ కులస్థుల్ని

మరువలేను.. ఎమ్మెల్యే దగ్గుపాటి





అనంతపురం అర్బన్, **ఆగస్టు 16:** అనంతపురం నగరంలో సర్దార్ గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. అనంతపురం జిల్లా కలెక్టరేట్లో తొలిసారిగా అధికారికంగా గౌతు లచ్చన్న జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తో పాటు అసిస్టెంట్ కలెక్టర్ సచిన్ సహార్, ఈడిగ కులస్తులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముందుగా గౌతు లచ్చన్న చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి మాట్లాడుతూ స్వాతంత్ర ఉద్యమంలో సర్దార్ గౌతు లచ్చన్న పాత్ర చాలా కీలకమని.. ఆయన పోరాట పటిమ ప్రతి ఒక్కరికి స్ఫూర్తిగా ఉంటుందని అన్నారు. ఆయన జయంతిని అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబుకు.. ఎమ్మెల్యే గౌత శిరీషతో పాటు తాము కూడా విజ్ఞప్తి చేశామన్నారు. ప్రభుత్వం ఈసారి అధికారికంగా నిర్వహించేలా ఆదేశాలు ఇచ్చిందని.. ఇందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి నారా లోకేష్ కు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టరేట్ లో అధికారికంగా ఈ వేడుకలు నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. గౌతు లచ్చన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసేందుకు అనంతపురంలో ప్రత్యేకంగా స్థలాన్ని కేటాయించమన్నారు. ఈ విగ్రహ ఏర్పాటును నా బాధ్యతగా తీసుకుంటారని స్పష్టం చేశారు. ఈడిగ కులస్తులకు మద్యం దుకాణాలు, బార్లలో 10శాతం రిజర్వేషన్ కల్పించిన ప్రభుత్వం



కూటమి ప్రభుత్వం అన్నారు. గతంలో మద్యం దుకాణాలు ఎలా నిర్వహించారో ప్రతి ఒక్కరికి తెలుసునన్నారు. అలాగే కల్లు దుకాణాలకు లైసెన్స్ కావాలని కొందరు ఈడిగ కులస్తులు కోరారని.. దీనిని ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర దృష్టికి తీసుకెళ్తామన్నారు. ఈడిగ గౌడ శెట్టిబలిజ శ్రీశయన యాత కులస్తులకు సంబంధించిన ఐదు ఎకరాల స్థలం అన్యాక్రాంతం అవుతోందని తన దృష్టికి తీసుకొచ్చారని..దీనిని సంరక్షించే బాధ్యత నాది అని దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఈడిగ కులస్తులు నిర్ణయించిన ప్రకారం ఆ స్థలం విషయంలో ప్రభుత్వంతో మాట్లాడుతామని హామీ ఇచ్చారు. బీసీ భవన్ కు ఇప్పటికే 40 సెంట్లు కేటాయించారని.. ఇందుకు సంబంధించి త్వరలోనే ప్రకటన ఉంటుందని తెలిపారు. తన గెలుపులో ఈడిగ కులస్తుల పాత్ర ఎంతో ఉందని.. వారిని ఎప్పటికీ నేను మరువలేనని ఎమ్మెల్యే దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఆర్వో మలోల, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ మరియు సాధికార అధికారిణి ఖుష్బూ కొఠారి, బిసి కార్పొరేషన్ ఈ డి సుబ్రహ్మణ్యం, టిడిపి రాష్ట్ర ఈడిగ సాధికారిక సభ్యులు వేణుగోపాల్, జనరల్ సెక్రటరీ శ్రీనివాసులు, పలు కార్పొరేషన్ డైరెక్టర్లు పోతుల లక్ష్మీనరసింహులు, పి ఎల్ ఎన్ మూర్తి, పరమేశ్వర్, కడియాల కొండన్న, నాగభూషణం, రామకృష్ణ, నారాయణస్వామి, లాలెప్ప, గోపాల్, జగదీష్, ఈశ్వరయ్య, వెంకటేష్, నాగేశ్వరరావు, జల్లిపల్లి చంద్ర, సురేంద్ర, ఆదినారాయణ, శివకుమార్, రామ్మోహన్, రాజు, విశ్వనాథ్, మనోహర్, విజయ్, తరుణ్, శ్రీనివాస్, హేమంత్, నాగభూషణ, గంగాధర, ప్రసాద్, లక్ష్మీనారాయణ, మారుతి, సుధాకర్, హరి, వివేక్, శ్రీకాంత్, రమేష్, జయప్ప, లక్ష్మీనారాయణ, రాము, రాజేంద్ర, రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## నేడు కడపలో ఎంబిబిఎస్ విదేశీ విద్యపై అవగాహన కార్యక్రమం

కడప **ఆగస్టు 16:** నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ ఆధ్వర్యంలో వోక్స్ ఓవర్సీస్ సౌజన్యంతో కడప జిల్లా కోర్టు ఎదురుగా ఉన్న నిహార్ స్కిల్ ఎడ్యుకేషన్ ప్రాంగణంలో 17వ తేదీ ఆదివారం ఉదయం 10 గంటలకు ఎంబిబిఎస్ విదేశీ విద్యపై ప్రత్యేక అవగాహన కార్యక్రమం జరగనుందని నిహార్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ రీజినల్ కోఆర్డినేటర్ నాగమణి ఒక ప్రకటనలో తెలిపారు. "అమెరికా, రష్యా, జార్జియా, ఫిలిప్పైన్స్, ఇటలీ, కజకిస్తాన్, ఉజ్బెకిస్తాన్, ఆర్మేనియా, యుకె, కెనడా, ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ వంటి దేశాల్లో ఎంబిబిఎస్, ఇంజినీరింగ్, మేనేజ్‌మెంట్, హెల్త్‌కేర్, హెూటల్ మేనేజ్‌మెంట్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ తదితర కోర్సులపై నిపుణులు పూర్తి వివరాలు అందిస్తారు.తక్కువ ఖర్చుతో అధిక నాణ్యత విద్యను అందించే విశ్వవిద్యాలయాల్లో ప్రవేశం పొందే విధానం, స్కాలర్‌షిప్ అవకాశాలు, వీసా ప్రాసెస్, కోర్సు ఎంపిక వంటి అంశాలపై ఈ సమావేశంలో చర్చించబడుతుంది. విదేశీ చదువుపై ఆసక్తి ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి తప్పకుండా హాజరై, తమ భవిష్యత్ విద్యా ప్రణాళికలను సుస్పష్టంగా రూపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు కొనసాగుతుంది. ముందస్తు నమోదు కోసం: 7702172568 నంబర్‌కి సంప్రదించవచ్చు.

## సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ కృష్ణ మేళ కార్యక్రమం, ఉట్టి పండుగ



అనంతపురం అర్బన్, **ఆగస్టు 16:** శ్రీ కృష్ణజన్మాష్టమిని పురస్కరించుకొని లలితకళ పరిషత్ లో సాయి ట్రస్ట్ మరియు శ్రీ నృత్య కళా నిలయం సంయుక్త ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శ్రీ కృష్ణునిగా ప్రత్యేకంగా అలంకరించి సాయంత్రం హారతితో కార్యక్రమం ప్రారంభమై శ్రీ క్రిష్ణమేళ నిర్వహించారు. పూల దండ తలపై నెమలి పించం ఒంటి నిండా ఆభరణాలతో చిన్ని కృష్ణుని వేషాలలో దేవాలయంలో సందడి చేశారు. ఆనాటి గోకులాన్ని తలపించారు. అనంతరం గోపికల ఆటపాటలతో రేపల్లేని తలపించింది. పిల్లలు కృష్ణుని యొక్క పాటలు ముఖ్యంగా ముకుందా ముకుందా అంటూ ఆడుతూ పాడుతూ కృష్ణ పారవశ్యంతో చిన్నారులు వారి తల్లిదండ్రులు, భక్తులు ఆనంద పరవశంలో ఊగిపోయారు. అనంతరం చిన్నారుల చేత ఉట్టి కొట్టే కార్యక్రమాని చిన్న పెద్ద అనే తేడా లేకుండా రంగులు చల్లుకుంటూ ఆనందంగా ఉట్టి కొట్టే కార్యక్రమం



చేసుకున్నారు. గో పూజ, శ్రీకృష్ణ భగవానునికి ఉంజల సేవ, తదితర కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు ప్రసాద వితరణ, నారాయణ సేవ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సాయి ట్రస్ట్ అద్యక్షుడు విజయ సాయి కుమార్, శ్రీ నృత్య కళా నిలయం సంధ్య మూర్తి, తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల కవాతు విజయవంతం.

పోలీసులను అభినందించిన జిల్లా ఎస్పీ.

79 వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పోలీసు పరేడ్ మైదానంలో ఘనంగా నిర్వహించారు.

జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్. పోలీసు అధికారులను, పోలీసు సిబ్బందిని, పోలీసు బ్యాండ్, హెూంగార్డ్స్, ఎన్సీసీ, గైడ్స్, స్కౌట్స్ ను అభినందించారు.



రాయచోటి, **ఆగస్టు 16:**79వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని జిల్లా పోలీసు పరేడ్ మైదానంలో నిర్వహించిన వేడుకల్లో, పోలీసులు ప్రదర్శించిన కవాతు అద్భుతంగా విజయవంతమైంది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ శ్రీ వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్, పోలీసు అధికారులను, సిబ్బందిని, పోలీసు బ్యాండ్, హెూంగార్డ్స్, ఎన్సీసీ, గైడ్స్ మరియు స్కౌట్స్ ను అభినందించారు. పోలీసుల కవాతు విజయవంతం కావడం పట్ల ఎస్పీ సంతోషం వ్యక్తం చేశారు. వారి కృషి, అంకితభావం అభినందనీయమని కొనియాడారు. ఆయన మాట్లాడుతూ, "దేశ భద్రత, ప్రజల రక్షణలో పోలీసులు కీలక పాత్ర పోషిస్తారు. మీ క్రమశిక్షణ, నిబద్ధత, మరియు అంకితభావం ఈ కవాతులో స్పష్టంగా కనిపించాయి. దేశానికి సేవ చేయాలనే మీ స్ఫూర్తిని చూసి గర్విస్తున్నాను. భవిష్యత్తులో కూడా ఇదే స్ఫూర్తితో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజల భద్రతకు కృషి చేయాలని కోరుకుంటున్నాను." అని అన్నారు. ఈ అభినందనలు పోలీసు సిబ్బందిలో మరింత ఉత్సాహాన్ని నింపాయి.

# నేడు సర్దార్ గౌతు లచ్చన్న గారి జయంతి..

సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపిన వ్యక్తి సర్దార్ గౌతు లచ్చన్న గారు

అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి.



రాయచోటి, **ఆగస్టు 16:** అన్నమయ్య జిల్లా ఎస్పీ శ్రీ.వి.విద్యాసాగర్ నాయుడు ఐపీఎస్ ఆదేశాల మేరకు, జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో శనివారం రోజు సర్దార్ గౌతు లచ్చన్న గారి "జయంతి" సందర్భంగా.. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళు లర్పించిన అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం.వెంకటాద్రి. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ మాట్లాడుతూ.. సర్దార్ గౌతు లచ్చన్న గారు ఆగష్టు 16, 1909 సం. లో బారువా గ్రామం, సోంపేట మండలం, శ్రీకాకుళం జిల్లాలో జన్మించారు, భారతదేశంలో సర్దార్ వల్లభాయ్ పటేల్ తరువాత సర్దార్ అనే గౌరవం పొందిన ఏకైక వ్యక్తి లచ్చన్న గారు. లచ్చన్న సాహసానికి, కార్యదక్షతకు మెచ్చి ప్రజలిచ్చిన కితాబే సర్దార్. సర్దార్ గౌతు లచ్చన్న, వి.వి.గిరి, నేతాజి సుభాష్ చంద్రబోస్, జయంతి ధర్మతేజ, మొదలగు అనేకమంది జాతీయ నాయకులతో కలిసి భారత దేశ స్వాతంత్ర్య పోరాటాలలో పాల్గొని, అనేక పర్యాయాలు జైలుకు వెళ్ళారు. తెలుగు వారి రాజకీయ జీవనములో స్వాతంత్ర్యానికి ముందు, తరువాత ప్రభావితము చేసిన నాయకుడు లచ్చన్న. గౌతు లచ్చన్న గారు మెట్రిక్యులేషన్ చదువుతుండగానే 21వ ఏట గాంధీజీ పిలుపు విని విద్యకు స్వస్తి చెప్పి స్వాతంత్ర్యోద్యమంలో చేరాడు. 1930 లో మహాత్మాగాంధీ ఉప్పు సత్యాగ్రహానికి పిలుపునిచ్చారు. దీనికి ప్రభావితుడైన లచ్చన్న గారు బారువా సమీపంలో ఉన్న సముద్రపు నీరుతో ఉప్పు తయారుచేసి ఆ డబ్బుతో ఉద్యమాన్ని నడిపారు. 1932 వ సంవత్సరంలో శాసనోల్లంఘన ఉద్యమంలో పాల్గొంటున్న లచ్చన్న గారిని బంధించి రాజమండ్రి జైల్లో ఐదు మాసాలు ఉంచారు. గాంధీజీ నడిపిన ఉద్యమాలలో భాగమే అంటరానితనం నిర్మూలన. ఆ ఉద్యమం లో బాగమైన లచ్చన్న గారు అంటరానితనం మీద కత్తి ఝుళిపించారు. స్వాతంత్ర్యోద్యమంలో చివరి పోరాటం అయిన క్విట్ ఇండియా ఉద్యమం. 1942లో జరిగిన ఈ ఉద్యమంలో పాల్గొన్న లచ్చన్నగారిని ప్రభుత్వం అతి ప్రమాదకరమైన వ్యక్తిగా గుర్తించి, ఆయనను పట్టి ఇచ్చిన వారికి పదివేల రూపాయల బహుమతిని ప్రకటించింది. చివరకు ప్రభుత్వమే అతనిని బంధించి మూడేళ్ళు జైల్లో ఉంచి 1945 అక్టోబరులో విడుదల చేసింది. ఆనాటి నుంచి లచ్చన్న ఆంధ్ర అగ్రనాయకులలో ఒకరైనారు. ఒక నాయకుడిగా, గౌతు లచ్చన్న ఎప్పుడూ పేద ప్రజల సంక్షేమం కోసమే కృషి చేశారు. రాజకీయాలలో పారదర్శకత, నిజాయితీ, మరియు ప్రజాసేవకు ఆయన ఒక మంచి ఉదాహరణ. ఆయన ఆశయాలను, సిద్ధాంతాలను మనం అందరం అనుసరించాలి. ఈ సందర్భంగా, ఆయన సేవలను స్ఫూర్తిగా తీసుకుని, మనం కూడా మన వంతుగా సమాజ సేవలో పాలుపంచుకోవాలని. అదనపు ఎస్పీ (పరిపాలన) శ్రీ.యం. వెంకటాద్రి పేర్కొన్నారు.

## తుమ్మెద రెక్కల మీద మువ్వన్నెవిల్లుల ఆకాశం




1. ఏ పాలపుంతల్ని దాటొచ్చావో కానిఇంతకుముందెన్నడూ మేమెరుగని పిల్లనగ్రోవులపంటవు నువ్వు. లోకం వెంట లోకాన్ని దించి మాకు పల్లకీలు కట్టించిన మెరుపులచెండువు నువ్వు... మడతలు విప్పుకున్న పద్యాలుగా మమ్ము విప్పార్చిన మొగలీసంపెంగల మహోత్సవానివి కదూ నువ్వు

2. ఆ అనిమేష వీక్షణాల నిండా విరగబూచే తీగ సంపెంగల పందిరి పరిచి ఆ పందిళ్ల నిండా నన్నొక చిన్నిచిన్ని పిట్టలగుంపును చేసి%- తీరొక్కరాగాల కోలాటాలాడించి పాడడమే ఎరుగని నన్నెంత మహాగాయకుణ్ణి చేసి ఆహా.. ఎన్ని కచేరీలు చేయిస్తున్నావో

3. నీ ఆ పెదవి అంచున విరుపులో దోగాడే పసిసిగ్గు వేలవేల కలువరాయళ్లను దూసిపోస్తూ ఆకాశాల్ని అరచేతికందిస్తుంటే కొత్తపాటల్ని కట్టుకుంటూ ఎన్నిసార్లు కొత్తమొదళ్లమైపోతున్నా ఎఇంకేదో వెలితిలో ఈ చిన్నిగుండెల్ని జోలెలుగా పట్టి నీ కనురెప్పలవాకిట భిక్షకులం కావడం ఎంతటి మహదానందంగా ఉందో

4. నువ్వే దేవభాషను మాట్లాడుతుంటావో తెలీదుకానీ నీతో సంభాషించడానికి మా వర్ణమాలనంతా మరచిపోయి లిపికందని ఏదో మధురభాషతో నీతో పోటీపడుతున్నా నీ కేరింతలు, ఉంగా, ఊ లతో దేహాన్నంతా చిత్రభాషగా మలచి చిత్తుగా ఓడించేస్తుంటే మనసును చెంగుపట్టి రోజూ వంద ఓటముల్ని ఎత్తుకోవడానికైనా మేం తయారే.

5. ఈ ప్రపంచమింకా బతికుందనడానికి ఈ నేల ఇంకా నవ్వుతూనే ఉందనడానికి ఈ గాలి ఇంకా కలల తొక్కిసలాటలో పండుతూనే ఉందనడానికి కాలం ఇంకా మమ్మల్ని పలకరిస్తూనే ఉందనడానికి ఒకే ఒక్క నిదర్శనం చివుళ్లుతొడిగే కొత్తలోకాల్ని కుక్కి కుక్కి మోసుకొచ్చిన ను.. వ్వే.. గా.

6. మేమూ, కాలం అదిగో ఆ రైలుపట్టాల్లా ఎప్పుడూ ఎడమెడమే అదిగో అక్కడెక్కడో మలుపులో మా దూరాల్ని బద్ధలుకొడుతున్నట్లున్న ఆ దవ్వుల్లో- ఇప్పటికైతే- మా జుగల్‌బందీకి వేదికా నువ్వే , వాద్యమూ నువ్వే గాత్రమూ నువ్వే, గానమూ నువ్వే ముగింపన్నదే లేని కచేరీ నువ్వే

7. ఇసుకకొండల్లా ఎండకాగుతున్న మమ్మల్ని మళ్లీ నదుల్ని చేసిన చిలుకపాటల చిరుజలపాతం లాంటి నీ జలతారునవ్వులు, నేరుగా చందమామలోంచి రా సెలయేళ్లలో ఈత కొట్టొచ్చిన సమీరాల్లాంట నీ తేనెచూపులు తుంచిపోస్తున్న కాశ్మీరాల్లో తూలీ, సోలీ చుక్కల్ని కోసుకున్న మైకంలో- ఓ కొండపల్లిబొమ్మా.. నీకెంత కవిత్వాన్ని బాకీ పడిపోతున్నానో! -యార్లగడ్డ రాఘవేంద్రరావు.

## కొబ్బరి నీళ్లు ఎన్ని తాగాలి?



కొబ్బరి నీళ్లు ఆరోగ్యానికి మేలని అందరికీ తెలిసిందే. ఎవరికైనా చిన్న ఆరోగ్య సమస్య వచ్చినా కొబ్బరి నీళ్లు తాగమని సలహా ఇస్తుంటారు. రోగాలతో ఉన్నవాళ్లకే కాదు ఆరోగ్యంగా ఉన్నవాళ్లకూ ఇందులో ఉండే పోషకాలు అవసరమే. అయితే, అధికంగా పోషకాలు ఉండే కొబ్బరి నీళ్లను ఎన్ని తాగాలి? ఎన్నిసార్లు తాగాలో అవగాహన తక్కువే! పరిమితిని మించితే ఔషధం కూడా వికటిస్తుంది. ఎక్కువ మోతాదులో లవణాలు ఉండే కొబ్బరి నీళ్లను పరిమితంగా తాగడమే మేలని చెబుతున్నారు నిపుణులు. కొందరైతే.. కొబ్బరినీళ్లు లీటర్ బాటిల్ కొని గటగటా తాగేస్తుంటారు. ఇంకొందరు రెండుసార్లు విరామం ఇస్తూ లీటర్ పట్టిస్తారు. అన్నేసి కొబ్బరినీళ్లు తాగితే.. కిడ్నీలు, ఇతర అవయవాలపై భారం పడుతుందని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఒకసారి 150-200 మిల్లీలీటర్లు తాగితే సరిపోతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యవంతులు వారంలో మూడు నుంచి నాలుగుసార్లు కొబ్బరినీళ్లు తాగొచ్చు. అది కూడా ఉదయం, సాయంత్రాల్లో శారీరక శ్రమ చేసిన తర్వాత లేదా వ్యాయామం ముగించిన తర్వాత కొబ్బరి నీళ్లు తాగడం మేలు! కొబ్బరి నీళ్లలో ఉండే పొటాషియం రక్తపీడనాన్ని నియంత్రణలో ఉంచుతుంది. శరీరానికి కావాల్సిన గ్లూకోజ్‌ను వేగంగా అందిస్తుంది. కాళ్ల తిమ్మిర్లు

## రోజుకు అసలు ఎన్ని కప్పుల గ్రీన్ టీని తాగాలి.. ఏ సమయంలో తాగితే మంచిది..?



ఆరోగ్యంగా ఉండాలని చెప్పి ప్రస్తుతం చాలా మంది గ్రీన్ టీని సేవిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా చాలా మంది గ్రీన్ టీని అధికంగా తాగుతుంటారు. చైనా సంప్రదాయ వైద్యంలోనూ గ్రీన్ టీని తాగమని సూచిస్తుంటారు. గ్రీన్ టీలో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనకు ఆరోగ్యకరమైన ప్రయోజనాలను అందిస్తాయి. గ్రీన్ టీని రోజూ తాగడం వల్ల పలు వ్యాధులు సైతం నయమవుతాయి. అయితే గ్రీన్ టీ తాగుతాం, బాగానే ఉంటుంది, కానీ రోజుకు ఎన్ని కప్పులు తాగాలి, ఏ సమయంలో తాగాలి.. అని చాలా మంది సందేహిస్తుంటారు. ఇందుకు పోషకాహార నిపుణులు ఏమని సమాధానాలు చెబుతున్నారో ఇప్పుడు తెలుసుకుందాం. గ్రీన్ టీ అనేది ఎవరి ఆరోగ్య స్థితిని బట్టి వారు తాగాల్సి ఉంటుంది. కొందరు ఎక్కువ కప్పులు తాగినా పెద్దగా ప్రభావం ఉండదు. కొందరు ఒక కప్పు కూడా తాగలేకపోతారు. కనుక అలాంటి వారు గ్రీన్ టీకి దూరంగా ఉండడమే మంచిది.

**3 కప్పుల వరకు..**

సాధారణంగా ఎవరైనా సరే రోజుకు 1 నుంచి 3 కప్పుల వరకు గ్రీన్ టీని తాగవచ్చని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. దీని వల్ల గుండె పోటు రాకుండా గుండె ఆరోగ్యంగా ఉంటుంది. పలు అధ్యయనాలు చెబుతున్న ప్రకారం రోజుకు 3 కప్పుల వరకు గ్రీన్ టీని సేవిస్తుంటే క్యాన్సర్లు వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గుతాయని తేలింది. మెదడు ఆరోగ్యంగా ఉంటుంది. షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారికి మేలు జరుగుతుంది. ఒక కప్పు గ్రీన్ టీలో సాధారణంగా 50 మిల్లీగ్రాముల వరకు కెఫీన్ ఉంటుంది. అమెరికాకు చెందిన ఎఫ్‌డీఏ చెబుతున్న ప్రకారం ఒక వ్యక్తి రోజుకు 400 మిల్లీగ్రాములకు మించి కెఫీన్‌ను తీసుకోకూడదు. అంటే 8 కప్పుల వరకు గ్రీన్ టీ తాగవచ్చని అర్థం వస్తుంది. కానీ ఒక వ్యక్తి రోజుకు 8 కప్పుల వరకు గ్రీన్ టీని సేవించలేరు. కనుక 3 కప్పులకు పరిమితం చేస్తే మంచి ఫలితాలు ఉంటాయని నిపుణులు చెబుతున్నారు.

**ఈ సమయంలో అయితే..**



ఇక గ్రీన్ టీని రోజులో ఏ సమయంలో సేవించాలని కూడా చాలా మంది సందేహిస్తుంటారు. గ్రీన్ టీని ఆహారం తినడానికి 1 గంట ముందు లేదా గంట తరువాత తాగాలి. లేదంటే మనం తిన్న ఆహారంలో ఉండే ఐరన్, విటమిన్ సి వంటి పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకోలేదు. కనుక బ్రేక్ ఫాస్ట్ చేశాక గంట సేపు ఆగి తాగితే మంచిది. మధ్యాహ్నం లంచ్ అయ్యాక 1 గంట విరామం ఇచ్చి కూడా తాగవచ్చు. రాత్రి పూట మాత్రం సేవించకూడదు. ఇందులో ఉండే కెఫీన్ కారణంగా నిద్ర పట్టదు. రాత్రి పూట గ్రీన్ టీని తాగితే నిద్రకు ఆటంకం కలుగుతుంది. ఇలా గ్రీన్ టీని తాగితే అనేక లాభాలను పొందవచ్చు. గ్రీన్ టీని తాగడం వల్ల యాంటీ ఆక్సిడెంట్లు సమృద్ధిగా లభిస్తాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలించి గుండె పోటు, క్యాన్సర్ వంటి వ్యాధులు రాకుండా చూస్తాయి.

**లాభాలు ఇవే..**

గ్రీన్ టీలో ఉండే కెఫీన్, ఎల్-థియానైన్ అనే అమైనో యాసిడ్ కారణంగా మెదడు ఉత్తేజంగా మారుతుంది. చురుగ్గా ఉంటారు. ఉత్సాహంగా పనిచేస్తారు. బద్ధకం పోతుంది. నిద్ర మత్తు వదిలిపోతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తి పెరుగుతాయి. మెదడు యాక్టివ్‌గా పనిచేస్తుంది. గ్రీన్ టీని సేవించడం వల్ల మెటబాలిజం పెరుగుతుంది. దీంతో క్యాలరీలు ఖర్చవుతాయి. కొవ్వు కరుగుతుంది. అధిక బరువు తగ్గుతారు. బరువు తగ్గాలనే ప్రయత్నంలో ఉంటే రోజూ గ్రీన్ టీని తాగుతుంటే ఫలితం ఉంటుంది. గ్రీన్ టీలో పాలిఫినాల్స్ అధికంగా ఉంటాయి.

# సహస్ర వృత్తుల సమస్త చిత్రం

తలచుకోగానే ఎవరైనా కళ్లబడితే వారికి 'నిండు నూరేళ్ళు' అంటాం. అట్లా కాపు రాజయ్యకి నిండు ఆయుర్దాయం నేటికి నిండినదేమీ కాదు, మలిదశ తెలంగాణ ఉద్యమంలోనే వారి యాది సంపూర్ణం. శతాయువు మాత్రమే కాదు, వారు అనునిత్యం చిరంజీవి. అయితే ఇక ముందు వారి మరో అంకం సాగనుంది. అదే ఈ వ్యాసం సారాంశం. ఎవరైతే తమ గడుల్లో బలవంతంగా బతుకమ్మ ఆడించారో వారే బతుకమ్మ ఆడే స్థితి తెలంగాణ ఉద్యమం తేనే తెచ్చింది. వాళ్ళ మెడలు వంచి బతుకమ్మను, బోనాలను నెత్తిమీద పెట్టుకునేలా చేయనే చేసింది. అంతేకాదు, సకల జనుల సమిష్టి చేతనలోకి మన సాంస్కృతిక ఆనవాళ్ళు బలీయమై, ఉద్యమ ?సోయిలోకి వచ్చేసరికి మళ్ళీ సజీవ స్మృతిలోకి వచ్చి చేరిన రెండే రెండు బొమ్మలు, రాజయ్య గీసినవే. ఒకటి%-% సద్దుల బతుకమ్మ, రెండు బోనాలు, ఈ రెండు బొమ్మలు రాష్ట్ర పండుగలుగా అయ్యేనాటికి ఎంతో ముందు, అనేక దశాబ్దాల క్రితమే వారు ఆ ఉత్సవాలను అపురూపంగా పదిలపరిచారు. చిత్రమేమిటంటే, 'ఫక్తు రాజకీయాల దశ' పోయి 'ప్రజా పాలన' అని మూడో దఫా ప్రభుత్వం వచ్చేనాటికి తెలంగాణ తల్లి చేతుల్లో బతుకమ్మ మాయం అయి ఉండొచ్చు గాక. కానీ, ఆయన చేసిన పని అంతకుముందే పరిసమాప్తి అయింది. అవును, వారు చిత్రించి పెట్టిన ఆ రెండు బొమ్మలు చేయవలసిన పని చేశాయి. ఇప్పుడు మిగితావి కూడా బయలుపడతాయి. అదే శత జయంతి ఆన. నేటి (ఆగస్టు 3) సాయంత్రం హైదరాబాద్‌లోని చిత్రమయి స్టేట్ ఆర్ట్ గ్యాలరీలో కాపు రాజయ్య శత జయంతి ఉత్సవ సందర్భంగా కళా ప్రదర్శన ప్రారంభం. ఆగస్టు పది వరకూ ఉంటుంది. ఈ ప్రదర్శనలో బహుశా అనేక చిత్రాలు నూతన అంకురానికి ప్రేరేపణ ఇస్తాయనే నమ్ముతాను నేను. అవును, రాజయ్య సబ్బండ వర్ణాల చిత్రకారులు. వారు పండుగలు, పబ్బాలను మాత్రమే చిత్రించలేదు. నేడు బీసీ కుల గణన ద్వారా మొదటిసారిగా దేశవ్యాప్తంగా మెజారిటీ ప్రజగణన జరిగే తరుణం ఆసన్నమయ్యే సరికి వారు అసలైన ఉత్సవ రథాన్ని మన ముందుకు చేర్చనే చేర్చారు. ఆయన తీరొక్క కులాన్ని, వారి వ్యావృత్తులతో కూడి, కడు సుందరంగా ఎప్పుడో చిత్రించి ఉన్నారు. ఇకముందు వారి అన్ని చిత్రాలూ ఊరేగక మానవు. వెలికి తీయవలసిన సందర్భం ఇది. ఒక్క మాటలో భారతదేశ చిత్రకళా మండలంలోకి ఒకనాడు పరిపుష్టంగా తులతూగిన తెలంగాణ గ్రామాన్ని, అందలి మెజారిటీ కుల సముదాయాలను కాపు రాజయ్య ప్రతిక్షేపించి చూపినంత ఘనంగా మరొకరు చేయలేదు. వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నాలను ఉపరితల మానకంగా వేయలేదు. ఆయా వృత్తిదారులను వారి పనిపాటలే రక్తమాంసాలతో తమవైన అచ్చట్లు ముచ్చట్లతో తమవైన అలంకారాలతో ఒక కోలాటంగా చిత్రించి పెట్టారు. నేడు వాటిని చూడటం అంటే వాంఛితంగా నైరూప్యం చేసిన

మెజారిటీ ప్రజల గ్రామీణ జీవన ఉత్సవాన్ని తిరిగి వాస్తవికంగా దర్శించడమే. అదే ఇప్పటి కవి సమయం లేదా చిత్రకళా పునరుజ్జీవన సందర్భం.

అనేకులకు వారి బతుకమ్మ, బోనాలతో పాటు రాజయ్య గీసిన రాధాకృష్ణుల చిత్రం తెలుసు. చాలామందికి తాటి చెట్టు ఎక్కుతున్న గౌడ్ తాలూకు 'రిస్కీ లైఫ్' తెలుసు. కానీ, వారి కాన్వాసు పెద్దది. అందులో కమ్మరి, కుమ్మరి, వడ్రంగి, బెస్త, స్వర్ణకారి, మేదరి, పద్మశాలీ, వడ్డెరలు, నకాషీలే కాదు, యాదవులు, దూదేకులు, రజకులు ఎందరో ఉన్నారు. పరమాత్మ, జీవాత్మలతో సహా ఇంకా ఎన్నో చిత్రించారు. నిజానికి వారు సహస్ర వృత్తుల సమస్త చిహ్నంగా చూపింది 'కళ'ను. అవును. కళే ఒక్కో కులానికి ఉన్న బహుజన ప్రజల అసలైన విద్యా ఉద్యోగ ఔపాధిక సంస్కృతి అని, అదే స్వరాజ్యం అని ఆయన చిత్రించారు. అదే రాజయ్య రాజరికం. నిజానికి బహుజన సమాజాన్ని, ఒక్కో సముదాయంగా తరతరాలుగా వారు చేపట్టి అభివృద్ధి చేసిన పనులను 'వృత్తులు' అనే చాలా మంది భావించారు. వాటిని 'హస్తకళలు' అనే మాట్లాడారు. కానీ రాజయ్య తన లలిత కళలో ఒక్కో కులాన్ని గొప్ప జీవకళగా అభివ్యక్తం చేసి చూపారు. ఒకరి చేతుల్లో ఒకరు చేయుంచి ఊరు ఉమ్మడిగా సకల కులాల సమ్మేళనంగా, తీరొక్క మనుషుల సమిష్టి జీవన గ్రామంగా ఆయన దేనికదే ఒక బొమ్మగా చిత్రించి పెట్టారు. అదే వారి 'కళా భవనం'. మరో మాటలో ఆయన గ్రామాన్ని తన జానపద చిత్తమూ చిత్రంతో పల్లకీ ఎక్కేలా చేశారు. ఆ బోయలే అందులో ఊరేగేలా చిత్రించారు. ధ్వంసం కాకముందరి గ్రామాన్ని, మనం కోల్పోయిన గ్రామ పునాదిని, అందలి నాగరికతలను వారు చూపినంత విశిష్టంగా ఇంతటి వైవిధ్యంతో దేశంలోనే మరే చిత్రకారుడూ చిత్రించలేదు. అందువల్లే రాజయ్య శత జయంతి ఉత్సవం ఒక్క తెలంగాణకు, తెలుగు రాష్టాలకు పరిమితం కారాదు, దేశంలోని బహుళ ప్రజానీకపు బతుకులకు ఈ వేడుక పునరుజ్జీవన కానుక. ఒక ఎరుక. గణన. అందుకే సరికొత్తగా అనడం, వారి కళ సహస్ర వృత్తుల సమస్త చిహ్నం అని. అది ఒకనాడు కేవలం బతుకమ్మ బొమ్మగానే కానవచ్చింది. కానీ నేడు వారి శత జయంతి సమయానికి, ఒక్కో కులానికి చెందిన వారి బొమ్మలన్నీ తీరొక్క పూల వంటి ఒక సాంస్కృతిక సమ్మేళనంగా, ఒక గణనీయమైన వైవిధ్యంగా మన ముందకు వచ్చాయని. అదే దేనికదే నిజమైన 'బతుకమ్మ'. విభిన్న పండుగగా చూడాలి. ఇక వారి ఒక్కో బొమ్మను లెక్కించి చూడాలి. అదే వారికి మనమిచ్చే ఘనమైన నీరాజనం.

## మీకు ఈ నట్స్ గురించి తెలుసా..?

## రోజూ గుప్పెడు తినండి చాలు, ఎన్నో లాభాలను పొందవచ్చు..!



బాదంపప్పు, పిస్తా, జీడిపప్పు.. ఇలా చాలా రకాల నట్స్ గురించి మనకు తెలుసు. కానీ మీరు ఎప్పుడైనా టైగర్ నట్స్ గురించి విన్నారా..? వీటిని మీరు సూపర్ మార్కెట్లలో చూసే ఉంటారు. కానీ వీటి పేరు టైగర్ నట్స్ అని మీకు తెలిసి ఉండదు. ఇతర నట్స్ లాగే ఈ నట్స్ కూడా మనకు అందుబాటులో ఉన్నాయి. వీటిని కూడా మనం ఆహారంలో భాగం చేసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను చుఫా లేదా ఎర్త్ ఆల్మండ్స్ అని పిలుస్తారు. అయితే ఇవి నట్స్ జాబితాకు చెందుతాయి. కానీ భూగర్భంలో పండుతాయి. ఈ నట్స్ మీద ముడతలు పడినట్లు తొక్క ఉంటుంది. ఇవి కాస్త తియ్యగా, క్రీమ్ రుచిని కలిగి ఉంటాయి. సాధారణ నట్స్ అంటే అలర్జీ ఉన్నవారు టైగర్ నట్స్‌ను తీసుకోవచ్చు. టైగర్ నట్స్‌ను రోజూ గుప్పెడు మోతాదులో తింటే అనేక లాభాలు కలుగుతాయని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. ఈ నట్స్‌ను తింటుంటే పలు వ్యాధులు నయం అవుతాయని అంటున్నారు.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..

టైగర్ నట్స్‌లో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణ వ్యవస్థను ఆరోగ్యంగా ఉంచుతుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉండేలా చేస్తుంది. దీంతో మలబద్దకం తగ్గుతుంది. ఈ నట్స్‌లో రెసిస్టెంట్ స్టార్చ్ ఉంటుంది. ఇది కూడా ఫైబర్ లాగే పనిచేస్తుంది. ఈ నట్స్‌ను తింటే ప్రీ బయోటిక్ ఆహారంగా పనిచేస్తాయి. దీని వల్ల జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. దీంతో జీర్ణ వ్యవస్థ పనితీరు మెరుగు పడుతుంది. టైగర్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకుంటే జీర్ణ వ్యవస్థలో ఎంజైమ్‌ల ఉత్పత్తి మెరుగు పడుతుంది. ముఖ్యంగా అమైలేజ్, లైపేజ్, కాటలేజ్ అనే ఎంజైమ్‌లు ఉత్పత్తి అవుతాయి. ఇవి మనం తిన్న ఆహారాన్ని సులభంగా జీర్ణం అయ్యేలా చేస్తాయి. దీంతో గ్యాస్, కడుపు ఉబ్బరం, అజీర్తి తగ్గుతాయి.

గుండె సంరక్షణకు..

టైగర్ నట్స్‌ను తింటే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు లభిస్తాయి. ఇవి ఆరోగ్యకరమైన కొవ్వుల జాబితాకు చెందుతాయి. ఇవి శరీరంలో ఉండే చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తాయి. మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతాయి. దీంతో గుండె ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు వచ్చే ప్రమాదం తగ్గుతుంది. టైగర్ నట్స్‌లో అర్జినైన్ అనే అమైనో యాసిడ్ ఉంటుంది. ఇది రక్త నాళాలను వెడల్పుగా చేస్తుంది. దీంతో రక్త సరఫరా మెరుగు పడుతుంది. దీని వల్ల బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారు రోజూ ఈ నట్స్‌ను తింటుంటే ఎంతగానో ప్రయోజనం ఉంటుంది. బీపీని అదుపులో ఉంచుకోవచ్చు. ఈ నట్స్‌లో విటమిన్ ఇ, యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి గుండెను, రక్త నాళాలను సంరక్షిస్తాయి. ఆక్సీకరణ ఒత్తిడి, వాపులను తగ్గిస్తాయి. దీంతో గుండె సురక్షితంగా ఉంటుంది.

డయాబెటిస్ ఉంటే..

టైగర్ నట్స్‌లో అధికంగా ఉండే ఫైబర్ కారణంగా తిన్న ఆహారంలో ఉండే పిండి పదార్థాలు రక్తంలో నెమ్మదిగా గ్లూకోజ్‌గా మారుతాయి. దీంతో షుగర్ లెవల్స్ నియంత్రణలో ఉంటాయి. ఈ నట్స్‌లో ఉండే ఆర్జినైన్ అనే సమ్మేళనం ఇన్సులిన్ ఉత్పత్తిని పెంచుతుంది. శరీరం ఇన్సులిన్‌ను మెరుగ్గా ఉపయోగించుకునేలా చేస్తుంది. దీని వల్ల షుగర్ లెవల్స్ తగ్గుతాయి. డయాబెటిస్ నియంత్రణలో ఉంటుంది. టైప్ 2 డయాబెటిస్ ఉన్నవారు ఈ నట్స్‌ను రోజూ తింటుంటే ఫలితం ఉంటుంది. టైగర్ నట్స్‌లో విటమిన్ సి, ఇ అధికంగా ఉంటాయి. అలాగే యాంటీ ఆక్సిడెంట్లు సైతం ఎక్కువగానే ఉంటాయి, ఇవి ఇన్ ఫెక్షన్లను తగ్గిస్తాయి. ఈ నట్స్‌లో అధికంగా ఉండే జింక్, ఐరన్ రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. టైగర్ నట్స్‌లో యాంటీ బ్యాక్టీరియల్ గుణాలు ఉంటాయి. అందువల్ల ఈ నట్స్‌ను తింటే బ్యాక్టీరియా ఇన్ ఫెక్షన్లు తగ్గుతాయి. ఇలా టైగర్ నట్స్‌ను రోజువారి ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు.

## ట్రంప్‌కు తలొగ్గిన మోదీ సర్కార్!.. రష్యా నుంచి చమురు దిగుమతులు కట్!

**అమెరికా నుంచి రెట్టింపు స్థాయిలో కొనుగోళ్లు**

**ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో 114 % పెరుగుదల**

**అయినా లెక్కచేయనిట్రంప్.. టారిఫ్ వాత**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరికలకు లొంగిపోయిన కేంద్రంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఆయనను ప్రసన్నం చేసుకోవడానికి శతవిధాలా చేసిన ప్రయత్నాలు బెడిసికొట్టాయి. గత ఏప్రిల్‌లో ట్రంప్ చేసిన సుంకాల ప్రకటనతో బెదిరిపోయిన మోదీ ప్రభుత్వం అమెరికా నుంచి ముడి చమురు కొనుగోళ్లను రెట్టింపు చేసింది. ఏప్రిల్-జూన్ త్రైమాసికంలో అమెరికా నుంచి ముడి చమురు కొనుగోళ్లు 114 శాతం పెరగడం విశేషం. 2024 ఏప్రిల్, జూన్ మధ్య త్రైమాసికంలో అమెరికా నుంచి దాదాపు రూ. 15,000 కోట్ల విలువైన చమురును భారత్ కొనుగోలు చేసింది. 2025 ఏప్రిల్, జూన్ మధ్య ఈ మొత్తం రూ. 32,000 కోట్లకు చేరుకుందని వర్గాలు వెల్లడించాయి.

**ట్రంప్ రాకతో పెరిగిన కొనుగోళ్లు**

2025 జనవరి, జూన్ మధ్య అమెరికా నుంచి రోజుకు 2,71,000 బ్యారెళ్ల ముడి చమురును భారత్ కొనుగోలు చేసింది. 2024లో అదే కాలంలో రోజుకు 1,80,000 బ్యారెళ్ల ముడి చమురు కొనుగోలు జరిగింది. గత ఏడాదితో పోలిస్తే ఇది 51 శాతం పెంపును సూచిస్తోంది. ఈ ఏడాదిలో ఒక్క జూలై నెలలోనే జూన్‌తో పోలిస్తే అమెరికా నుంచి ముడి చమురు దిగుమతులలో 23 శాతం పెరుగుదల ఉంది. భారత్ దిగుమతి చేసుకునే మొత్తం ముడి చమురులో అమెరికా వాటా 3 శాతం నుంచి 8 శాతానికి పెరగడం గమనార్హం.

**భారత్‌పై సుంకం విధింపు**

రష్యా నుంచి సైనిక పరికరాలు, చమురును కొనుగోలు చేస్తున్నందుకు భారత్‌పై 25 శాతం సుంకం విధిస్తున్నట్లు జూలై 30న ట్రంప్ ప్రకటించారు. ఉక్రెయిన్‌లో ప్రజలను చంపడం రష్యా ఆపాలని ప్రతి ఒక్కరూ కోరుతున్నప్పటికీ భారత్ మాత్రం రష్యా నుంచి చమురు దిగుమతులను కొనసాగిస్తూనే ఉందని, ఇది మంచిది కాదని ట్రంప్ అన్నారు. రష్యాతో వాణిజ్యం కొనసాగిస్తున్నందుకు ఆగస్టు 1 నుంచి భారత్ 25 శాతం సుంకం, జరిమానా కట్టాలని ప్రకటించారు. ప్రస్తుతం భారత్ తన చమురు అవసరాలలో సుమారు 40 శాతాన్ని రష్యా నుంచి దిగుమతి చేసుకుంటున్నది. రష్యా నుంచి ప్రతిరోజు 11.50 లక్షల బ్యారెళ్ల ముడి చమురును భారత్ ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నది.



**అమెరికా ఒత్తిడికి తలొగ్గి**

అమెరికా నుంచి వస్తున్న ఒత్తిళ్లు, పెరుగుతున్న ధరలను దృష్టిలో ఉంచుకుని రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ దాదాపు నిలిపివేసిందని రాయిటర్స్ వార్తాసంస్థ కథనం పేర్కొంది. ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్, హిందుస్థాన్ పెట్రోలియం, భారత్ పెట్రోలియం వంటి భారతీయ చమురు కంపెనీలు రష్యా నుంచి చమురు కొనుగోళ్లను నిలిపివేశాయని తెలిపింది. రాయితీలు తగ్గడం, సరకు రవాణాలో ఇబ్బందులు తలెత్తడమే ఇందుకు కారణమని వార్తాసంస్థ పేర్కొంది. రష్యా నుంచి ముడి చమురును 2022 నుంచి కొనుగోలు చేస్తున్నా మొట్టమొదటిసారి అతి తక్కువ రాయితీ ఇప్పుడే లభిస్తున్నదని, దీంతో రష్యా నుంచి కొనుగోళ్లను భారతీయ చమురు సంస్థలే నిలిపివేశాయని వార్తాసంస్థ పేర్కొంది. అయితే, రష్యా నుంచి చమురు కొనుగోళ్లను భారత్ నిలిపివేస్తున్నట్లు వస్తున్న వార్తలపై అమెరికా అధ్యక్షుడు ట్రంప్ స్పందించారు. రష్యా నుంచి ఇక ఎక్కువ కాలం చమురును భారత్ కొనుగోలు చేయదని వార్తలు వస్తున్నాయని, అయితే ఈ వార్తలలోని నిజానిజాలు తనకు తెలియవని ఆయన వ్యాఖ్యానించారు. ఒకవేళ అదే జరిగితే మంచి విషయమేనని అన్నారు. తర్వాత ఏం జరుగుతుందో వేచి చూద్దామని కూడా ఆయన వ్యాఖ్యానించారు. దీనిపై విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి రణ్‌ధీర్ జైశ్వాల్ స్పందిస్తూ.. భారత చమురు అవసరాలకు సంబంధించి అంతర్జాతీయ మార్కెట్‌లో ధరల ఆధారంగా, అప్పటి అంతర్జాతీయ పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయని చెప్పారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లు నిలిపివేశారా లేదా అన్నది సూటిగా సమాధానం చెప్పలేదు.

**భారత్‌పై మోయలేని భారం**

అమెరికా ఒత్తిడికి తలొగ్గి రష్యా నుంచి ముడి చమురు, రక్షణ పరికరాల దిగుమతులను భారత్ పూర్తిగా నిలిపివేసిన పక్షంలో భారత్ చమురు దిగుమతి ఖర్చులు ఏటా 1100 కోట్ల డాలర్లకు (దాదాపు 95 వేల కోట్లు) పెరుగుతాయని నిపుణులు హెచ్చరించారు. ప్రపంచంలోనే మూడవ అతి పెద్ద చమురు దిగుమతిదారైన భారత్ భారీ రాయితీతో రష్యా నుంచి చమురును దిగుమతి చేసుకుని గణనీయ స్థాయిలో ప్రయోజనం పొందింది.

# భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్..

# దేశంలోనే తొలిఆటోమేటెడ్ పార్కింగ్ రెడీ..!



భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? భాగ్యనగరంలో పార్కింగ్ కష్టాలకు చెక్.. మీరు వింటుంది నిజమే..! మహానగరం నడిబొడ్డున ఉన్న నాంపల్లిలో పార్కింగ్ కోసం ఇక మీదట ఇబ్బందులు పడాల్సిన అవసరం లేదు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతో అత్యాధునిక మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్ అందుబాటులోకి రాబోతుంది. దీంతో సెంట్రల్ సిటీలో పార్కింగ్ కష్టాలకు పులిస్టాప్ పడ్డట్టే..! ఇంతకీ ఏంటి ఆ మల్టీ లెవెల్ పార్కింగ్ కాంప్లెక్స్? అక్కడ ఎన్ని కార్లు పార్కింగ్ చేసుకోవచ్చు? ఇందులో కొత్తదనం ఏముంది? తెలుసుకుందాం. హైదరాబాద్ మహానగర వాసులను నిత్యం వేధిస్తున్న వాహనాల పార్కింగ్ సమస్యను పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. పూర్తి ఆటోమేటెడ్, కంప్యూటరైజ్డ్ మల్టీ లెవల్ కార్ పార్కింగ్ కాంప్లెక్స్‌కు శ్రీకారం చుట్టింది. ఇప్పటికే పనులు దాదాపు పూర్తి అయ్యాయి. నాంపల్లి మెట్రో స్టేషన్ సమీపంలో పబ్లిక్ అండ్ ప్రైవేట్ భాగస్వామ్యంతో ఈ ప్రాజెక్టును చేపట్టారు. కొన్ని కారణాల వల్ల ఈ ప్రాజెక్టు నిర్మాణం ఆలస్యం అయినా ఎట్టకేలకు పూర్తి అయింది. మహానగర వాసులను వేధిస్తున్న పార్కింగ్ సమస్యను అధిగమించేందుకు నాంపల్లి మెట్రో రైల్ స్టేషన్ సమీపంలో ఉన్న హెచ్ఎంఆర్‌కు చెందిన అర ఎకరం స్థలంలో 15 అంతస్తులలో ఈ కాంప్లెక్స్ నిర్మాణం జరిగింది. ఇందులో 10 అంతస్తుల్లో వాహనాల పార్కింగ్ సౌకర్యం.. మరో ఐదు అంతస్తుల్లో కమర్షియల్ షాపులు, రెండు స్క్రీన్‌లతో కూడిన థియేటర్ కూడా నిర్మించారు. పబ్లిక్, ప్రైవేట్ విధానంలో దాదాపు రూ. 100కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టుని నిర్మాణం జరిగింది. అత్యంత ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో దేశంలోనే తొలిసారిగా జర్మన్ పాలిస్ పార్కింగ్ విధానంలో, తక్కువ స్థలంలో ఎక్కువ వాహనాలు పార్కింగ్ చేసేలా ఈ ప్రాజెక్టును చేపట్టినట్టు మెట్రో ఎండీ  రెడ్డి వివరించారు. ఈ కాంప్లెక్స్‌లో మొత్తం 15 అంతస్తులు ఉంటాయి. ఇందులో 3 బేస్‌మెంట్లు, 7 పైఅంతస్తులు కలిపి మొత్తం 10 అంతస్తుల్లో పార్కింగ్ సదుపాయం ఉంటుంది. మరో 5 అంతస్తులను కమర్షియల్ పర్పస్ కేటాయించారు. ఈ పార్కింగ్ కాంప్లెక్స్‌లో అన్ని రకాల సదుపాయాలు కలిగిన రెండు సినీ థియేటర్‌లను కూడా ఏర్పాటు చేశారు. 11వ అంతస్తులో నగర వీక్షణ కోసం గ్యాలరీని ఏర్పాటు చేశారు. మొత్తం 10 పార్కింగ్ అంతస్తుల్లో 200 పైగా కార్లు, 200 వరకు టూ వీలర్ పార్కింగ్ చేయవచ్చుని, ఈ ప్రాజెక్టు ద్వారా నగర ప్రజలకు ప్రపంచ స్థాయి పార్కింగ్ అనుభవం అందించనున్నామని అధికారులు అంటున్నారు.

# ప్రకటనల కేసులో పతంజలికి


# సుప్రీంకోర్టులో పెద్ద ఊరట.. పిటిషన్ కొట్టివేత..!




పతంజలిపై దాఖలు చేసిన పిటిషన్ కేసులో సుప్రీంకోర్టు కీలక నిర్ణయం తీసుకుంది. ఆయుర్వేద ఔషధాలను తయారు చేసే కంపెనీలు ప్రకటనలు ఇచ్చే ముందు రాష్ట్రాల నుండి అనుమతి తీసుకోవలసిన అవసరం లేదని సుప్రీంకోర్టు పేర్కొంది. గతంలో, కేంద్ర ప్రభుత్వం ఈ నియమాన్ని తొలగించింది. ఆ తర్వాత ఒక పిటిషన్ విచారణ సందర్భంగా కోర్టు దానిపై స్టే విధించింది. ఈ నేపథ్యంలోనే తాజా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ కేసును కొట్టివేసింది. సాంప్రదాయ వైద్యాన్ని తప్పుదారి పట్టించే ప్రకటనలకు సంబంధించిన కేసు విచారణను ముసింది. సుప్రీంకోర్టులో పతంజలికి ఊరట లభించింది. ప్రకటనలకు ముందస్తు అనుమతి అవసరమని గతంలో ఇచ్చిన స్టేను కూడా ఇది తొలగించింది. సాంప్రదాయ వైద్యానికి సంబంధించిన తప్పుదారి పట్టించే ప్రకటనలపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఆధునిక వైద్యాన్ని అవమానించే, నిరాధారమైన ఆరోగ్య వాదనలు చేసే ప్రకటనలను పేర్కొన్న పతంజలి ఆయుర్వేదపై ఇండియన్ మెడికల్ అసోసియేషన్ సుప్రీంకోర్టును ఆశ్రయించింది. దాఖలైన పిటిషన్‌తో ఈ కేసు ప్రారంభమైంది. కోర్టు ఒకసారి అటువంటి ప్రకటనలపై తాత్కాలిక నిషేధం విధించింది. పతంజలి ప్రమోటర్లు బాబా రాందేవ్, ఆచార్య బాలకృష్ణలపై ధిక్కార చర్యలను ప్రారంభించింది. నిజానికి, జూలై 1, 2024న, ఆయుష్ మంత్రిత్వ శాఖ (ఆయుర్వేదం, యోగా, ప్రకృతివైద్యం, యునాని, సిద్ధ మరియు హెూమియోపతి) 1945 డ్రగ్స్, కాస్మెటిక్స్ నియమాలకు సంబంధించిన నియమాన్ని మార్చింది. ఈ మార్పుకు ముందు, కంపెనీలు ఆయుర్వేద, సిద్ధ లేదా యునాని మందులను ప్రకటించే ముందు రాష్ట్ర లైసెన్సింగ్ అధికారుల నుండి ముందస్తు అనుమతి పొందవలసి ఉండేది. తద్వారా తప్పుడు లేదా అతిశయోక్తి వాదనలను నిరోధించవచ్చు. కానీ మార్పు తర్వాత, ఇది ఇకపై అవసరం లేదు. అయితే ఆమోదం అవసరాన్ని సమర్థిస్తూ, ఆగస్టు 2024లో సుప్రీంకోర్టు బెంచ్ ఈ నిబంధన తొలగింపును తాత్కాలికంగా నిలిపివేసింది. అయితే, సోమవారం(ఆగస్టు 11), న్యాయమూర్తులు బివి నాగరత్న, కెవి విశ్వనాథన్ ధర్మాసనం ఆ ఉత్తర్వును రద్దు చేసింది. కేంద్రం చట్టబద్ధంగా తొలగించిన తర్వాత కోర్టు ఒక నియమాన్ని తిరిగి స్థాపించలేమని జస్టిస్ నాగరత్న అన్నారు. ఒక నియమాన్ని ఆమోదించిన తర్వాత దానిని అమలు చేయడానికి లేదా దానిపై చట్టం చేయడానికి న్యాయవ్యవస్థకు హక్కు లేదని అభిప్రాయపడ్డారు. ఈ నియమాన్ని తొలగించడాన్ని వ్యతిరేకిస్తున్న న్యాయవాదులు తప్పుదారి పట్టించే వాదనలు రోగులకు హాని కలిగిస్తాయని వాదించారు. గతంలో, బాబా రాందేవ్ మరియు ఆచార్య బాలకృష్ణలకు తప్పుదారి పట్టించే ప్రకటనలు, పతంజలి, పతంజలి యజమానులపై నియంత్రణ అధికారుల చర్య తీసుకోకపోవడం వంటి కారణాల వల్ల కోర్టు కొన్ని సూచనలు ఇచ్చింది. పతంజలి ఆయుర్వేదపై కోర్టు ధిక్కార చర్యలను ప్రారంభించింది. తరువాత దానిని నిలిపివేసింది. సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా ఈ నిబంధన తొలగింపును సమర్థిస్తూ, ఇప్పటికే ఒక చట్టబద్ధమైన వ్యవస్థ అమలులో ఉందని సామాన్యుల తెలివితేటలను మనం అనుమానించకూడదని అన్నారు. ఆయుష్ ఉత్పత్తుల తయారీని అనుమతిస్తూనే ప్రకటనలను నిషేధించడం అన్యాయమైన వాణిజ్య పద్ధతి అవుతుందని ఆయన అన్నారు. పిటిషన్‌లో కోరిన అన్ని ప్రాథమిక ఉపశమనాలు పూర్తయ్యాయని, ఈ విషయం పరిష్కరించినట్లు సుప్రీంకోర్టు తెలిపింది. అలాగే, నిబంధన 170 తొలగింపును సవాలు చేస్తూ పార్టీలు హైకోర్టును ఆశ్రయించేందుకు అనుమతించింది.

# 28 కి.మీ మైలేజ్.. ధర రూ. 6 లక్షలు.. కానీ ఈ కారును

# 1000 మంది కూడా కొనలేదు.. ఎందుకో తెలుసా?



ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. లు సెడాన్‌ల కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది.. టాటా మోటార్స్ సెడాన్ విభాగంలో టిగోర్ అనే కారును విక్రయిస్తోంది. భారతదేశం అంతటా సెడాన్ కార్లు ప్రజాదరణ కోల్పోతున్నాయి. దీని కారణంగా అమ్మకాలు తగ్గుతున్నాయి. ఈ కారు అమ్మకాలు కూడా తగ్గాయి. ఈ కారు అన్ని విధాలుగా గొప్ప కారు అయినప్పటికీ దాని అమ్మకాలు తగ్గాయి. గత ఏడాది జూలైలో టాటా టిగోర్ కేవలం 968 కార్లను మాత్రమే విక్రయించింది. గత ఏడాది జూలైలో అమ్ముడైన 1495 కార్లతో ఇది సమానం. ప్రస్తుతం అమ్మకాలు 35 శాతం తగ్గాయి. టాటాలో ఇదే అత్యల్ప అమ్మకాల కారు. టాటా టిగోర్‌లో 7-అంగుళాల టచ్‌స్క్రీన్ ఇన్ఫోటైన్‌మెంట్ సిస్టమ్, ఆటోమేటిక్ క్లైమేట్ కంట్రోల్, పుష్ స్టార్ట్/స్టాప్ బటన్, మల్టీ-ఫంక్షన్ స్టీరింగ్ వీల్, రియర్ పార్కింగ్ కెమెరా, డ్యూయల్ ఎయిర్‌బ్యాగ్‌లు, తో కూడిన రియర్ పార్కింగ్ సెన్సార్లు, అధిక-బలం కలిగిన బాడీ స్ట్రక్చర్, కాంపాక్ట్ డిజైన్, దాదాపు 419 లీటర్ల పెద్ద బూట్ కెపాసిటీ ఉన్నాయి. ఈ కారులో 1.2 లీటర్ 3-సిలిండర్ పెట్రోల్ ఇంజిన్ ఉంటుంది. ఇది 86 పవర్, 113  టార్క్ ఉత్పత్తి చేసేలా రూపొందించారు. ఈ గేర్ 5-స్పీడ్ మాన్యువల్, 5-స్పీడ్ ఆటోమేటిక్ గేర్‌బాక్స్ సెటప్‌తో వస్తుంది. ఈ కారులో  ఆప్షన్ కూడా ఉంది. ఈ కారు సీఎన్‌జీ వేరియంట్ అధిక మైలేజీని ఇచ్చేలా రూపొందించారు. ఈ కారు పెట్రోల్ ఆటోమేటిక్ వేరియంట్ 19.28 మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 20.3  మైలేజీని అందిస్తుంది. మాన్యువల్ వేరియంట్ 26.49  మైలేజీని అందిస్తుంది. అలాగే ఆటోమేటిక్ వేరియంట్ 28.06  మైలేజీని అందిస్తుంది. ఇది అద్భుతమైన మైలేజీని ఇచ్చే కార్లలో ఒకటి. ఈ కారు ధర రూ.6 లక్షల నుండి రూ.8.50 లక్షల మధ్య ఉంటుంది. ఈ కారు అమ్మకాలు తగ్గడానికి వివిధ కారణాలు ఉన్నాయి. ప్రజలు ల వైపు మొగ్గు చూపడంతో సెడాన్ కార్ల అమ్మకాలు తగ్గడం ఒక ముఖ్యమైన కారణం. లు ప్రజల్లో బాగా ప్రాచుర్యం పొందుతున్నాయి. రెండు కార్లు విశాలమైనవి. లు సెడాన్‌ల కంటే ఎక్కువ స్థలం, లగ్జరీని అందిస్తాయి. అందుకే చాలా మంది వాటిని కొనడానికి ఇష్టపడతారు. భారతదేశంలో సెడాన్ అమ్మకాలు తగ్గుతున్నప్పటికీ, డిజైర్ ఇప్పటికీ బాగా అమ్ముడవుతోంది. ఈ కారు చాలా కాలంగా అప్‌డేట్ చేయకపోవడం కూడా ఈ కారు అమ్మకాలు తగ్గడానికి ఒక ప్రధాన కారణం. టాటా ఈ కారును అప్‌డేట్ చేస్తే అమ్మకాలు ఖచ్చితంగా పెరుగుతాయి.

# ఇకపై అది తప్పనిసరి.. ఈపీఎఫ్‌వో కీలక మార్పు.. ఉద్యోగులకు చిక్కులు..?

ఈపీఎఫ్‌వో పలు కీలక మార్పులకు శ్రీకారం చుట్టింది. యూఏఎన్ క్రియేట్ చేయడంలో కొత్త విధానం తీసుకొచ్చింది. దీంతో ఉద్యోగులు పలు సమస్యలను ఎదుర్కోవలసి రావచ్చు. కొత్త విధానం ఏంటీ..?దాని వల్ల కలిగే ఇబ్బందులు ఏంటీ..? అనే విషయాలను ఈ స్టోరీలో తెలుసుకుందాం.. పీఎఫ్ అనేది ప్రైవేట్ ఎంప్లాయిస్ అందరికీ ఒక గోల్డ్ నిధి వంటిది. కష్టసమయాల్లో ఇది ఎంతో ఉపయోగపడుతుంది. పీఎఫ్‌కు సంబంధించి ఎంప్లాయిస్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్ ఎప్పటికప్పుడు మార్పులు చేస్తూ..ప్రజలకు ఈజీగా సేవలు అందించేలా చర్యలు తీసుకుంటుంది. తాజాగా ఈపీఎఫ్‌వో కీలక మార్పు చేసింది. యూనివర్సల్ అకౌంట్ నంబర్ క్రియేట్ చేయడంలో సరికొత్త విధానం తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుండి కొత్త యూఏఎన్ కోసం ఆధార్ కార్డుతో ఫేస్ అథెంటికేషన్ తప్పనిసరి అని ప్రకటించింది. ఈ కొత్త రూల్ ప్రకారం.. ఈ ప్రక్రియను ఉమాంగ్(%ఖహీూచీ+%) యాప్ ద్వారా మాత్రమే చేయాలి.

### కొత్త నిబంధనతో సమస్యలు

ఈ కొత్త రూల్ వల్ల చాలామంది ఉద్యోగులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉంది. ముఖ్యంగా మొబైల్ నంబర్ ఆధార్‌తో లింక్ చేయనివారు, స్మార్ట్‌ఫోన్ లేనివారు లేదా మంచి కెమెరా లేనివారు ఫేస్ అథెంటికేషన్‌లో సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉంది. దీనివల్ల యూఏఎన్ సృష్టించే క్రియేట్ చేయడం నిలిచిపోయే అవకాశం ఉంది. యూఏఎన్ లేకపోతేన పీఎఫ్ ఖాతా యాక్టివేట్ కాదు. దాంతో పీఎఫ్ విత్ డ్రా, బ్యాలెన్స్ చెకింగ్ వంటివి చెక్ చేయడ కష్టమవుతుంది. అయితే ఇప్పటికే యూఏఎన్ యాక్టివేట్ ఉన్నవారు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. ఈ నియమం కొత్త ఉద్యోగుల కోసం మాత్రమే వర్తిస్తుంది.

### ఎవరికి సమస్యలు..?




ఆధార్-మొబైల్ లింక్ లేనివారు: ఆధార్ కార్డుతో మొబైల్ నంబర్ లింక్ లేకపోవడం వల్ల ఫేస్ అథెంటికేషన్‌లో ఇబ్బందులు వస్తాయి. కెమెరా సరిగ్గా రాకపోతే: స్మార్ట్‌ఫోన్ కెమెరా నాణ్యత సరిగా లేకపోవడం వల్ల ఫేస్ స్కానింగ్ సరిగా జరగకపోవచ్చు. స్టాఫింగ్ కంపెనీలు: కాంట్రాక్టుపై ఉద్యోగులను నియమించే పెద్ద స్టాఫింగ్ కంపెనీలు ఈ ప్రక్రియతో ఎక్కువ ఇబ్బందులు పడవచ్చు.

### ఫేస్ స్కాన్ ఎందుకంటే..?

ఉమాంగ్ యాప్ అనేది కేంద్ర ప్రభుత్వం రూపొందించిన ఒక మొబైల్ యాప్. ఇందులో %జూఖీూ%తో సహ అనేక ప్రభుత్వ సేవలు ఒకే చోట అందుబాటులో ఉంటాయి. కొత్త ఉద్యోగులు ఈ యాప్ ద్వారా ఫేస్ స్కాన్ చేస్తేనే యూఏఎన్ నంబర్ పొందుతారు. ఫేస్ స్కాన్ ప్రవేశపెట్టడానికి గల ప్రధాన కారణం, ఒకే వ్యక్తి పేరుతో రెండు యూఏఎన్‌లు ఉండటం లేదా వేరొకరి ఆధార్ ద్వారా యూఏఎన్ పొందం వంటి వాటిని నివారించడ. ఇది గుర్తింపును మరింత కచ్చితంగా ధృవీకరించడానికి, భద్రతను పెంచడానికి తీసుకొచ్చారు.

# సూపర్ ఆఫర్స్.. ఫ్లిప్‌కార్ట్‌లో ఈ ఫోన్లు సగం ధరకే.. వాటిపై బంపర్ డిస్కౌంట్స్..




ఫ్లిప్‌కార్ట్‌లో మరో సేల్ ప్రారంభమైంది. ఆగస్టు 17 వరకు ఈ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో మీరు స్మార్ట్‌ఫోన్‌లు, ల్యాప్‌టాప్‌లుపై భారీ డిస్కౌంట్లను పొందుతారు. ఈ సేల్ సమయంలో మీరు 78 ఫ్రీడమ్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, ఇతర ఆకర్షణీయమైన ఆఫర్‌లను కూడా పొందుతారు. ఫ్లిప్‌కార్ట్ మళ్ళీ కొత్త సేల్ తీసుకొచ్చింది. ఆగస్టు 1 నుంచి ఆగస్టు 8వరకు ఫ్రీడమ్ సేల్ నిర్వహించిన ఫ్లిప్ కార్ట్.. ఇప్పుడు మరో సేల్ ప్రారంభించడం గమనార్హం. ఇవాళ్టి నుంచి ఈ నెల 17వరకు ఇండిపెండెన్స్ సేల్ జరగనుంది. ఈ సేల్‌లో అనేక బ్రాండ్‌ల స్మార్ట్‌ఫోన్‌లపై గొప్ప డిస్కౌంట్‌లు అందుబాటులో ఉన్నాయి. ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్‌లను సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. స్మార్ట్‌ఫోన్‌లతో పాటు విక్రయించే స్మార్ట్ టీవీలు, ల్యాప్‌టాప్‌లు, ఇయర్‌బడ్‌లు, ఎలక్ట్రిక్ స్కూటర్లు, ఏసీలు, ఫ్రిజ్‌లు, స్మార్ట్‌వాచ్‌లపై డబ్బు ఆదా చేసుకోవడానికి గొప్ప అవకాశం ఉంటుంది. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఈ సేల్‌లో 78 ఫ్రీడమ్ డీల్స్ అందిస్తున్నారు. అంతేకాకుండా సూపర్ కాయిన్‌ల ద్వారా కొనుగోలుపై అదనంగా 10 శాతం తగ్గింపు పొందవచ్చు. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ ఒక ప్రత్యేక పేజీని సిద్ధం చేసింది. ఈ సేల్ సమయంలో కస్టమర్లు 78 ఫ్రీడమ్ డీల్స్, ఎక్స్‌ఛేంజ్ అవర్ డీల్స్, జాక్‌పాట్ డీల్స్, బడ్జెట్ డీల్స్, బాస్కెట్ డీల్స్, రష్ అవర్స్ డీల్స్ వంటివి ఉంటాయి. ఈ సేల్ కోసం ఫ్లిప్‌కార్ట్ కెనరా బ్యాంక్‌తో చేతులు కలిపింది. అంటే మీరు కెనరా బ్యాంక్ కార్డ్‌తో చెల్లిస్తే మీకు 10 శాతం తక్షణ డిస్కౌంట్ ప్రయోజనం లభిస్తుంది. బ్యాంక్ కార్డ్‌లతో పాటు మీరు ఎక్స్‌ఛేంజ్ డిస్కౌంట్‌లను కూడా పొందవచ్చు. ఇది మాత్రమే కాదు.. సేల్ సమయంలో కస్టమర్లు నో కాస్ట్ ఈఎంఐ ప్రయోజనాన్ని కూడా పొందుతారు.

### సగం ధరకే ఆపిల్, శామ్‌సంగ్ ఫోన్లు

ఫ్లిప్‌కార్ట్‌లో ప్రారంభమయ్యే ఈ సేల్‌లో.. పాత ఐఫోన్ మోడళ్లను దాదాపు సగం ధరకే కొనుగోలు చేయవచ్చు. ఇందులో మీరు ఐఫోన్ 13, ఐఫోన్ 14 సిరీస్‌లపై 40 శాతం వరకు డిస్కౌంట్ అందుబాటులో ఉంది. అదే సమయంలో ఐఫోన్ 15, ఐఫోన్ 16లపై కూడా మంచి ఆఫర్లు నడుస్తున్నాయి. మీరు శామ్‌సంగ్ గెలాక్సీ 23, గెలాక్సీ 24 సిరీస్‌ల నుండి ఫ్లాగ్‌షిప్ ఫోన్‌లను సగం ధరకే ఇంటికి తీసుకురావచ్చు. అంతేకాకుండా ఈ ఏడాది విడుదలైన గెలాక్సీ 25 సిరీస్‌లోని అన్ని మోడళ్లపై భారీ డిస్కౌంట్స్ లభిస్తున్నాయి.

### ఈ ఫోన్‌లు చౌకగా..

ఒప్పో స్మార్ట్‌ఫోన్ ఏప్రిల్‌లో కస్టమర్ల కోసం రూ. 17,999కి లాంచ్ అవగ్గా.. ఇప్పుడు ఫ్లిప్‌కార్ట్ సేల్‌లో రూ. 15,999కే అందుబాటులో ఉంది. కస్టమర్లు మోటరోలా ఎడ్జ్ 60 ఫ్యూజన్, ఐఫోన్ 16, శామ్‌సంగ్ గెలాక్సీ 24, శామ్‌సంగ్ గెలాక్సీ  రియల్‌మీ , వివో నథింగ్ ఫోన్ 2 ప్రోలు బంపర్ డిస్కౌంట్‌లు ఉన్నాయి.

# నేపాల్‌లో అత్యంత ధనవంతుడు బినోద్ చౌదరి.. ఆసక్తికర విషయాలు




బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు.. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ చైర్మన్ ముఖేష్ అంబానీ 107.1 బిలియన్ డాలర్ల నికర విలువతో భారతదేశ సంపన్నుల్లో అగ్రస్థానంలో ఉండగా, గౌతమ్ అదానీ 78 బిలియన్ డాలర్ల సంపదతో రెండవ స్థానంలో ఉన్నారు. పొరుగున ఉన్న నేపాల్ లో అత్యంత సంపన్నుడు ఎవరో తెలుసా.. బినోద్ చౌదరి. ఆయన నికర ఆస్తుల విలువ 2 బిలియన్ డాలర్లు. అంటే దాదాపు 16,700 కోట్లు. బినోద్ చౌదరి. నేపాల్‌లో అత్యంత సంపన్నుడు.. ఏకైక బిలియనీర్. వ్యాపారవేత్తగా, రాజకీయ నేతగా, సమాజ సేవకుడిగా బహుముఖ వ్యక్తిత్వం కలిగిన వ్యక్తి. ఆయన నేపాల్‌లోని అత్యంత ధనవంతుడు మాత్రమే కాదు, దక్షిణాసియా వ్యాపార రంగంలో ప్రముఖ వ్యక్తిగా కూడా గుర్తింపు పొందారు. ఫోర్బ్స్ మ్యాగజైన్ ప్రకారం 2024లో ఆయన సంపద సుమారు 2 బిలియన్ డాలర్లు (దాదాపు 16,700 కోట్ల రూపాయలు)గా అంచనా వేశారు. ఆయన స్థాపించిన చౌదరి గ్రూప్ (సిజి కార్ప్ గ్లోబల్) ద్వారా వై వై నూడుల్స్ వంటి అనేక బ్రాండ్‌లను ప్రపంచవ్యాప్తంగా విస్తరించారు. బినోద్ చౌదరి 1955 ఏప్రిల్ 14న ఖాట్మాండులో మార్వాడీ కుటుంబంలో జన్మించారు. వ్యాపార నేపథ్యం ఉన్న కుటుంబంలో పెరిగారు. ఆయన తాత భూరమల్ దాస్ చౌదరి 19వ శతాబ్దంలో రాజస్థాన్‌లోని షేఖావతీ నుండి నేపాల్‌కు వలస వెళ్లి, ఖాట్మాండులో టెక్స్‌టైల్ వ్యాపారాన్ని ప్రారంభించారు. 1934లో నేపాల్-బీహార్ భూకంపం తర్వాత, భూరమల్ నేపాల్‌లో మొట్టమొదటి రిజిస్టర్డ్ దుస్తుల కంపెనీని స్థాపించారు. బినోద్ తండ్రి లుంకరన్ దాస్ చౌదరి, ఈ వ్యాపారాన్ని మరింత విస్తరించి, అంతర్జాతీయ వాణిజ్యం, నిర్మాణం, రిటైల్ రంగాల్లోకి అడుగుపెట్టారు. 1968లో లుంకరన్ స్థాపించిన అరుణ్ ఎంపోరియం నేపాల్‌లో అత్యంత విజయవంతమైన రిటైల్ స్టోర్‌గా నిలిచింది. 18 ఏళ్ల వయసులో బినోద్ చౌదరి చార్టర్డ్ అకౌంటెన్సీ చదవడానికి భారతదేశానికి రావాలనుకున్నారు. అయితే, ఆయన తండ్రికి గుండె జబ్బు రావడంతో, కుటుంబ వ్యాపార బాధ్యతలను స్వీకరించాల్సి వచ్చింది. ఈ నిర్ణయం ఆయన జీవితాన్ని మార్చివేసింది. బినోద్ చౌదరి వ్యాపార జీవితంలో మొదటి స్వతంత్ర వెంచర్ 1973లో కాపర్ ఫ్లోర్ అనే డిస్కోటెక్ కంపెనీ. ఈ వ్యాపారం ఖాట్మాండులో ధనవంతులు, ప్రముఖులను ఆకర్షించి భారీ విజయాన్ని సాధించింది. 1979లో, జపాన్ ఎలక్ట్రానిక్ కంపెనీ నేషనల్ పానాసోనిక్‌తో ఒప్పందం కుదుర్చుకున్నారు, ఇది ఆయన మొదటి అంతర్జాతీయ ఒప్పందం. 1984లో, బినోద్ చౌదరి థాయిలాండ్‌లో ఇన్‌స్టంట్ నూడుల్స్ బాగా ఆదరణ పొందడాన్ని గమనించి, నేపాల్‌లో వై వై నూడుల్స్‌ను ప్రవేశపెట్టారు. థాయ్ ప్రిజర్వ్డ్ ఫుడ్ ఫ్యాక్టరీతో సాంకేతిక సహకారంతో ప్రారంభించిన ఈ బ్రాండ్, నేపాల్‌లో కొత్త ఆహార విభాగాన్ని సృష్టించింది. వై వై నూడుల్స్ నేపాల్‌తో పాటు భారతదేశం, సెర్బియా, బంగ్లాదేశ్, కజకిస్థాన్ వంటి 35 దేశాల్లో బాగా పాపులర్ అయింది. బినోద్ చౌదరి నాయకత్వంలో, చౌదరి గ్రూప్ 16 వ్యాపార రంగాల్లో 200కు పైగా కంపెనీలతో 32 దేశాల్లో విస్తరించింది. ఈ గ్రూప్ హాస్పిటాలిటీ, బ్యాంకింగ్, రియల్ ఎస్టేట్, ఎలక్ట్రానిక్స్, టెలికమ్యూనికేషన్స్, బయోటెక్ వంటి రంగాల్లో పనిచేస్తుంది. సిజి హాస్పిటాలిటీ, భారతదేశంలోని తాజ్ హెూటల్స్‌తో కలిసి 12 దేశాల్లో 134 హెూటల్స్, రిసార్ట్‌లను నిర్వహిస్తోంది. 2025 నాటికి 200 హెూటల్స్, 2030 నాటికి 650 హెూటల్స్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు సాగుతోంది.

# రోజూ రూ. 333 సేవ్ చేయండి..ఈ పోస్టాఫీస్ స్కీంతో రూ.17 లక్షలు పొందే ఛాన్స్..

మీరు రిస్క్ తక్కువగా ఉండి, స్థిరమైన రాబడిని ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే ఈ వార్త మీ కోసమే. ఎందుకంటే అలాంటి వారి కోసం పోస్టాఫీసులో ఓ స్కీమ్ అందుబాటులో ఉంది. మీరు రోజుకు రూ.100 నుంచి కూడా దీనిలో పొదుపు చేసుకోవచ్చు. మీరు తక్కువ రిస్క్‌తో మంచి రాబడి ఇచ్చే స్కీం కోసం చూస్తున్నారా. అయితే, పోస్టాఫీస్ స్కీమ్స్ అందుకు బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఎందుకంటే వీటిలో ఎలాంటి రిస్క్ ఉండదు. మనం ఇన్వెస్ట్ చేసిన మొత్తం గ్యారంటీగా వడ్డీతోసహా తిరిగి వస్తుంది. అలాంటి వాటిలో పోస్టాఫీస్ రికరింగ్ డిపాజిట్ స్కీం కూడా ఒకటి. కేంద్ర ప్రభుత్వం ఈ పథకాలకు సపోర్ట్ ఇస్తుంది. ఈ పథకంలో రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు రూ.17 లక్షల మొత్తాన్ని సృష్టించవచ్చు. అది ఎలా అనే విషయాలను ఇక్కడ తెలుసుకుందాం.

### రూ.17 లక్షలు ఎలా సాధ్యం?

పోస్టాఫీస్ లో రోజుకు రూ.333 పొదుపు చేస్తే, నెలకు రూ.10,000 అవుతుంది (రూ.333 %ఇ% 30 రోజులు = రూ.9,990, దాదాపు రూ.10,000). ఈ మొత్తాన్ని 5 సంవత్సరాల పాటు %=ఐ% స్కీంలో ఇన్వెస్ట్ చేస్తే, మొత్తం రూ.6 లక్షలు పెట్టుబడి అవుతుంది. ప్రస్తుతం ఈ పథకంపై 6.7% వార్షిక వడ్డీ లభిస్తుంది. ఇది త్రైమాసిక కాంపౌండింగ్‌తో లెక్కించబడుతుంది. ఈ వడ్డీ రేటు ప్రకారం,




5 సంవత్సరాల తర్వాత మీకు సుమారు రూ.1.13 లక్షల వడ్డీ లభిస్తుంది, అంటే మొత్తం రూ.7.13 లక్షలు లభిస్తాయి.

### ఎన్నేళ్లు పడుతుంది

ఇప్పుడు మీరు ఈ ఖాతాను మరో 5 సంవత్సరాలు పొడిగిస్తే, మీ పెట్టుబడి రూ.12 లక్షలకు చేరుతుంది (రూ.10,000 %ఇ% 120 నెలలు). ఈ 10 సంవత్సరాల కాలంలో, కాంపౌండింగ్ వడ్డీ మీ మొత్తాన్ని రూ.17,08,546కు పెంచుతుంది. అంటే ఈసారి మీకు రూ.5.08 లక్షల వడ్డీ లభిస్తుంది. ఈ విధంగా రోజుకు కేవలం రూ.333 పొదుపు చేయడం ద్వారా మీరు 10 సంవత్సరాల్లో రూ.17 లక్షల మొత్తాన్ని దక్కించుకోవచ్చు.

### కేవలం రూ.100తో ప్రారంభించండి

పోస్టాఫీస్ పథకం అందరికీ అందుబాటులో ఉండేలా రూపొందించబడింది. ఈ పథకంలో కనీసం రూ.100తో నెలవారీ డిపాజిట్ ప్రారంభించవచ్చు. ఇది ఒక నెలవారీ పొదుపు పథకం. దీనిలో మీరు ప్రతి నెలా స్థిర మొత్తాన్ని డిపాజిట్ చేయాలి. ఈ పథకం ప్రాథమిక మెచ్యూరిటీ వ్యవధి 5 సంవత్సరాలు, కానీ మీరు దీనిని మరో 5 సంవత్సరాలు పొడిగించవచ్చు. అంటే మొత్తం 10 సంవత్సరాల వరకు పెట్టుబడిని కొనసాగించవచ్చు. అన్ని వయసుల వారు ఈ పథకంలో ఇన్వెస్ట్ చేయవచ్చు.

# స్పోర్ట్స్

## అతడు కుక్క మాంసం తిన్నాడా? అలా మొరుగుతున్నాడు!'
## - అఫ్రిది నోరు మూయించిన ఇర్ఫాన్



### ఇర్ఫాన్ పఠాన్ షహీద్ అఫ్రిది- ఆ సంఘటనతో ఇంకెప్పుడు మాట్లాడలేదట!

అయితే అఫ్రిది నోటి దురుసు ఇప్పుడే కాదు, అతడు ఆడే రోజుల్లోనూ ఎక్కువే. గతంలో టీమ్ఇండియా ఆల్?రౌండర్? ఇర్ఫాన్ పఠాన్?కు కూడా ఓసారి చేదు అనుభవం ఎదురైంది. అయితే ఇర్ఫాన్ ఏం ఊరుకోలేదు. వెంటనే కౌంటర్ ఎటాక్తో అఫ్రిదికి గట్టి రిప్లై ఇచ్చాడు. మరి వీళ్లిద్దరి మధ్య అసలేం జరిగింది? ఎప్పుడు జరిగిందంటే? 2006లో టీమ్ఇండియా, పాకిస్థాన్ పర్యటనకు వెళ్లినప్పుడు ఈ సంఘటన జరిగింది. అఫ్రిదితో జరిగిన ఆ సంఘటనను ఇర్ఫాన్ తాజాగా గుర్తు చేసుకున్నాడు. తనతో అఫ్రిది కాస్త పరుషంగా మాట్లాడేందుకు ట్రై చేశాడని, ఈ విషయంలో తాను తాను కూడా తగ్గకపోవడం వల్ల అతడు తొక ముడుచుకున్నాడని తెలిపాడు. "2006లో మేం పాక్? పర్యటనకు వెళ్లాం. అప్పుడు వాళ్లు కూడా మాతోనే కరాచీ నుంచి లాహోర్కు మా ఫ్లైట్లోనే వచ్చారు. నేను నా సీట్లో కూర్చొని ఉండగా నా దగ్గరకు అప్పుడే అఫ్రిది వచ్చాడు. నా తలపై చేయి వేసి నిమురుతూ. 'బాబు ఎలా ఉన్నావు?' అన్నాడు. నేను వెంటనే 'నువ్వు ఎప్పుడు నాకు తండ్రిగా మారావు?' అని ప్రశ్నించాను. అఫ్రిది అన్ని పిల్ల చేష్టలు చేస్తారు. అతడు నాకు మిత్రుడు కూడా కాదు. ఆ తర్వాత కొన్ని అసభ్యకర పదాలు కూడా మాట్లాడాడు. నా పక్కనే అఫ్రిది, అబ్దుల్ రజాక్ సీట్లు ఉన్నాయి" 'ఇక్కడ ఏ మాంసం దొరుకుతుంది' అని నేను రజాక్ను అడిగాను. అక్కడ దొరికే కొన్ని రకాలు రజాక్? చెప్పాడు. వెంటనే 'ఇక్కడ ఎక్కడైనా కుక్క మాంసం దొరుకుతుందా?' అని అడిగాను. దీంతో రజాక్, అఫ్రిది ఇద్దరూ షాక్ అయ్యారు. "హే ఇర్ఫాన్, ఎందుకు అలా అడిగావు?' అని రజాక్ అడిగాడు. 'ఏం లేదు లే. అఫ్రిది చాలా సేపటి నుంచి మొరుగుతూనే ఉన్నాడు. అతడు కుక్క మాంసం తిన్నాడేమో అని' నేను అన్నాను. అంతే నా మాటలకు అఫ్రిది సైలెంట్ అయిపోయాడు. ఆ తర్వాత ఎప్పుడు కూడా అఫ్రిది నాతో మాటల యుద్ధానికి దిగలేదు అని ఇర్ఫాన్" అప్పుడు జరిగిన సంఘటనను వివరించాడు.

## బాబర్, రిజ్వాన్ కు షాక్ ఇవ్వనున్న
## - ప్లేయర్ల శాలరీలో భారీ కటింగ్స్



### ప్లేయర్లపై పీబీపీ ఫైర్- శాలరీలు కట్ చేసే ఆలోచనలో బోర్డు!

పాకిస్థాన్ క్రికెట్ జట్టు ఆటతీరు రోజు రోజుకు దిగజారిపోతోంది. గత కొద్ది రోజులుగా పేలవ ప్రదర్శనలతో సిరీస్?లను కోల్పోతుంది. రీసెంట్?గా వెస్టిండీస్?తో వన్డే సిరీస్ కోల్పోయింది. ఆటగాళ్ల పేలవ ప్రదర్శనతో తరచూ వైఫల్యాలు ఎదురవుతుండడంతో పాక్ క్రికెట్ బోర్డు సీరియస్?గా ఉన్నట్లు తెలుస్తోంది. అందుకే ఆటగాళ్లపై కఠిన చర్యలు తీసుకోవడానికి పీసీబీ సిద్ధమవుతోంది. జట్టులో సీనియర్ క్రికెటర్ల జీతాలను బోర్డు త్వరలోనే తగ్గించబోతోందని వార్తలు వస్తున్నాయి. ప్రస్తుతం పీసీబీ కాంట్రాక్టులు ఉన్న ఆటగాళ్లకు భారీ మొత్తంలోనే చెల్లిస్తుంది. గతేడాది జీతాలు కూడా పెంచింది. బాగా ఆడేగాలా ప్రోత్సహకాలు అందిస్తుంది. కానీ, ఆటగాళ్ల తీరు మాత్రం పేలవంగానే సాగుతోంది. ముఖ్యంగా గత రెండేళ్లుగా ప్రపంచ వేదికల్లో పాకిస్థాన్ ప్రదర్శన చెప్పుకోదగ్గ స్థాయిలో లేదు. సిరీస్ సిరీస్?కూ గ్రాఫ్ పడిపోతుంది. దీంతో కాంట్రాక్ట్ ఆటగాళ్ల ఒప్పందం నుంచి కేటగిరీ ఎ లోని ప్లేయర్ల శాలరీల్లో కోత పెట్టాలని బోర్డు యోచిస్తున్నట్లు తెలుస్తోంది. అయితే సెంట్రల్ కాంట్రాక్ట్?లో ఉన్న ప్లేయర్లకు రెవెన్యూలో 3 శాతం ఇస్తున్నారు. దీంతో ప్లేయర్లకు భారీ మొత్తంలో ప్రస్తుతం శాలరీలు అందుతున్నాయి. కానీ ఈ రెవెన్యూ షేర్?ను నిలిపివేయాలని పాక్? బోర్డు ఆలోచన చేస్తుంది. ఇది జరిగితే, సీనియర్ ఆటగాళ్ల సంపాదన తగ్గిపోతుంది. ఇందులో బాబర్ అజామ్, రిజ్వాన్ వంటి స్టార్ ప్లేయర్లు శాలరీలు తగ్గవచ్చు!

### ఆటగాళ్లకు నష్టం జరుగుతుంది!

బోర్డు ఒప్పందం ప్రకారం ఒక ఆటగాడికి టెస్టు మ్యాచ్కు రూ. 12 లక్షలు లభిస్తుంది. అలాగే వన్డే మ్యాచ్?కు రూ. 6 లక్షలు, టీ20కి రూ. 4 లక్షలు చెల్లిస్తున్నారు. దీంతో ఏ కేటగిరీలోని క్రికెటర్లకు ప్రతినెలా రూ. 6.57 లక్షల పాకిస్థానీ రూపాయలు ఇస్తారు. ప్రస్తుతం బాబర్ ఆజం, మహ్మద్ రిజ్వాన్ ఇద్దరే ఈ కేటగిరీలో ఉన్నారు. ఒకవేళ ఐసీసీ రెవెన్యూ వాటాను తొలగిస్తే, ఈ ఇద్దరు ఆటగాళ్లు ఎక్కువగా నష్టపోతారు.

### ఖర్చులు పెరిగాయి- కానీ ఆదాయం పెరగలేదు

అయితే కొన్నినెలలుగా ఆటగాళ్లపై ఖర్చును పెంచింది. గత సంవత్సరంతో పోలిస్తే రిటైనర్షిప్ బడ్జెట్ కూడా పెరిగింది. కానీ, ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులను మాత్రం పెంచేలేదు. అదే సమయంలో బోర్డుకు ఆదాయం మాత్రం పెరగలేదు. ఛాంపియన్స్ ట్రోఫీ హైబ్రిడ్ మోడల్?లో జరగడం వల్ల పీబీసీ కొంత వరకూ ఆదాయం కోల్పోయిందనే చెప్పాలి. ఈ టోర్నీలో భారత్ తమ మ్యాచ్?లు హైబ్రిడ్ మోడ్?లో ఆడింది.

### గ్రాఫ్ పడిపోతుంది!

తాజాగా పాక్, విండీస్ పర్యటనలో మూడు వన్డే మ్యాచ్?ల సిరీస్? కోల్పోయింది. విండీస్?పై వన్డే సిరీస్? కోల్పోవడం పాక్?కు 34ఏళ్ల తర్వాత తొలిసారి ఇదే. ఈ సిరీస్?లో పాక్ తొలి మ్యాచ్?లో నెగ్గినా, తర్వాత రెండు వన్డేల్లో ఓడి సిరీస్? కోల్పోయింది. ఇలా రెండేళ్లుగా ఆటగాళ్ల ప్రదర్శన పడిపోవడంమే జీతం తగ్గించడానికి అతిపెద్ద కారణంగా తెలుస్తుంది. ఈ ఏడాది పాకిస్థాన్ మూడు టెస్టు మ్యాచ్?లు ఆడగా అందులో ఒక టెస్టులోనే నెగ్గింది. ఇక 11 వన్డేలు ఆడితే 2 మ్యాచ్?ల్లోనే విజయం సాధించారు. ఇక టీ20ల్లోనూ అదే ప్రదర్శన కనబర్చారు. 2025లో పాక్ ఇప్పటివరకు 14 మ్యాచ్?లు ఆడింది. అందులో 7 మ్యాచ్?లు నెగ్గగా, మరో 7 మ్యాచ్?లు ఓడింది. ఇక రీసెంట్?గా బంగ్లాదేశ్, వెస్టిండీస్పై ఓటమి పీసీబీని మరితం కోపానికి గురి చేసింది.

## రాజస్థాన్కు బిగ్ ఆఫర్- శాంసన్? కోసం ఆ ఇద్దర్ని ఇచ్చేందుకు రెడీ!

### హాట్ టాపిక్గా శాంసన్ ట్రేడింగ్- ఆర్ఆర్?కు కేకేఆర్ బిగ్ ఆఫర్

2026 ఐపీఎల్ ట్రేడింగ్ హీట్ ఇప్పట్నుంచే మొదలైనట్లు కనిపిస్తోంది. రాజస్థాన్ రాయల్స్ స్టార్ ప్లేయర్ సంజు శాంసన్ ఆ ఫ్రాంచైజీని విడిచిపెట్టేందుకు రెడీ అయ్యాడంటూ కొద్ది రోజులుగా వార్తలు వస్తున్నాయి. ఈ క్రమంలోనే అతడిని చెన్నై సూపర్ కింగ్స్? జట్టు ట్రేడ్ చేసుకోవడానికి ఆసక్తి చూపిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పుడు ఈ రేస్?లోకి మరో ఫ్రాంచైజీ వచ్చింది.

### రేస్లోకి కేకేఆర్

కోల్?కతా నైట్?రైడర్స్ జట్టు శాంసన్?ను ట్రేడింగ్?లో తీసుకునేందుకు ఆసక్తి కనబరుస్తున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఆ జట్టుకు ఓ మంచి కెప్టెన్ అవసరం ఉంది. 2024లో జట్టును ఛాంపియన్?గా నిలబెట్టిన శ్రేయస్ అయ్యర్?ను కేకేఆర్ గతేడాది వదులుకుంది.



దీంతో 2025 ఎడిషన్?లో ఆజింక్యా రహానే కెప్టెన్సీలో కోల్?కతా బరిలోకి దిగింది. కానీ, ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. అందుకే కేకేఆర్ ఫ్రాంచైజీ కెప్టెన్ కోసం చూస్తోంది. ఈ క్రమంలోనే శాంసన్?ను తీసుకుంటే కెప్టెన్ సమస్య తీరిపోతుందని భావిస్తోంది. అందుకే రాజస్థాన్?కు కోల్?కతా భారీ ఆఫర్ కూడా ఇచ్చిందని సమాచారం. శాంసన్ ఒక్కడిని ఇస్తే, అతడికి బదులుగా తమ జట్టులో నుంచి ఇద్దరు ప్లేయర్లను ఇచ్చేందుకు కేకేఆర్ ఓకే చెప్పిందని తెలుస్తోంది.

ఆ ఇద్దరు ఎవరు?

2024 మెగావేలానికి ముందు రాజస్థాన్ శాంసన్?ను రూ.18 కోట్లకు అట్టిపెట్టుకుంది. ఇప్పుడు అతడిని ట్రేడింగ్లో వదులుకోవాలనుకుంటే, అంత మొత్తానికి సరిపడేంత ఆటగాళ్లనే తీసుకోవాలి. ఈ నేపథ్యంలో శాంసన్?ను ఇచ్చేసి, చెన్నై నుంచి రవీంద్ర జడేజా లేదా శివమ్ దూబెను తీసుకుంటామని అడిగిందట. కానీ సీఎస్కే మేనేజ్?మెంట్ దానికి నో చెప్పిందట. ఇక ఇప్పుడు కేకేఆర్ ఆఫర్? మాత్రం రాజస్థాన్కు కలిసొచ్చేలా ఉంది. తమకు ఇద్దరు ఆటగాళ్లతోపాటు ఇంకా క్యాష్ కూడా వచ్చే అవకాశం ఉంది. ఎందుకంటే కోల్?కతా రఘువంశీ, రమణ్దీప్ సింగ్?ను వదులుకోవాలని అనుకుంటుందట. గత మెగావేలంలో రమణ్? దీప్?ను రూ.4 కోట్లకు, రఘువంశీని రూ.3 కోట్లుకు కొనుగోలు చేసింది. అంటే వీళ్ల విలువ రూ.7 కోట్లే. ఈ లెక్కన కేకేఆర్ ఆఫర్?కు రాజస్థాన్? ఓకే చెబితే, ఇద్దరు ప్లేయర్లతోపాటు రూ.11 కోట్ల క్యాష్ కూడా రిటర్న్ వస్తుంది. అలా శాంసన్?ను తీసుకొని అతడికే కేకేఆర్ కెప్టెన్సీ

# సినిమా చిత్రం

## 'నాకు అస్సలు వద్దు!'..





ట్యాగ్ పూర్తిగా తీసేసిన స్టార్ హీరోయిన్ అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే సౌత్ లో ఇప్పటికే స్టార్ హీరోయిన్స్ ఎంతో మంది ఉన్నారు. అయితే కెరీర్ స్టార్టింగ్ నుంచి మంచి ఫేమ్ తో పాటు సాలిడ్ మార్కెట్ ను సంపాదించుకున్న వారిలో కోలీవుడ్ హీరోయిన్ నయనతార కూడా ఒకరన్న విషయం తెలిసిందే. తనకంటూ ప్రత్యేక గుర్తింపు, ఫ్యాన్స్ సొంతం చేసుకున్న ఆమె.. ఎప్పుడూ బిజీ బిజీగా ఉంటారు. అయితే రజినీకాంత్ ను కోలీవుడ్ సూపర్ స్టార్ అని అంతా పిలుస్తుండగా.. నయన్ ను లేడీ సూపర్ స్టార్ అని పిలుచుకునేవారు. కానీ కొన్ని నెలల క్రితం నయనతార ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. తనకు ఆ ట్యాగ్ వద్దు అనుకుంటున్నట్లుగా నోట్ లో చెప్పుకొచ్చారు. తనను నయనతార మాత్రమే అనాలని చెప్పారు. - సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! అభిమానులు, మీడియా ప్రతినిధులు, సినీ ప్రియులు అంతా నయనతార అనే పిలవాలని కోరారు. దీంతో అప్పట్లో ఆమె నిర్ణయంతో వైరల్ గా మారారు. సోషల్ మీడియాలో అన్ని వర్గాల ఆడియన్స్ ప్రశంసలు అందుకున్నారు. అయితే ఇప్పుడు ఆ విషయం మళ్ళీ నెట్టింట వైరల్ గా మారింది. పేరు ముందు ట్యాగ్ పూర్తిగా తీసుకున్నారు నయన్. నయన్ అప్ కమింగ్ మూవీస్ లో డియర్ స్టూడెంట్స్ కూడా ఒకటి. మలయాళ కథానాయకుడు నివిన్ పౌలీ లీడ్ రోల్ లో నటిస్తున్నారు. లవ్ యాక్షన్ డ్రామా చిత్రం తర్వాత నయన, నివిన్ ఇప్పుడు మరోసారి జతకడుతున్నారు. అప్పుడు మంచి హిట్ అందుకోగా.. ఇప్పుడు కామెడీ డ్రామా డియర్ స్టూడెంట్స్ పై కూడా సూపర్ బజ్ నెలకొంది. - ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? రీసెంట్ గా మేకర్స్ ఆ మూవీ టీజర్ రిలీజ్ చేశారు. అందులో టైటిల్ కార్డ్స్ లో నయన్ తార పేరుపై అందరూ ఫోకస్ చేశారు. చూడీదార్ డ్రెస్ లో ఉన్న హీరోయిన్ ను పరిచయం చేస్తూ.. నయనతార అనే వేశారు మేకర్స్. దీంతో ఇప్పటికే ప్రెస్ నోట్ ను రిలీజ్ చేసిన నయనతార అందుకు తగ్గట్లే ఫాలో అయ్యారని నెటిజన్లు కామెంట్లు పెడుతున్నారు. డిసెషన్ తీసుకోవడమే కాదని.. ఫాలో అవ్వడం చాలా ముఖ్యమని కొందరు చెబుతున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా నయనతార ట్యాగ్ తీసుకున్న విషయాన్ని ప్రస్తావిస్తున్నారు. దీనిబట్టి చూస్తే నయన్ అప్ కమింగ్ అన్ని చిత్రాల్లో ఆమె పేరు ముందు ఇకపై ఎలాంటి ట్యాగ్ ఉండదని డియర్ స్టూడెంట్స్ మూవీ టీజర్ తో అందరికీ క్లారిటీ వచ్చేసినట్లే.

## రష్మిక సోలో కాదు.. విజయ్ తోనే..


స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. స్టార్ హీరోయిన్, నేషనల్ క్రష్ రష్మిక మందన్న ఎప్పటికప్పుడు వెకేషన్స్ కు వెళ్తూ ఫుల్ చిల్ అవుతుంటారన్న విషయం తెలిసిందే. చేతి నిండా సినిమాలు ఉన్నా.. క్షణం తీరిక లేకుండా షూటింగ్స్ లో పాల్గొంటున్నా.. చిన్న గ్యాప్ వచ్చినా వెకేషన్స్ కు వెళ్తుంటారు. ఎప్పటికప్పుడు ఆమె ఎయిర్ పోర్ట్ కు వచ్చిన/ వెళ్లిన విజువల్స్ వైరల్ అవుతుంటాయి. అదే సమయంలో రష్మిక ఎయిర్ పోర్ట్ లో కనిపించిన కాసేపటికే స్టార్ హీరో విజయ్ దేవరకొండ కనిపిస్తుంటారు. ఇద్దరూ కలిసి వెళ్తారో.. లేక అక్కడ వెళ్లాక కలుస్తారో తెలియదు. కానీ వెంట వెంటనే ఎయిర్ పోర్ట్ లో దర్శనమిస్తుంటారు. అయితే రీసెంట్ గా ఫారిన్ వెళ్లారు రష్మిక. ఆ తర్వాత విజయ్ మాత్రం కనిపించలేదు. - సగం సైకాలాజికల్ గా..మరో సగం చుట్టాలు చంపేస్తారు! ఎందుకోనని అంతా ఆలోచిస్తే.. ఆయన రీసెంట్ గా ఓ కేసు విచారణ నేపథ్యంలో ఈడీ అధికారుల ముందు హాజరయ్యారు. దీంతో రష్మిక సింగిల్ గానే వెళ్లారు. అయితే వెళ్లడం ఒక్కరే గానీ.. ఇప్పుడు విజయ్ ను కలిసినట్లు తెలుస్తోంది. ఎందుకంటే విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న తాజాగా అమెరికాలో





దర్శనమిచ్చారు. అమెరికాలోని న్యూయార్క్ లో జరగనున్న ఇండియా డే పరేడ్ లో పాల్గొనున్నారు. కో- గ్రాండ్ మార్షల్స్ గా వ్యవహరించనున్నారు. ఆ విషయాన్ని ది ఫెడరేషన్ ఆఫ్ ఇండియన్ అసోసియేషన్- ఎఫ్ఐఏ నిర్ధారించినట్లు తెలుస్తోంది. దీంతో ఇప్పుడు విజయ్.. రష్మికను కలవడానికి చాలా చిన్న గ్యాప్ మాత్రమే ఇచ్చారని చెప్పాలి. - ఏంటీ.. నాగార్జున ఆ హోటల్ లో క్లీనింగి పని చేశారా? అదే సమయంలో విజయ్, రష్మిక డేటింగ్ లో ఉన్నారని ఎప్పటి నుంచో ప్రచారం జరుగుతోంది. దానిపై వారు అఫీషియల్ గా అనౌన్స్ చేయనప్పటికీ.. అంతా ఫిక్స్ అయిపోయారు. ఎందుకంటే విజయ్, రష్మిక పరోక్షంగా వెల్లడిస్తూనే ఉన్నారు. తామిద్దరం రిలేషన్ లో ఉన్నామని ఎప్పటికప్పుడు చెబుతూనే ఉన్నారు. ఇక కెరీర్ విషయానికొస్తే.. రీసెంట్ గా కింగ్ డమ్ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చారు విజయ్. స్పై జోనర్ లో అన్నదమ్ముల కథతో రూపొందించిన ఆ సినిమాతో మెప్పించారు. అదే సమయంలో రష్మిక ఇటీవల కుబేర మూవీతో బ్లాక్ బస్టర్ హిట్ ను అందుకున్నారు. ఇప్పుడు అనేక సినిమాల్లో నటిస్తున్నారు. వరుసగా ప్రేక్షకుల ముందుకు రానున్నారు.

## ఆఫీస్కు సన్నీ లియోన్.. ఫొటోలో అసభ్యకరంగా..



బాలీవుడ్ నటి సన్నీలియోన్ గురించి అందరికీ తెలిసిందే. తక్కువ టైమ్ లోనే ఎక్కువ పాపులారిటీ సొంతమైంది. ఇండస్ట్రీలోకి వచ్చిన కొత్తలో మోడలింగ్ చేసిన ఆమె.. ఆ తర్వాత సినిమాలకు పరిమితమైంది. తెలుగు, తమిళ, మలయాళ, హిందీ భాషల్లో వరుస ఆఫర్స్ దక్కించుకుంటున్న బ్యూటీ.. పాన్ ఇండియా హీరోయిన్ గా మారింది. తన అందచందాలతో మెప్పిస్తుంది. ముఖ్యంగా స్పెషల్ సాంగ్స్ లో నటించి పాపులర్ అయిన ముద్దుగుమ్మ.. తెలుగులో కూడా సందడి చేసింది. ఇప్పటికే పలు సాంగ్స్ లో కనిపించి ఆకట్టుకుంది. కరెంట్ తీగ, గరుడ వేగ వంటి పలు సినిమాలతో మెప్పించిన అమ్మడు.. ఇప్పుడు త్రిముఖలో మరో ఐటెం సాంగ్ లో కనపడనుంది సన్నీలియోన్. సాహితీ దాసరి, ఆకృతి అగర్వాల్ తో కలిసి గిప్పా గిప్పా పాటలో కనువిందు చేయనుండడం పక్కా. మొత్తానికి ఎక్కడ అవకాశాలు ఉంటే అక్కడ వాలిపోతూ సక్సెస్ అందుకుంటుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. అదే సమయంలో సోషల్ మీడియాలో కూడా సన్నీ లియోన్ ఫుల్ యాక్టివ్. ఎప్పటికప్పుడు కొత్త కొత్త పిక్స్ పోస్ట్ చేస్తూ.. తన అంద చందాలు ఆరబోస్తూ.. సందడి చేస్తుంటుంది. క్రేజీ ఔట్ ఫిట్స్ వేసుకుంటూ గ్లామర్ తో మైమరిపించడం సన్నీకి వెన్నతో పెట్టిన విద్య అనుకోవాలి. సన్నీ లియోన్ కు తన ఫ్యాషన్ ఎంపికలతో అందరి దృష్టి ఎలా ఆకర్షించాలో బాగా తెలుసని చెప్పాలి. ఆమె కేవలం గ్లిట్జ్, గ్లామర్ తోనే కాకుండా.. తన బబ్లీ నెస్, వినయపూర్వకమైన వ్యక్తిత్వంతో అందరి దృష్టిని ఆకర్షిస్తుంటుంది. అయితే తాజాగా వీడియో పోస్ట్ చేసింది. ఈరోజు ఆఫీసులోకి అడుగుపెట్టినప్పుడు చూసిన దాన్ని మీరు నమ్మలేరంటూ రాసుకొచ్చింది. ఆ వీడియోలో ఆమె ఆఫీస్ కు వెళ్తుండగా.. ఎడిటర్ ఓ ఫోటోను ఎడిట్ చేస్తుంటారు. పిక్ ను జూమ్ చేసి చూస్తుంటారు. ఆ సమయంలో వెనక నుంచి వీడియో తీసి పోస్ట్ చేసింది సన్నీ లియోన్. ఎవరూ దాన్ని నమ్మలేరని తెలిపింది. షాక్ అయినట్లు ఎక్స్ప్రెషన్ ఇచ్చింది. ఇప్పుడు ఆ వీడియో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. నెటిజన్లు, అభిమానులు తెగ రెస్పాండ్ అవుతున్నారు. రకరకాలుగా కామెంట్స్ పెడుతున్నారు.